బాల రంజని పిల్లల మా పత్రిక
చందా వివరాలు
ఏజెంటు ద్వారా పోస్టు ద్వారా
సం. చందా 18.00 19.80
6 నెలలకు 9.00 9.90
విడి ప్రతి వెల రు. 1.50
బాలరంజని ఆంధ్రపత్రిక ప్రచురణ

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

Andhra Patrika Regd. H/VJ No. 49 విజయవాడ — సోమవారం — 4-2-85 — సంపుటం: 71 — సంచిక: 299 — పుటలు: 8 — వెల: 70 పైసలు —

స్వాన్ మింట్స్
అమృతాంజన్ లిమిటెడ్
వారి మరొక కొత్త తయారి

యువతను మంచి పౌరులుగా తీర్చిదిద్దే విద్యావిధానం: ఉపరాష్ట్రపతి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 3: యువతరాన్ని కేవలం మంచిపౌరులుగా తీర్చిదిద్దడమే గాక, మంచి మనుష్యులుగా రూపొందించే నూతన విద్యా విధానాన్ని రూపొందించాలని భారత ఉపరాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకటరామన్ విలువిచ్చారు.

నాగార్జున విశ్వ విద్యాలయం ఎడవ స్నాతకోత్సవంలో నేటి ఉదయం ముఖ్య అతిథిగా పాల్గొంటూ విద్యార్థులలో శీల సంపదను పెంపొందించే నైతిక విద్య కావాలని అన్నారు.

ఉత్సవానికి విశ్వవిద్యాలయచాన్సలర్, రాష్ట్ర గవర్నర్ డా. శంకర్‌దయాళ్‌శర్మ అధ్యక్షత వహించారు.

తమ పరిసరాలనుండి దూరం కాకుండా దేశీయ అవసరాలు తీర్చగల విద్య కావాలని శ్రీ వెంకటరామన్ చెప్పారు. మనిషిలో అంతర్గతంగా ఉన్న దైవత్వాన్ని వెలికి తీయడం విద్య విధానం ప్రధాన లక్ష్యం కావాలని ఆయన పేర్కొన్నారు.

ప్రాచీనకాలంలో ప్రముఖ సాంస్కృతిక వాణిజ్యకేంద్రంగా ఖ్యాతివహించి ఆచార్య నాగార్జునుడు సందర్శించిన ఈ ప్రాంతంలో విద్యావిధానంలో నూతన ప్రయోగాలు జరపడానికి నాగార్జున విశ్వవిద్యాలయం కృషి చేయాలని ఆయన అభిలాషను వ్యక్తం చేశారు.

విద్యను విలాసాలవారిగా విభజించి అధ్యయనం చేయడం పట్ల ఉపరాష్ట్రపతి అసంతృప్తిని వ్యక్తం చేశారు. నేడు పెరిగిపోతున్న 'స్పెషలైజేషన్' వల్ల తిని ప్రస్తావిస్తూ దానివలన మేధావులు విస్తృతంగా అనవసరమైనదిశలో నిర్లక్ష్యతవ్యవహరించే ప్రమాదమున్నదని హెచ్చరించారు. ఫ్యూర్ సైన్సెస్ చదివే విద్యార్థికి సైన్ ఆర్ట్స్‌లో గూడా చదివే అవకాశం కల్పించాలని సూచించారు.

మన విశ్వ విద్యాలయాలలో డిగ్రీకోర్సులో కేవలం ఉద్దేశించిన పాఠ్యాంశాలను మాత్రమే కలిపి చదివే అవకాశం ఉందన్నారు. అమెరికన్ విశ్వవిద్యాలయాలలో పలు విద్యార్థులు తమకు అభిరుచి గల పాఠ్యాంశాలను కలిపి చదువుకోగల అవకాశం కల్పించాలని కోరారు ఉదాహరణకు ఒక విద్యార్థికి మానవిక శాస్త్రం, ఆర్థిక శాస్త్రం ఇంజనీరింగ్ వంటి పాఠ్యాంశాలను కలిపి డిగ్రీ కోర్సులో చదివే పరిస్థితి కల్పించాలని సూచించారు.

ఆచార్య నాగార్జునుడు నెలకొల్పిన సంప్రదాయాలకు అనువుగా నాగార్జున విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలో డిగ్రీ పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులలో స్వయం ప్రతిపత్తి కల్పించి, స్వతంత్రంగా అభివృద్ధి చెందే అవకాశాన్ని కల్పించాలని ఉపరాష్ట్రపతి విజ్ఞప్తి చేశారు.

యువతనంలో ఉన్న ఈ విశ్వవిద్యాలయం ఆదర్శవంతమయిన విశ్వవిద్యాలయంగా రూపొందాలి. మనం కలలుకనే సౌభాగ్యవంతమైన ఆధునిక సృజనాత్మక భారతదేశ నిర్మాణంలో అర్థవంతమైన పాత్రను నిర్వహించగలదని శ్రీ వెంకటరామన్ ఆశాభావం వెలిబుచ్చారు. విద్యా విధానంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడంలో మార్గదర్శనం కావాలని కోరారు.

విద్యాబోధన కేవలం తరగతి గదులలో పరిమితం కాకుండా సృజనాత్మక రీతిలో కావించాలని ఆయన చెప్పారు విద్యాయేతరంగా యువకులలో ఉత్సాహాన్ని కల్గించే క్రీడలను గూడా ప్రోత్సహించాలని అన్నారు.

నాగార్జున విశ్వవిద్యాలయంలో రూపొందించిన వాణిజ్య శాస్త్రాలను స్వతంత్ర పనితనద్వారా అధ్యయనం చేసే విధానం రామన్న కాలంలో విద్యార్థులు సాంఘిక కార్యక్రమాలలో పాల్గొనడానికి తోడ్పడగలదని ఆయన పేర్కొన్నారు.

నాగార్జున విశ్వవిద్యాలయాన్ని ఇటీవల కాలంలోనే నెలకొల్పినప్పటికీ ప్రాచీన కాలంలో ఈ ప్రాంతంలో విజ్ఞాన కేంద్రాలను నెలకొల్పిన ఆచార్య నాగార్జునుడు నుండి స్ఫూర్తిని పొందడంతో ఎనలేని ప్రాముఖ్యతను ఆపాదించుకున్నట్లు ఉపరాష్ట్రపతి ప్రశంసించారు. ఈ విశ్వవిద్యాలయంలో మన ప్రాచీన విలువలు, ఆధునిక విలువలతో సమన్వయం పొందగలవనే ఆశాభావాన్ని శ్రీ వెంకటరామన్ వెలిబుచ్చారు.

ఆచార్య నాగార్జునుడి మేధాసంపత్తి సృజనాత్మక శక్తిని ఉపరాష్ట్రపతి కొనియాడుతూ ఆయనకు ఘనంగా నివాళులను అర్పించారు ఆచార్య నాగార్జునుడు. బౌద్ధమతంలో ఒక పంథా అయిన "మహాయాన మార్గమిక" తత్వాన్ని నెలకొల్పిన తాత్విక వేత్త, గొప్ప వైద్యవేదశాస్త్రవేత్త అని పేర్కొన్నారు

ఆచార్య నాగార్జునుడి ప్రభోధనల ప్రభావం పట్ల కొందరిలో సందేహాలు ఉన్నప్పటికీ, ఆయన పేరుతో మనం గ్రహించిన విజ్ఞానం సైద్ధాంతిక ఆచరణాత్మక శాస్త్రాల సమన్వయం అని ఆయన పేర్కొన్నారు

రసాయన శాస్త్రం వైద్య శాస్త్రం జీవితాలపై ప్రయోగాలు జరిపిన ఆచార్య నాగార్జునుడు గొప్ప ప్రబోధకుడు. విద్యావేత్త అని ఆయన అందరిలో ఆదర్శాలను కల్గించాడని ఆయన ప్రశంసించారు.

ఇటీవల నాగార్జున కొండ ప్రాంతంలో జరిపిన త్రవ్వకాలనుండి బయట పడిన విషయాలను బట్టి ఆ కాలంలో ఉన్నతమైన సంస్కృతి వాణిజ్యాలు ఆ ప్రాంతంలో నెలకొనినట్లు తెలుపుతున్నాయని చెప్పారు

ఆ ప్రాంతంలో జీన్స్ బంగారానికి సుకుమారమయిన నేత వస్త్రాలను అమ్మేవారని చెప్పారు.

గౌరవ డాక్టరేట్‌లు

స్నాతకోత్సవంలో ఉప రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకటరామన్, ప్రముఖ సాహితీవేత్త శ్రీ తుమ్మల సీతారామమూర్తి, ప్రముఖ శాస్త్రవేత్త డా॥ వై. నాయుడమ్మ, ప్రముఖ వైద్యశాస్త్రవేత్త డా॥ వి.రామలింగస్వామి నాగార్జున విశ్వవిద్యాలయ మాజీ ఉపాధ్యక్షులు డా॥ వి వాలయ్య, డా॥ డి. శాస్త్రిరెడ్డిలకు గౌరవ డాక్టరేట్‌లను చాన్సలర్ బహుకరించారు.

52 వందలమంది గ్రాడ్యుయేట్లకు పట్టాలను చాన్సలర్ ధృవీకరించారు 29మందికి పి.హెచ్.డి., 33 మందికి ఎం. ఫిల్. డిగ్రీలను ప్రదానం చేశారు 41 మంది ప్రతిభావంతులయిన విద్యార్థులకు బంగారు పతకాలను అందజేశారు.

గత సంవత్సర కాలంగా విశ్వవిద్యాలయం సాధించిన ప్రగతిని ఉపాధ్యక్షులు డా॥ కె. రాజారాం మోహనరావు తమ నివేదికలో వివరించారు.

సెనెట్ సమావేశం నుండి చాన్సలర్ ఉపరాష్ట్రపతి, వైస్ చాన్సలర్‌లతో కలిసి సెనెట్ సభ్యులు ఊరేగింపుగా స్నాతకోత్సవ మందిరానికి వచ్చారు ఊరేగింపు ముందు రిజిస్ట్రార్ డా॥ డి.దక్షిణామూర్తి ఉన్నారు

ఘన స్వాగతం

అంతకు ముందు ఉపరాష్ట్రపతి శ్రీ వెంకటరామన్, రాష్ట్రగవర్నర్ డా॥శంకర్ దయాళ్ శర్మ ధారం వైమానిక దళానికి చెందిన ప్రత్యేక హెలికాప్టర్‌పై హైదరాబాద్ నుండి వచ్చారు.

హెలిపాడ్ వద్ద వారికి రాష్ట్ర అహార, పౌరసరఫరాల మంత్రి శ్రీ అన్నాబత్తుని సత్యనారాయణ, విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ కె. రాజా రాంమోహనరావు, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ సకుర్తి రామయ్య, మున్సిపల్ చైర్మన్ శ్రీ గొలను కొండలరావు, విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ టి. దోణప్ప, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ పి. వి. వి. సత్యనారాయణ ప్రభృతులు స్వాగతం చెప్పారు. జిల్లా కలెక్టర్ శ్రీ ఎ. చెంగప్ప వారికి అధికారులను, అనధికారులను పరిచయం చేశారు.

హాస్టల్ ప్రారంభం

స్నాతకోత్సవం అనంతరం ఉపరాష్ట్రపతి శ్రీ వెంకటరామన్ విశ్వవిద్యాలయ ఆవరణలో "ఇందిరా ప్రియదర్శిని" విద్యార్థులు వసతి గృహాన్ని ప్రారంభించారు. దీనిని రు. 22.77 లక్షలతో నిర్మించారు.

నాగార్జున విశ్వవిద్యాలయం కొత్త హాస్టల్‌కు ఉపరాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ ఆదివారంనాడు ప్రారంభోత్సవం చేసినప్పటి ఫొటో.

ఎన్.టి.ఆర్. అభ్యర్థనకు హెగ్డే అంగీకారం

హైదరాబాద్, ఫిబ్రవరి 3: శాసనసభ ఎన్నికలలో కర్ణాటకలోని కోలార్ జిల్లా నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్.టి. రామారావు పోటీచేసే యిద్దరుముగ్గురు అభ్యర్థులకు వీలు కల్పించడానికి కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణహెగ్డే అంగీకరించినట్టు తెలుస్తున్నది.

శ్రీ హెగ్డే ఆయన మంత్రివర్గ సహచరుడు శ్రీ యం. రమపతి శ్రీ ఎన్.టి. రామారావులో నేటి ఉదయం జరిపిన సమావేశంలో ఈ అవగాహన కుదిరినట్టు తెలుస్తున్నది.

మొదట ఎనిమిది స్థానాలు కేటాయించవలసిందిగా శ్రీ హెగ్డేను ముఖ్యమంత్రి శ్రీ రామారావు కోరి ఉన్నారు కన్నడదేశం పేరిట ఎన్.టి ఆర్. అభిమానులు పోటీ చేయడానికి వీలుగా ఇలా కోలారు జిల్లాలో కోరారు. నేటి ఉదయం చర్చలు 30 నిముషాలు సాగాయి. రెండు మూడు స్థానాలు వదలడానికి శ్రీ హెగ్డే అంగీకరించినట్టు తెలుస్తున్నది.

ఈ స్థానాలకు పోటీచేసే అభ్యర్థులు జనతాపార్టీ చిహ్నంపై పోటీచేయడానికి కూడా అంగీకరించారు.

ఫిబ్రవరి 27న ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలలో పర్యటిస్తారు.

కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ హెగ్డే, మంత్రి శ్రీ రమపతిలు జరిపిన సమావేశంలో పర్యటన కార్యక్రమం శోధించారు అయింది.

పర్యటన కార్యక్రమం వివరాలు తరువాత రూపొందిస్తారు.

శ్రీ రామకృష్ణ హెగ్డే బెంగుళూరులు బయలుదేరి వెళ్తున్నారు. శ్రీ రమపతి మద్రాసుకు బయలుదేరుతున్నారు.

కర్ణాటకలో బి.జె.పి-జనతా ఎవరికివారే!

బెంగుళూరు, ఫిబ్రవరి 3: జనతా పార్టీకి భారతీయ జనతాపార్టీకి మధ్య జరిగిన శాసనసభ సీట్ల సర్దుబాటు చర్చలు విఫలమైనాయని కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణహెగ్డే నేడు ప్రకటించారు, బి. జె. పి. అధ్యక్షుడు శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పేయి 32 స్థానాలు కేటాయించాలన్న విషయంలో మొండిగా వున్నారని శ్రీహెగ్డే వివరించారు.

శాసనసభ ఎన్నికలలో పోటీ విషయమై హైదరాబాద్ నుంచి తిరిగి వచ్చిన తరువాత శ్రీ రామకృష్ణహెగ్డే మాట్లాడుతూ మా అభ్యర్థులు గెలిచిన చోట, మా అభ్యర్థులు ద్వితీయ స్థానంలో వచ్చిన చోట వారికి సర్దుబాటులో యివ్వడం ఎలా వీలవుతుందని అన్నారు.

1983లో జనతాపార్టీ అభ్యర్థులు గెలుపొందిన బెంగుళూరులోని జనసంఘగుడి, మైసూరులోని నరసింహరాజ పండి నియోజకవర్గాలనుంచి పోటీచేయడానికి తమకు కేటాయించాలని బి. జె. పి. కోరిందని ఆయన చెప్పారు.

కాయస్థులు ప్రయత్నించిన స్థానాల సర్దుబాటులు చర్చలనందుకు విచారాన్ని శ్రీ హెగ్డే వ్యక్తం చేశారు.

ఇంక యిప్పుడు బి. జె. పి తో స్నేహపూర్వక పోటీ ఒక్కటే మార్గమని శ్రీ హెగ్డే అన్నారు

తనకుగా తాను పోటీ చేయడం ఎక్కువ లాభకారి కావచ్చునని బి.జె.పి. భావించి ఉండవచ్చు.

గత శాసనసభ ఎన్నికలలో బి.జె.పి. గెలుచుకొన్న స్థానాలు 19మాత్రమే. బహుశా ఈ పర్యాయం వారు ఎక్కువ సీట్లు గెలవవచ్చునన్నారు.

సీట్ల సర్దుబాటులో అవగాహన కుదరనందున ఉభయపార్టీలమధ్య ఎలాంటి పొరపొచ్చములు ఉండరాదనుకోలేదు, ముసిసిపల్ ఎన్నికలలో పోటీచేశారు. దానివల్ల మా సంబంధాలు ఎమీ చెప్పలేనలేదని శ్రీ హెగ్డే అన్నారు.

ఆనందపూర్ సాహెబ్‌లో ప్రత్యేక దేశం ప్రతిపాదన లేదు: అరోరా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 3: రాజకీయ పక్షాలు పేర్కొంటున్నట్లు ఆనందపూర్ సాహెబ్ తీర్మానంలో రాష్ట్రాలకు మరికొన్ని అధికారాలను సంక్రమింపజేయాలని ఉందే కాని సిక్కులకు ప్రత్యేకదేశం కావాలన్న ప్రతిపాదన ఎక్కడా కనపడదని రిటైర్డ్ జనరల్ శ్రీ జె. ఎస్. అరోరా తెలిపారు.

శ్రీ అరోరా పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీమతి ఇందిరాగాంధీ హత్య జరిగిన తరువాత ఢిల్లీలోను దేశంలోని వివిధ ప్రాంతాలలోను సిఖ్ఖులపై జరిగిన దౌర్జన్యాలపై సమగ్రమైనన్యాయ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరారు.

బంగ్లాదేశ్ యుద్ధంలో ప్రముఖ పాత్ర వహించిన శ్రీ అరోరా జాతీయ సిక్కుల పోరాటాన్ని స్థాపించాడు సిఖ్ఖులకు ప్రయోజనం సమకూర్చడానికి తమ పోరాటం జరుపుతుందని ఆయన పేర్కొంటూ శ్రీమతి గాంధీ హత్యముందుగా చేసుకున్న పథకం ప్రకారం జరిగిందని చెప్పారు

సంతృప్తికరమైన లాభాలనుపొందడానికి కొన్ని రాజకీయ శక్తులు ఒక కూటంగా ఏర్పడి ఈ పథకానికి రూపకల్పన చేశాయని సంఘటనలపై రహస్యపు జరిపిన విచారణ సంఘాలు అల్లరులు చేసుకు ప్రభుత్వ హస్తం ఉన్నట్లు అభిప్రాయపడినాయని అన్నారు.

హస్తిన రాజకీయ ప్రయోజనాన్ని ఆశిస్తూ పంజాబ్ సమస్యను పరిష్కరించకుండా కేంద్రప్రభుత్వం దాటవేస్తున్నదని ఆయన విమర్శించారు

పంజాబ్ సమస్యలో ఉన్న ముఖ్యమైన సమస్యలను పట్టించుకోకుండా వివిధ రాజకీయ పక్షాలు ఉనుసుపోక కబుర్లుచెపుతూ కాలయాపన చేస్తున్నాయని కూడా శ్రీ అరోరా విమర్శించారు.

ఇప్పటికి నిప్పులపై జరుగుతున్న దాడులను అరికట్టకపోతే పరిస్థితి పరోక్షరకంగా మారుతుందని ఆయన హెచ్చరించారు.

కలైడోస్కోప్

ఉండవయ్యా స్వామీ-ఇంకా సీటురాలేదు-అప్పుడే సన్మానం ఏర్పాటు చేస్తానంటూ వేమిటీ ?

ఎం.జి.ఆర్. బారత్‌పయనం

న్యూయార్క్, ఫిబ్రవరి 3: తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. జి. రామచంద్రన్ స్వదేశానికి తిరిగి బయలుదేరు ముందు ఒక ప్రకటనచేస్తూ తన ప్రజలకు సేవచేసే అవకాశం కోసం ఎదురు చూస్తున్నానని పేర్కొన్నారు శ్రీ రామచంద్రన్ విన్నరాత్రి ఇక్కడనుంచి భారత్‌కు బయలుదేరారు.

ఈ ప్రకటన విడుదల చేయడానికి శ్రీ రామచంద్రన్, శ్రీమతి జానకి రామచంద్రన్‌లు అమెరికాలోని తమిళసంస్థ అధ్యక్షుడు డాక్టర్ పళని పెరియస్వామికి అభినందనలు అందించారు. డాక్టర్ పెరియస్వామి శ్రీ ఎమ్. జి. ఆర్‌కు సన్నిహితమిత్రుడు.

బ్రాక్లిన్‌లోని వైద్య బృందానికి, ఇతర సిబ్బందికి శ్రీ రామచంద్రన్ కృతజ్ఞతలు తెలిపారు. బ్రాక్లిన్‌లోని డవున్ స్టేట్ ఆసుపత్రిలో ఆయన మూడు మాసాలపాటు చికిత్స పొందారు.

న్యూయార్క్ విమానాశ్రయంలో శ్రీ ఎం. జి. ఆర్. దంపతులకు, సమీపంలోని భారత ప్రతినిధి శ్రీ ఎస్. కృష్ణన్. డిప్యూటి కాన్సులర్ జనరల్ శ్రీ వి. ఎస్. పేర్లు పుష్పగుచ్ఛాలు చెప్పారు.

శ్రీ రామచంద్రన్ చెన్నై విమానంలో ప్రయాణించారు. విమానం న్యూయార్క్ కాలమానం ప్రకారం విన్న రాత్రి 8-45 గంటలకు బయలుదేరింది.

బ్రాక్లిన్ వైద్య కేంద్రంవద్ద, వైద్య బృందం ప్రధానాధికారి డాక్టర్ ప్రీడ్‌మాన్ శ్రీ రామచంద్రన్‌కు పుష్పగుచ్ఛాలు చెప్పారు. అమెరికాలోని తమిళ తలైవర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. జి. ఆర్.కు అభినందన పత్రం సమర్పించారు.

శ్రీ రామచంద్రన్ గతనవంబరు అరవ తేదిన న్యూయార్క్ వచ్చారు.

ఎథెన్స్

ఎథెన్స్, ఫిబ్రవరి 3: ఎథెన్స్ శివారులోని ఒక బార్‌లో విన్న రాత్రి బాంబు ప్రేలి 20 మంది గాయపడ్డారు. వీరిలో అయిదుగురు తీవ్రంగా గాయపడ్డారు.

ఇంగ్లండుచే వికెట్ నష్టపోకుండా 123 పరుగులు

కాన్పూర్, ఫిబ్రవరి 3: భారత్ ఇంగ్లండు జట్టులమధ్య జరుగుతున్న 5వ టెస్టులో నేడు మూడవరోజు టీ వేళకు ఇంగ్లండు జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ నష్టపోకుండా 123 పరుగులు సాధించింది. అంతకుముందు భారత్ తన మొదటి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 553 పరుగులు సాధించి డిక్లేర్ చేసింది.

గ్రామ్ పోలర్-52, టిమ్ రాబిన్సన్-64 పరుగులతోను బ్యాట్ చేస్తున్నారు.

553 పరుగులకు భారత్ డిక్లేర్

అంత ప్రాముఖ్యమయిన 32 నిముషాలపాటు భారత జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌ను ఎనిమిది వికెట్ల నష్టానికి 553 పరుగుల స్కోరుతో డిక్లేర్ చేసింది.

మొన్న ఆట ముగిసే సమయానికి ఎడు వికెట్ల నష్టానికి 525 పరుగులు చేసిన భారత్ జట్టు నేటి ఉదయం ఒక వికెట్‌ను కోల్పోయింది.

కపిల్‌దేవ్ సీరీస్‌లో స్టార్‌బౌలింగ్‌లోడేవిడ్ గోవర్ చేతిలో బౌటయ్యాడు. కపిల్ నడుపు ఒక పరుగు మాత్రమే చేశాడు. శివరామకృష్ణన్, కిర్మాణీ బ్యాట్ చేస్తుండగా భారత్ జట్టు నాయకుడు గవాస్కర్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేశాడు

భారతజట్టు మొదటి ఇన్నింగ్స్ స్కోరు వివరాలు - గవాస్కర్-9, శ్రీకాంత్-84, అజరుద్దీన్-122 అమరనాథ్-15, వెంగ్‌సర్కార్-137, మలిహోత్రా-27, ఆర్. ఎస్. శాస్త్రి-59, కపిల్‌దేవ్-42, కిర్మాణీ (నాట్ ఔట్)-16, శివరామకృష్ణన్ (నాట్ ఔట్)-16 అదనం-26, మొత్తం 8 వికెట్లకు 553 పరుగులు.

"మా విషయం ఏమి చేశారు?"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 3: మిత్రపక్షాలతో సీట్ల ఒప్పందం కుదుర్చుకొని అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేస్తున్న తెలుగుదేశంపార్టీ ఎన్. డి. సి. ఐ. లో సహా ఇతర పార్టీల గురించి ఆలోచించడం మానివేసినట్లు తెలిసింది.

ఆదివారం ఉదయం జూబిలీ హాలులో జరిగిన ఒక సమావేశంలో ప్రసంగించి బయటకు వచ్చిన తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఉపేంద్రని ఎన్.డి.పి. ఐ.కు చెందిన ఘాజీ శాసన సభ్యురాలు శ్రీమతి ఉమావెంకట్రామరెడ్డి, మరో నాయకుడు కలుసుకున్నారు.

మా విషయం ఏమిచేశారు అని శ్రీమతి ఉపప్రశ్నిస్తే "ఆలోచిస్తున్నామని చెప్పాడు కదమ్మా" అని శ్రీ ఉపేంద్ర జవాబిచ్చారు.

"ఏమిటోగాని మమ్మల్ని మర్చిపోకుండా చూడండి" మళ్ళీ అన్నారామె. "మళ్లెప్పుడు రమ్మంటారు సార్" అమెతో పాటు వచ్చిన మరో నాయకుడు అడిగారు. "రదు వాత కలవండి మాట్లాడుదాం" అని శ్రీ ఉపేంద్ర చెప్పారు.

"ఏమిటోగాని మీరు కలవడం కాస్త ఇబ్బందయింది. ఎక్కడకు పోను చేసినా ఎంగేజ్‌సౌండ్ వస్తోంది. అఖరుకు కారేమ కొని మనింటికి (ఉపేంద్ర ఇంటికి) కూడా వెళ్ళి వచ్చాం. మీరిక్కడ ఉన్నట్లు తెలిసింది. అట్లే నేరుగా వచ్చాం" అని శ్రీమతి ఉమ చెప్పారు. "అహా అలాగా" అని సమాధానంగా అన్నాడు శ్రీఉపేంద్ర. "అలాగయితే ఈ రోజు మాట్లాడదాం రమ్మంటారా అని అడిగాడు ఆ నాయకుడు. కారులో కూర్చున్న శ్రీ ఉపేంద్ర అందుకు జవాబుగా ఆయనతో ఏమి చెప్పారోగాని వినపడలేదు.

తరువాత శ్రీమతి ఉమా వెంకట్రామి రెడ్డితో విలేకరులు ఈ విషయాన్ని ప్రస్తావించగా సీట్ల ఒప్పందం విషయంపై చర్చలు జరుగుతున్నాయని పేర్కొంటూ "పరిస్థితి మీకు తెలియంది కాదుకదా" అని అన్నారు. కాకు 30 సీట్లుకోరుతూ తె.దే. నాయకులు ఉత్తరాన్ని రాసామని, బహుశా రేపుకు కూడా 1:3 నిష్పత్తిలోనే సీట్లు యిస్తారని భావిస్తున్నట్లు కూడా ఆమె చెప్పారు.

తెలుగుదేశం రెండవ జాబితా

హైదరాబాద్, ఫిబ్రవరి 3: అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయనున్న తెలుగుదేశం అభ్యర్థుల రెండవ దఫా జాబితాని నేటి రాత్రికి విడుదల చేస్తామని తె. దే. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఉపేంద్ర తెలిపారు.

అతి అపురూపమైన రాజస్థాన్ రజాయిలు

జైపూర్, ఫిబ్రవరి 3: ఆ పనితనం, నేర్పు, ఏమీ తెలిక కాదుకాని కేవలం 50 గ్రాముల తూనికలోనే రాజస్థాన్‌లో అపురూపమైన రకం రజాయి కుట్టేవాడు వున్నాడు అయినా ఆ రజాయి అంతకంటె 10 రెట్లు బరువు అయిన రజాయిలకంటె చాలా వెచ్చగా, హాయిగా వుంటుంది. అయితే రాజస్థాన్‌లో ఈ రజాయిలు తయారుచేసే చేనేతమగ్గాలు ఒక అడ్డ రూపాచారులో, కేవలం నాలుగుబుటుంబాలవారు మాత్రమే యీ విధమైన కళ, తమకే తెలుసనీ తమ సొత్తనీ చెప్పుకొంటున్నారు.

జైపూరు మాజీ మహారాజా సవాయి మాధోసింగ్‌కు రజాయిలు సప్లయిచేసిన ఒకని మనుమలూ, మునిమనుమలూ మాత్రమే యీ నాలుగు కుటుంబాలలో వున్నారు

అప్పటి మహారాజా సవాయి మాధోసింగ్‌కు రజాయిలు సప్లయి చేసిన వ్యక్తిపేర్లుడు మనుమలూ-మహమ్మద్ హనీఫ్(60), అబ్దుల్‌లతీఫ్(75), అబ్దుల్ కరీమ్(78) అబ్దుల్ సలార్ 74 వీరికి, వాళ్ళ కుమారులుకూడా చక్కగా సహాయ పడుతున్నారు వీరి దుకాణాలు జైపూర్‌లోని రాజస్థాన్ అసెంబ్లీ భవనం ఎదుట హవామహల్ బజారులో, ఒక వరుసలో వున్నాయి.

ఈ రజాయి ఖరీదు ఒక పెయ్యిరూపాయలకు తక్కువ వుండదు ఈ రకం రజాయిలు. బాగా ధనవంతులైన విదేశీ, దేశీయ టూరిస్టులు మాత్రమే కొంటున్నారనీ, స్థానికులు యీ ధర ఇవ్వలేరనీ, అందుచేత, ఏకకాలంలో అరడజను కంటె ఎక్కువ రజాయిలు తయారుచేసి దగ్గిర అట్టే పుంచుకోమ అనీ యీ అపురూప రజాయి తయారీదారు వివరించాడు.

మీకు ఎక్కువ రజాయిలు కావాలంటే 6 నెలల ముందుగా అర్థరు ఇవ్వాలని వారిలో ఒకరు చెప్పారు.

ఇక్రిశాట్‌కు గట్టి భద్రత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: రహస్య పత్రాల చేరవేతగూఢచారి కార్యకలాపాల వెలికితీసే సంబంధంగా పరిశోధన-సహకారం చేసిన శాస్త్ర విజ్ఞాన సంస్థలు గూఢచారి కార్యకలాపాలసాగింపకుండా భద్రతా చర్యలు కట్టుదిట్టం చేశారు.

ఇంటర్‌నేషనల్ క్రాప్ రిసెర్చి సంస్థ (ఇక్రిశాట్)ను గురించి కొన్ని అందోళన కరమైన వార్తలు వస్తున్నట్టు ఉన్నతవర్గాల వారు పేర్కొంటున్నారు.

ఈ సంస్థ హైదరాబాద్‌కు సమీపంలో పశ్చిమంగా 25 కి.మీ. దూరంలో పటాంచెర్వువద్ద ఉంది. పెద్దసంఖ్యలో విదేశీయులు యిక్కడ పనిచేస్తున్నారు ఈ సంస్థకు 1972లో ప్రత్యేకమైన మినహాయింపుల స్థాయిని యివ్వడం జరిగింది కూడా.

సమితి అంత హోదా ఉంది ఎందుకు వుందో కారణాలు తెలియవు. కొంతమంది అధికారులు దీనిని యివ్వడం పొరపాటుగా పేర్కొంటున్నారు.

ఇక్రిశాట్ డైరెక్టర్‌కు దౌత్య ప్రతినిధి కిచ్చే మినహాయింపు సౌకర్యాలను యిస్తున్నారు. వలస నిబంధనల స్వేచ్ఛ ఉంది. దాని అధికారులకు కట్టమే ఆంక్షలుండి మినహాయింపులు ఉన్నాయి వారి బంధువులకు కూడా కొన్ని మినహాయింపు సౌకర్యాలు ఉన్నాయి.

3500 ఎకరాలమేరకు విస్తరించి ఉన్న ఈ కాంప్లెక్స్‌లో ప్రయోగాలు చేస్తూ ఉంటారు. 80 మంది సాయుధ భద్రతా దళం దీనికి గస్తీ ఉన్నారు.

వృద్ధుని గుండెబలం

హుజియాబాద్, ఫిబ్రవరి 3: 13 సార్లు గుండెపోటు వచ్చినా తట్టుకుని తిరుగుతున్న 85 సంవత్సరాల వయస్సు గల వియారాలాల్ రూపెల్లా వైద్యులనే ఆశ్చర్యపరిచేలా చేస్తున్నారు.

పిలిక్వా గ్రామానికి చెందిన ఈ వృద్ధునికి గత డిసెంబరులో గుండెపోటు వచ్చింది. ప్రస్తుతం క్షేమంగా తిరుగుతున్నారనీ, మామూలుగానే ఉన్నాడని ప్రతి పారి అతనికి చికిత్స చేస్తున్న డా. బ్యాడ్‌మోహన అగర్వాల్ చెప్పారు.

ఇది అపూర్వమైన అంశమని, ఈ వృద్ధుడు బ్రతికి బట్టకోవడానికి కారణం ఏమిటో పరిశీలనలో కలదని మొదినగర్ గుండెపోటు మోడి పరిశోధన కేంద్రం కార్డియాలజి కేంద్రంకు చెందిన డా.రాజన్ ప్రభాస్ చెప్పారు.

వియారాలాల్‌కు వాడిన బొచ్చలు బాగా పనిచేశాయని అయన పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నదని అయన చెప్పారు.

భారత ప్రభుత్వం
డిపార్టుమెంట్ ఆఫ్ ఆటామిక్ ఎనర్జీ
న్యూక్లియరీ ఫ్యూయల్ కాంప్లెక్స్, హైదరాబాద్-500 762

నోటీసు

న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, డిపార్టుమెంట్ ఆఫ్ ఆటామిక్ ఎనర్జీ, హైదరాబాద్ - 500 762 వారిచే నియోగింపబడిన సీమ్‌లెస్ స్టెయిన్‌లెస్ స్టీలు ట్యూబులు / పైపులకు అమ్మకం దాదులుగా మె॥ మెటల్ ఇండియా, 182, కల్పాదేవి రోడ్, బొంబాయి - 400 002 వారు పెంటనే నిలిపివేయబడినారని ఇందుమూలంగా యావన్మందికి తెలుపబడినది. అందువల్ల మె॥ మెటల్ ఇండియా, బొంబాయివారు న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్‌వారి అమ్మకం ఏజంటుగా ఎవరితోనూ ఏ విధమైన లావాదేవీలు మరియు ఏ విధమైన సంప్రదింపులు జరుపడానికి అర్హులు కారు. మె॥ మెటల్ ఇండియా వారితో ఏ విధమైన వ్యవహారాలు జరిపినను అది వారి స్వంత బాధ్యతలపై ననష్ట మీదచేస్తున్నారు.

మార్కెటింగ్ మానేజరు,
న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్.

రేటా 645 (873) 84

దక్షిణ మధ్య రైల్వే
టెండరు నోటీసు
No. WP/E.2/85

ఈ దిగువ తెలియచర్చిన పనులకు టెండరు డాకుమెంట్లలో వివరించిన విధంగా నిర్దిష్టమైన ఎలెక్ట్రికల్ కంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లను తేది 1-3-1985 సా. 3.00 గంటల వరకు ఈ ఆఫీసుకు చేరునట్లు కోరబడుతున్నవి. సరియు టెండర్లు అదే రోజు సా. 3.30 గంటలకు హాజరైన టెండర్లు లేదా వారి గుర్తింపబడిన ప్రతినిధుల సమక్షములో తెరువబడును.

క్ర. నెం.	పని పేరు	అంచనా విలువ	ధరావతు డిపాజిట్	పూర్తిచేయవలసిన కాలము
		రూ.	రూ.	
1.	'పి' మరియు 'డి' వర్క్‌షాప్స్ ఇంటర్ లింకింగ్ పావులో వర్షపునీటిని తొలగించుటకు పంపు హౌస్‌లవద్ద విద్యుత్ వరవరా ఏర్పాట్లు మరియు 'డి' వర్క్‌షాప్‌లలో ఎల్ టి కంట్రోలు పానల్ ఏర్పాటు చేయుట.	309650	7740	రెండు మాసములు

టెండరు డాకుమెంట్లను (అతిరుటకు మాడ్చుకొనరాదు) ఈ దిగువ పంతకపుతాదిని ఆఫీసు నుండి పోస్టు ద్వారా లేదా స్వయంగా ఆఫీసు పని వేళలలో. ఏ పనిరోజు అయినను. 28-2-85 (అదివారములు మరియు కలవు దినములు మినహాయించి) రూ. 15/- లకు (తిరిగి యివ్వబడదు) డివిజనల్ క్యాషియర్ (పే) దక్షిణ మధ్య రైల్వే, విజయవాడవారికి దర్శించి, వదరు ఒరిజనల్ క్యాష్ రసీదును దాఖలు చేసుకొని టెండరు ఫారములు పొందవలెను.

టెండరు డాకుమెంట్లు పోస్టులో పొందదలచినవారు పోస్టల్‌ఛార్జీలనిమిత్తం రూ. 10/-లను అదనంగా టెండరు డాకుమెంటు అరిదుతోపాటు చెల్లించవలెను. టెండరు డాకుమెంట్లు తీసుకొనుటలో ఏ విధమైన జాప్యములకు, నష్టములకు పోస్టు ఆలస్యములకు ఈ డిపార్టుమెంటు బాధ్యత వహించదు. టెండర్లు యీ నియమమును గుర్తించి టెండరు డాకుమెంట్లు తగినంత ముందుగానే తీసుకొనగలరు. గడువు తేది సమయం తర్వాత ఆలస్యంగా అందిన టెండర్లు పోస్టల్ ఆలస్యంతో సహా, కారణము ఎటువంటివైనప్పటికి పరిశీలించడం జరుగదు.

టెండర్లు గడువులోగాను/తెరవరోజున అసాధారణ తెరువుదినం పైనపుడు, ఆ మరుసటి పనిదినమున టెండర్లు గడువు రోజుగా / వాటిని తెరువుటకు నిర్ణయించబడును.

డి. ఇ. ఇ వారి కార్యాలయం పనివేళలు

1. సోమవారం నుండి	:	09.45 AM	to	01.00 PM
శుక్రవారం	:	01.30 PM	to	05.05 PM
2. శనివారము	:	07.20 AM	to	12.10 PM

డిస్ట్రిక్ట్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్,
కన్‌స్ట్రక్షన్, వాగన్ వర్క్‌షాపు, గుంటుపల్లి.

Pub 615 / 84-85

గ్రామపంచాయతి కార్యాలయము - గోరంట్ల
పె. క. నెం. 329/84/-ఎ 1 తేది: 20-1-85

టెండరు నోటీసు

గోరంట్ల గ్రామ పంచాయితీకి చెందిన ఈ దిగువ కనబరచిన పనులకుగాను తే-2- 5 వ తేది మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ క్రింది సంతకము చేయబడిన వారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని టెండర్లు స్వీకరించబడును. అదే రోజు సాయంకాలం 4 గంటలకు టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. టెండర్లు యివ్వకొనువాడు నిర్ణీత డిపాజిట్టు చెల్లించి టెండర్లు యివ్వకొనవచ్చును. యింకను వివరములు తెలుసుకొనగోరువారు కార్యాలయం పనిచేయు వేళలందు వచ్చి తెలుసుకొనవచ్చును. పిట్యులో మోటార్లు సరవరాచేయు విషయములో వివరము కార్యాలయములో పొందవలయును.

క్ర. నెం.	పనియొక్క వివరము	ఎస్టిమేటు మొత్తం	చెల్లించవలసిన డిపాజిట్టు	పనిపూర్తి చేయుటకు వ్యవధి
		రూ.	రూ.	
1)	రావికుంట మంచినీటి బావినుండి ప్రస్తుతం పి. డబ్ల్యు. ఎస్ పైపు లైనుకు లింక్ చేయుట.	20,000	1000	1 నెల
2)	1 వార్డులో బయ్యపరెడ్డి యింటి నుండి రామచంద్రప్ప యింటి వరకు బండలు వరచుట.	15,000	750	..
3)	2 వార్డు గంగమ్మ ఇంటి నుండి ఎరిమింటరీ పాఠశాల వరకు బండలు వరచుట.	15,000	750	..
4)	2 వార్డు వాసుదేవరావు యింటి నుండి గంగమ్మ యింటి వరకు బండలు వరచుట.	15,000	750	..
5)	గొడ్డమ్మ గుడివరకు బండలు వరచుట.	12,000	600	..
6)	హరిజనవాడలో బండలు వరచుట	14,000	700	..
7)	శిరగంవాండ్ల పల్లెలో చింతమాను నుండి రామస్వామి గుడి వరకు బండలు వరచుట.	14,000	700	..
8)	మంచినీటి పథకమునకు కావలసిన 5 H.P. మరియు 1 H.P. సబ్ మర్సిబుల్ పంపులు సరవరా చేయుట.	——	300	..
9)	పంచాయతికి కావలసిన విద్యుత్ లైట్లు సరవరాచేయుట	——	500	..

(సం) కె. వి రత్నం
కార్యనిర్వహణ అధికారి, గ్రామపంచాయతి,
గోరంట్ల, (అనంతపురం జిల్లా)

రహస్యాలు చేరవేసినట్లు శంకరన్ ఒప్పుకోలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: ప్రధానమంత్రి నివాసంలో రహస్యాలు చేరవేసిన గూఢచారి కేసులో సంబంధం కలదని అరోపింపబడిన రాష్ట్రపతి పత్రికావ్యవహారాల కార్యదర్శి పి. ఎ. శ్రీ ఎ. శంకరన్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ శ్రీ పి. కె దాదు సమక్షంలో నేరమొప్పుకున్న తన వాంగ్మూలంలో తాను దోషినని అంగీకరించాడు.

ఈ ముఠాను వెనుకనుండి నడిపించింది బొంబాయిలో కేంద్రంగాగల ఒక వ్యాపార సంస్థ కార్య నిర్వాహకుడు కుమార్ నరేన్ అని శంకరన్ చెప్పడంతాడని విశ్వసనీయ వర్గాలద్వారా తెలిసింది. ఇప్పుడు ఆ వ్యాపారి నిర్బంధంలో వున్నాడు. కీలకమైన పత్రాలను నరేన్‌కి అందజేసినట్లు శంకరన్ తెలిపాడు. వాటిని నరేన్ ఫోటోలు తీసుకుని తిరిగి యిచ్చివేశాడని శంకరన్ చెప్పినట్లు తెలిసింది.

ఈ ముఠా 1982 కు పూర్వం నుంచే పనిచేస్తున్నట్లు శంకరన్ చెప్పాడు. సేవిలో కనీసం 16 మందికి సంబంధం కలదని కూడా చెప్పాడు.

నిందితులు ఎదుగుదలలో శంకరన్‌తప్పును అంగీకరించి నేను వివరాలు బయటపెట్టిన వారిలో మొదటివాడు.

అందజేసిన పత్రం విలువనుబట్టి నరేన్ తనకు డబ్బు యిచ్చేవాడని. అది రు. 50 నుండి రు 200 వరకూ ఉండేదని శంకరన్ చెప్పడంతాడు.

నిందితులందరూ 16 హైదరాబాద్‌లోని నరేన్ ఆఫీసు ప్రాంగణంలో కలుస్తుండేవారనీ రహస్యాల కేసులో ఏస్కీ ప్రముఖ స్థానం వహించిందనీ అయన తెలిపాడు.

స్వల్ప సొమ్ములకు నగదుతో పాటు, స్కాచ్ విస్కీ భారతదేశంలో తయారైన విదేశీ విస్కీ కూడా అందుకుంటేదని శంకరన్ తెలిపాడు.

16 పేజీలగల ఈయన ఒప్పుకోలు ఎకటన 2 గంటలు పట్టింది. ఈ ఒప్పుకోలు ప్రకటన రికార్డు చేయటానికి ముందు మళ్ళీ ఆలోచించుకోవటానికి శ్రీ దామ్ శంకరన్‌కి ఒక గంట కాలం యిచ్చారు. ఇప్పుడు యిచ్చిన ప్రకటనను కేసు విచారణ సమయంలో సాక్ష్యంగా వాడుకోవచ్చునని కూడా శంకరన్ తెలిపాడు.

ఒక గంట ఆలోచించుకున్న తరువాత ఎట్టి వత్తిడికి లోనుకాకుండా తానీప్రకటన చేస్తున్నట్లు మేజిస్ట్రేట్‌కి విశదపరిచుకున్నానని శంకరన్ చెప్పాడు.

ఈ ప్రకటన చేసిన దరిమిలా కోర్టు ఆవరణలో తనకోసం నిరీక్షిస్తున్నధ్యాపకుమారుని కలుసుకోటానికి శంకరన్‌కి అనుమతి లభించింది.

అజారుద్దీన్‌కు గవర్నర్ అభినందన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 3: పాల్గొన్న మొదటి టెస్టులోనే సూరుమాట్లు సెంచరీలు సాధించిన యువ క్రికెట్ క్రీడాకారుడు శ్రీ అజారుద్దీన్‌ను రాష్ట్ర గవర్నర్ డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ అభినందించారు.

"క్రికెట్ ప్రపంచంలోనే రికార్డు సృష్టించిన అజారుద్దీన్‌ను నేను ఘనసారా అభినందిస్తున్నా. ఈ విజయం అయనది కాదు. హైదరాబాద్ ప్రజలందరిదీ, భారతీయులందరికీ నా అభినందనలు తెలుపుతున్నా" అనిగవర్నర్ చెప్పారు.

నాదెండ్ల సభలను భగ్నం చేస్తే దౌర్జన్యకాండ తప్పదు : గౌడ్ హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 3: మాజీ ముఖ్యమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు సభలను భగ్నంచేయటానికి ఇకముందు కూడా ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు ప్రయత్నిస్తే తాము కూడా దౌర్జన్యకాండ జరపవలసి వస్తుందని ప్రజాస్వామ్య తెలుగుదేశం నగరశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ నాగభూషణ్ గౌడ్ హెచ్చరించారు.

ఈ మేరకు శ్రీ గౌడ్ ఒక పత్రికా ప్రకటన విడుదలచేస్తూ, ప్రజాస్వామ్య పంథాలో తమ వాదనని ప్రజల ముందు అభివ్యక్తం చేసికోవలసిన స్వేచ్ఛ శ్రీ నాదెండ్లకు ఉందనీ. దానిని భగ్నం చేయడానికి శ్రీ ఎన్. టి. ఆర్ అనుచరులు కార్యకర్తలు ప్రయత్నించడం సబబుకాదని చెప్పారు. మొన్న యాదగిరి గుట్టలో శ్రీ నాదెండ్ల ప్రచారసభపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు.

విజయనగరం జిల్లాలోని దాసుళ్ల పాలెం గ్రామంలో గ్రామీణ శాశ్వత గృహ సముదాయానికి రాష్ట్ర దేవాదాయ శాఖామాత్యులు ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం. జిల్లా కలెక్టర్ శ్రీ వి. శర్మారావును కూడా చిత్రంలో చూడవచ్చు

ఆంధ్రలో 94 నామినేషన్లు

హైదరాబాద్ ఫిబ్రవరి 3: ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే శాసనసభ ఎన్నికలకు యిప్పటికి 94 మంది నామినేషన్లు వేశారని ఎక్కడికక్కడి ఎన్నికల కార్యాలయాలనుండి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తోంది.

అందుకు ఇండిపెండెంట్లలో 98 మంది నిన్న నామినేషన్లు వేశారు. మిగిలిన వారు మొన్న తమ పేర్లను నమోదు చేసుకున్నారు.

11 రాష్ట్రాలలో, పుదుచ్చేరిలో పందలొద్ది నామినేషన్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: 11 రాష్ట్రాలకు ఒక కేంద్రపాలిత ప్రాంతానికి మార్చిలో జరిగే ఎన్నికలకు నిన్న మరికొన్ని వందలాది నామినేషన్లు దాఖలు కావడంతో దాదాపు ఇప్పటికి దేశంలో 2 వేల మంది పైగా అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేసినట్లయింది.

నామినేషన్లు దాఖలు చేసిన వారిలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ అర్జున్ సింగ్ చురాహాట్ నియోజకవర్గం నుండి తిరిగి పోటీ చేస్తున్నారు మధ్యప్రదేశ్‌లోని 38 జిల్లాలలో 231 మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిసింది. మిగిలిన జిల్లాల నుండి సమాచారం అందలేదు.

మహారాష్ట్రలో 200 మంది నామినేషన్లు దాఖలు చేశారు

ఒరిస్సాలో 2వరోజుకూడా మందకొడిగా నామినేషన్లు వేశారు. నిన్న 4 గురు మాత్రమే వేశారు మొత్తం ఇప్పటికి 8 మంది మాత్రమే నామినేషన్లు వేశారు.

ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర బీహార్, లలో మార్చి 2, 6లలో రెండురోజులు ఎన్నికలు జరుగుతాయి మధ్యప్రదేశ్‌లో 2వ తేదీన. ఒరిస్సా రాజస్థాన్, హిమాచల ప్రదేశ్, సిక్కిం, ఆంధ్ర, కర్నాటక, గుజరాత్ కేంద్ర పాలిత పుదుచ్చేరిలో మార్చి 5న పోలింగ్ జరుగుతుంది.

మరి కొన్ని నామినేషన్లు

ఇందరు, ఫిబ్రవరి 3: కృష్ణా జిల్లాలో నిన్న మరికొన్ని నామినేషన్లుదాఖలయ్యాయి అవనిగడ్డలో శ్రీయుతులు సనకాబట్టి కోటయ్య, పనకచోటే కొమ్మనాతి వెంకట నారాయణ, పరుచూరి సోమేశ్వరరావు కైకలూరులో శ్రీకోటిపాకలసుబ్బారావులు ముదినేపల్లిలో శ్రీ పెమ్మాల వెంకటేశ్వరరావు గుడివాడలో శ్రీ అంతెనపల్లి హరిప్రసాదరావు తమ నామినేషన్లు దాఖలు చేశారు (క)

కర్నాటకలో 32 సీట్లకై వాజ్‌పాయ్ పట్టుదల

బెంగుళూరు, ఫిబ్రవరి 3: బి. జె. పి. కి 32 సీట్లు కావాలని మొండిగా ఉన్నారు పుదుచ్చేరి జె పి. అధ్యక్షులు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయి. కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో సీట్ల పద్ధతులకు ఒక అంగీకారానికి రాలేకపోయారని కర్నాటక రాష్ట్ర జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జె. హెచ్. పటేల్ నిన్న పేర్కొన్నాడు.

రాష్ట్ర జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ హెచ్ డి దేవగౌడ, ఆర్థికమంత్రి శ్రీ ఎస్. ఆర్ బొమ్మైలతో కలిసి శ్రీ రామకృష్ణ హెగ్డే న్యూఢిల్లీలో నిన్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్‌ని కలిసినప్పుడు శ్రీ రామకృష్ణ హెగ్డే 28 సీట్లు ఇవ్వటానికి సిద్ధపడినా శ్రీ వాజ్‌పాయ్ కనీసం 32 సీట్లు ఇచ్చితీరాలని పట్టుపట్టారని శ్రీ పాటిల్ పి. టి. బి విలేఖరికి చెప్పాడు.

జనతాపార్టీ అధ్యక్షుల ఢిల్లీ పయనం రెండు రోజులలో విరుదల చేయగలమనీ అయన అన్నాడు.

ఎన్. టి ఆర్ తో హెగ్డే సమావేశం

హైదరాబాద్ ఫిబ్రవరి 3: కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే నిన్న సాయంత్రం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి. రామారావుతో 20 నిముషాల సేపు సమావేశం జరిపారు.

జనతాపార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు సమావేశానికి హాజరై ఢిల్లీ నుండి బెంగుళూరు తిరిగివెళుతూ శ్రీ హెగ్డే ఇక్కడకు వచ్చాడు.

ఆంధ్ర, కర్నాటక ముఖ్యమంత్రులు తమ రాష్ట్రాలలో రాజకీయ పరిస్థితులగురించి చర్చించారని, శ్రీ హెగ్డే తెలుగుదేశంపార్టీకి తమ పార్టీ సహకారాన్ని హామీ ఇచ్చారని తెలియవచ్చింది.

రెండురోజులపాటు, కర్నాటక రాష్ట్రపర్యటనలో ఉండగా శ్రీ రామారావును శ్రీ హెగ్డే ఆహ్వానించగా, శ్రీ రామారావు అంగీకరించాడు, ఈ పర్యటన రేపటి నేడు జరగవుతాయి.

విజయనగరంలో నూతనంగా ప్రారంభింపబడిన "బైపాస్" క్లబ్ అధ్యక్షునిగా పదవీ స్వీకారం చేసిన శ్రీ వి. బంగారయ్యను చిత్రంలో చూడవచ్చు.

ఆకలిమంటలు చల్లార్చే దొంగ టేకు దుంగలు!

అళ్వారాపేట, ఫిబ్రవరి 3: చేస్తున్నది తప్పని తెలిసి. పట్టానికి వచ్చితే చిక్కుతాం తప్పదని తెలుసుకుంటే బతుకు భారం తగ్గుతుందేమో అనుకుని పుట్టెడు పుల పెట్టి తాము ఆకలి చిప్పు అడుక్కోవాలి కనుక అత్యంత కష్టంతో కూడుకున్న పేద దుంగల దొంగరవాణాలో నర్సాపల్లి అళ్వారాపేట, చింతలపూడి, జంగారెడ్డి గూడెం గ్రామాల నిరుపేదలు చిక్కుకున్నారు. ఈ గ్రామాలకు చెందిన కొందరి జీవన పరిస్థితి హృదయాలను కలచి వేస్తుంది

ఏ విధమైన కూటివాటి లేని రోజుల్లో కూటికోసం ప్రాణాలకు తెగించే వీరివని చేస్తారని తెలిసింది ఐమ్మంతిల్లా కావడి గుండ్లు, అళ్వారాపేట దగ్గరలోని గుమ్మడపల్లి అడవులలో తిరిగే కోయలు పేకుచెట్లు కొట్టి వైజాలవారి మొద్దులుగా దుకుతారు. వారినుండి కొన్న మొద్దులను అడవి దారుల వెంట మోసుకుంటూ అచ్యుతాపురం సమీపానికి లేదా రోడ్డు సౌకర్యమున్న చోటకు చేరుస్తారు. వగలు అళ్వారాపేట ప్రాంతంలో అటవీశాఖవారు పట్టుకుంటారనే భయంతో రాత్రులందు మాత్రమే ఈ మోత పని చేస్తారు

వీళ్లలో దారి కనబడకపోవడం అవస్థలకు గురిపుతారు దారి చూపటానికి రైతులెవరు కుంటే వెలుతురు బట్టి అటవీ శాఖాధికారులు పట్టుకుంటారని భయం. కాళ్ళకు ముళ్ళు దిగుతున్నా పుతాలు పుడ్డు పడుతున్నా ఆకలిచిచ్చు వారిని నిద్రమింపనీయదు చీకట్లో కాళ్ళు మెలిక పడటం ఒక్కోసారి తీవ్ర ప్రమాదాలకు గురి కావడం కూడా జరుగుతుంది. రోడ్డు వారకు మార్కెట్టుకు ఇలా తెచ్చే మొద్దులను అమ్ముకోవటానికి ఒకరోజు పడుతుంది ఇంత కష్టపడినా వీళ్ళకు మిగిలేది ఒకటి. రెండు రూపాయలు మాత్రమే కొందరు అట్టి దైర్యస్థులు లీపుకొళ్ళు తుప్పల చాటున పైకెళ్ళు పెట్టి. అడవిలోనుండి అక్కడి పరిసరాలు మోసుకుచ్చిన దుంగల్ని జంగారెడ్డి గూడెం, చింతలపూడి, చేరువరం పొట్టకూటికోసం కొట్ట మిట్టాడే ఈ దరిద్ర నారాయణులకు మామూళ్ళు బెడద, లంచాల దాదలు తప్పవు కేసులకోసం, అటవీ సంరక్షణ కోసం అటవీ శాఖాధికారులు చేసే రైడింగుల్లో దొరికినప్పుడు జాల్యాలకు పెట్టినంచేందుకు పీళ్ళు చేసే అప్పులు తీర్చటానికి వడ్డీ వ్యాపారుల కలంద హాస్టల్లో చిక్కుకుంటున్నారు వీళ్ళకు అప్పు ఇచ్చేవాడు రూపాయకు నెలకు 25 పైసల వడ్డీ వసూలుచేస్తాడు. అసలుకన్నా వడ్డీయే ముందు గట్టిగా వసూలు చేస్తాడు. ఒకసారి వడ్డీ వ్యాపారికి అప్పయిందిన అదా గ్యరుకు యిక జీవితాంతం బుణగ్రస్తుడుగా మిగులుతాడు.

ఈ నిర్భాగ్యుల శ్రమనుదోచుకునేవాళ్ళు పరవలో బ్రోకర్లు. కమీషన్ ఏజెంట్లు కూడా వున్నారు వారిదగ్గర తక్కువధరకు కొని, కలపను బ్రోకర్లు కమీషన్ దాస్తు పెద్దవ్యాపారులకు అమ్ముతారు అటవీ శాఖాధికారులకు దొరికే ఒకోసారి అతి దారుణంగా కొడతారు పీడుచేపుతున్నారు మాకుమలుతు. ఈ పని చేయటం వలన మనం కడుపు రోజుల్లో పడదొరక్క మరో గతిలేక ఈ పని దిగాం అని ఈ దొంగ రవాణా చేసే పొట్టబోసుకునేవాడు అన్నాడు. కడుపు రోజుల్లో అలవాటు అయ్యాం ఇప్పుడు ఇది కొందరికి వృత్తి అయింది అని తెలిపాడు. (క)

కూచిపూడి నర్తకి సరళ ప్రపంచ రికార్డు

హైదరాబాద్ ఫిబ్రవరి 3 శాస్త్రీయనృత్య నాట్య వేదనంస్థ ప్రిన్సిపాల్ కుమారి జి సరళ నిర్విరామంగా 24 గంటలు క్రమోల్లంఘనంగా కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి శ్రీ గోపీకృష్ణ నెలకొల్పిన ప్రపంచ రికార్డును బద్దలు చేశారు

శ్రీ గోపీకృష్ణ 18 గంటలు కథక్ నృత్యం చేసి ప్రపంచ రికార్డు స్థాపించాడు

ఉపరాష్ట్రపతి శ్రీ ఆర్ వెంకట్రామన్ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ శంకర్ దయాళ్ శర్మ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి అమరేశ్వరి ఈ సందర్భంలో కుమారి సరళను సన్మానించారు.

ఈ ప్రదర్శన వలన కళకు మనశ్శాంతి వచ్చిందని ఉపరాష్ట్రపతి అన్నారు ఉపరాష్ట్రపతి నిధి నుండి రు 1000 బహుమతి ప్రకటించారు

ఈ పురాతన శాస్త్రీయ నృత్యంలో ప్రపంచ రికార్డు నెలకొల్పటానికి మహిళ చేసిన ప్రథమ ప్రయత్నం.

జాతీయ విద్యార్థి సంఘం తరపున శాసన సభ ఎన్నికలకు నామినేషన్

శ్రీకాకుళం, ఫిబ్రవరి 3: శ్రీకాకుళం అసెంబ్లీ నియోజక వర్గానికి జిల్లా జాతీయ విద్యార్థి సంఘం తరపున శ్రీకాకుళం జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ గొర్లె లక్ష్మణరావు నామినేషన్ దాఖలు చేశారు శ్రీ రాజీవ్ గాంధీ జాతీయ విద్యార్థి సంఘానికి అధ్యక్షులు గనుక తమకు కాంగ్రెసు (ఐ) మద్దతు ఉంటుందని ఆయన అన్నారు [కం]

సహకార సంస్థల ద్వారా ప్రజలకు ఇతోధిక సేవ

భీమవరం, ఫిబ్రవరి 3: సహకార సంస్థల ద్వారా ప్రజలకు ఇతోధికంగా సేవ చేసేందుకు ఇప్పుడున్న నిబంధనలను సవరించాలని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ పి. కె. అగర్వాల్ సూచించారు.

శుక్రవారం నాడిక్కడ సహకార పట్టణ బ్యాంకు ప్రాంతీకి కలెక్టరు ప్రారంభోత్సవం చేశారు.

సహకార రంగంలో కొందరు స్వార్థపరులు చిల్లర కొన్ని సంస్థలు మూతపడవలసి రావడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు.

సహకార సంస్థల ద్వారా కలిగే ప్రయోజనాలను మన ప్రజలు సరిగా వినియోగించుకోవడం లేదన్నారు.

సహకార సంస్థలు గ్రామ ప్రాంతాలలో గిడ్డంగులను నిర్మించే కార్యక్రమం చేపట్టాలని కలెక్టరు సూచించారు.

కార్యక్రమానికి డి ఎన్. ఆర్. కళాశాల అధ్యక్షుడు శ్రీ గోపరాజు రంగరాజు అధ్యక్షత వహించారు

శ్రీ తడిమల్ల జగన్నాథరావు తొలుత స్వాగతం చెప్పారు.

సహకార ఉద్యమాన్ని పునరుజ్జీవింపచేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు సహకార సంఘాల రీజనల్ జాయింట్ రిజిస్ట్రార్ శ్రీ కె. ఎన్. స్వామి తెలియజేశారు.

ఈ బ్యాంకు పరిధి భీమవరం మున్సిపాలిటీ పరిధి వున్నప్పటికి పట్టణం చుట్టుప్రక్కల గ్రామాలకుకూడా రుణసౌకర్యం అందజేస్తామని బ్యాంకు కార్యదర్శి శ్రీ కె. వెంకటేశ్వరరావు చెప్పారు.

ఎలూరు సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షుడు శ్రీ జవ్వాది రంగారాయుడు డి. ఎన్. ఆర్. కళాశాల చరస్పాండెంటు శ్రీ జి ఎస్. రామచంద్రరాజు. సీతారాంపురం డ్రాం మేనేజరు శ్రీ వై. నాగేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు. (క)

బందరు స్నానానికి నటుడు సత్యనారాయణ ?

బందరు ఫిబ్రవరి 3: బందరు అసెంబ్లీ నియోజక వర్గానికి తెలుగు దేశం పార్టీ తరపున ప్రముఖ సినీనటుడు శ్రీ కైకాల సత్యనారాయణ పోటీచేయవచ్చునని ఇక్కడ ఒక వదంతి వినబడుతున్నది. (వి)

బొంబాయి వద్ద రైళ్ళ ప్రమాదం : ఒకవ్యక్తి మృతి

బొంబాయి, ఫిబ్రవరి 3: పశ్చిమరైల్వేలో ఇక్కడికి 60 కిలో మీటర్ల దూరాన గల కందివాలివద్ద నిన్న సాయంత్రం రెండు రివాడి పాసింజర్ రీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగా. మరో ముగ్గురు గాయపడినట్లు పోలీసులు తెలిపారు.

సర్కిగేటు వైపు వెళ్ళేందుకు నిలుచుని ఉన్న ఒక రైలును చర్చిగేటు వైపే వెళ్ళే మరోరైలు వెనుకనుండి రీకొన్న పలితంగా రెండు బోగీలు పట్టాలు తప్పినట్లు పశ్చిమ రైల్వే అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు

లెవెల్‌క్రాసింగ్ ద్వారా ఒక ట్రక్కు వెడుతూండటం గమనించిన రైలుడ్రైవర్ ఆ రైలును ఆపివేయడం జరిగిందని, అదే పట్టాలపై వస్తున్న మరో రైలు వేగంగా వచ్చి ముందు నిల్చుని ఉన్న రైలును రీకొన్నదని పోలీసులు తెలిపారు.

15 అగ్నిమాపక శకటాలు, అంబులెన్సులు హుటాహుటిన ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకున్నట్లుకూడా పోలీసులు తెలిపారు.

ముందు ఆగివున్న రైలును వెనుకనుంచి వేగంగా వచ్చి రీకొన్న మరోరైలు డ్రైవర్ ఈప్రమాదంలో మరణించారని పశ్చిమరైల్వేకు చెందిన అధికార ప్రతినిధి తెలిపారు.

ఈ ప్రమాదాన్ని గురించి వార్తా పత్రికలకు, వార్తా సంస్థలకు ప్రమాదం జరిగిన చుట్టుప్రక్కల ప్రాంతాలలో నివసించేవారు అందోళనతో ఫోనులు చేయడం జరిగింది.

సర్కిగేట్-అంధేరీల మధ్య పోరివిల్లి-విరార్‌ల మధ్య పశ్చిమ రైల్వే పటోల్ సర్వీసులను నడుపుతున్నదని ఆ అధికార ప్రతినిధి తెలిపారు.

తుని పట్టణ అభివృద్ధి కృషి

తుని, ఫిబ్రవరి 3: పట్టణ మున్సిపల్ ఎరియా అభివృద్ధికి. పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి పట్టణ ప్రజలను ఆరోగ్యవంతులుగా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోగలను, ఇటీవలనే మున్సిపల్ కమీషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీ కె. వి. సుబ్బారావు తెలియచేస్తూ. మార్చి మాసాంతరానికి రూ. 7 లక్షల అభివృద్ధి పనులు పూర్తి కానున్నాయని. మున్సిపాలిటీ ఎప్పటి ఆదాయం తక్కువగా ఉన్నదని రూ 17 లక్షలు సిబ్బంది జీతాలకే సరిపోతున్నందున ఆదాయం పెంచేందుకు తగు మార్గంలేదని చెప్పాడు పనులు జీతాలను ప్రభుత్వం భరిస్తున్నప్పటికీ పురపాలక సంఘ సిబ్బంది వేతనాలు ప్రభుత్వంభరిస్తే మరింతఎక్కువ అభివృద్ధి చేయుటకు అవకాశం కలదని పరిసరాల శుభ్రత ప్రధాన అంశంగా నూతన డ్రైనేజీలను నిర్మించుటకు రు. 4 లక్షలు ఖర్చు కానుంది అందువలన మున్సిపల్ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు సహకారంతో జిల్లా ప్లానింగ్ కమిటీకి సమర్పించామని తెలిపారు అమృతజీ పేటలో రు 2 లక్షల 60 వేలు పరిసరాల అభివృద్ధికి కేటాయించామని తెలియచేస్తూ స్టాండర్డ్ నేట్ బేంక్ కాలనీ వద్ద రు 8 లక్షల 60 వేలతో నూతన హైస్కూలు భవన నిర్మాణం చేపట్టనున్నామనీ. ఈ నిర్మాణానికి అయ్యే ఖర్చులో రు. 4 లక్షల 25 వేలు స్థలదాతలైన శ్రీ తక్కా సూర్యనారాయణ ఇచ్చుటకు సంసిద్ధను తెలియచేశారని. ఈ భవన స్థల విస్తీర్ణం 3వ్వర ఎకరములని లక్ష రూపాయలతో వీధిదీపాలు వేటలో మున్సిపల్ స్కూల్ భవన నిర్మాణం చేపట్టియున్నామని. త్వరలో పూర్తిచేయగలమని, పనులు ఎక్కువగా ఉన్నప్పటికీ సొంత మున్సిపల్ స్కూల్ భవన నిర్మాణాలు చేపట్టగలమని శ్రీ సుబ్బారావు తెలియచేశారు (క)

తుని పురపాలక సంఘ సమావేశం

తుని, ఫిబ్రవరి 3: పట్టణ పురపాలక సంఘ సాధారణ సమావేశం జరిగింది. మున్సిపల్ కమీషనర్ శ్రీ కె. వి సుబ్బారావు "ఎ ఇండియా" ప్రవేశ ప

స్వతంత్రంగా జనతా పోటీ: 6 జిల్లాల ప్రతినిధుల సమావేశం నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 3 : పార్టీ ఉనికిని కాపాడు కొనేందుకు మరింత పటిష్టవంతం చేసుకొనేందుకు వచ్చే శాసనసభ ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేయాలని నిర్ణయిస్తూ జనతా పోటీ చేసే మరియు అవసరమైనచోటల్లా జనతా పార్టీ 6 జిల్లా ప్రతినిధుల సమావేశం శనివారం సాయంత్రం ఇక్కడ విడుదల చేసింది.

అనంతపురం జిల్లా అధ్యక్షుడు శ్రీ వి. చిదంబర రెడ్డి అధ్యక్షతన పార్టీ సమావేశం ఇక్కడ జరిగింది. అనంతపురం, గుంటూరు పశ్చిమగోదావరి, ఖమ్మం, వరంగల్లు, విజయవాడ సిటీ అధ్యక్షులు రేగుడు జాతీయ సుందరి సభ్యులు, నెలుగుదు రాష్ట్ర మండలి సభ్యులు, ఎన్నికల కమిటీ సభ్యులు ఈ సమావేశానికి హాజరయినట్లు శ్రీ చిదంబర రెడ్డి పత్రికలవారికి తెలియ జేసారు.

రాష్ట్రపార్టీ సమావేశం తిరిగి 5 న హైదరాబాదులో జరుగుతుంది.

రాష్ట్ర కార్యవర్గం జనవరి 12 సమావేశంలో 12-15 సీట్లకు పోటీ చేయాలని నిర్ణయించిందని, అ మేరకు చర్యలు చేసుకోవాలని కూడా తెలియచేసింది. కాని ఆ తీర్మానం అమలుజరిపేందుకైనా రాష్ట్ర నాయకత్వం కృషి చేయాల్సి వున్నదని శ్రీ రెడ్డి చెప్పారు. 5 న జరిగే సమావేశానికి వివరిస్తుదనిఎంచేయాల్సిందిగా కేంద్ర నాయకత్వాన్ని ఇక్కడ సమావేశం కోరింది.

రాష్ట్రంలో అన్ని ప్రజాస్వామిక పార్టీలు, భావస్వాతంత్ర్యంగల శక్తుల సహకారంతో తృతీయ శక్తిగా ఆవిర్భవించేందుకు కృషి జరిగాలని సమావేశం నిర్ణయించింది.

యాదగిరిగుట్టలో ఎన్నికల ప్రచారం ప్రారంభించిన శ్రీ నాదెండ్లపై కొందరు దాడి జరపటాన్ని సమావేశం ఖండించింది. ఈ సంఘటన ప్రజాస్వామిక వ్యతిరేక చర్య అని సమావేశం వ్యాఖ్యానించింది. ఎన్నికల ప్రచారం సంగా జరుగుతున్నదని రాష్ట్రంలో ప్రతిపక్షాల బహిరంగ సభలపై దాడులు జరిగుతుందా హుసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సమావేశం ఎన్నికల సంఘాన్ని కోరింది.

గుంటూరు జిల్లా అధ్యక్షుడు శ్రీ కె. సుబ్బారెడ్డి, పశ్చిమగోదావరిజిల్లా అధ్యక్షుడు శ్రీ టి. కె. ఆర్. శర్మ, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు డా. శంకరరావు, వరంగల్లుజిల్లా అధ్యక్షుడు శ్రీ దామోదర రెడ్డి, విజయవాడ సిటీ అధ్యక్షుడు శ్రీ వై. వి. హనుమంతరావు, ఎన్నికల కమిటీ సభ్యురాలు శ్రీమతి టి. సత్యవేదం, ఖమ్మంజిల్లా ప్రజాస్వామ్య పార్టీ శ్రీ విద్యాసాగర్, పీయర్ సభ్యులు సర్వశ్రీ డా. దారపు అప్పారావు వి. వి. రాజు టి. కె. చిదంబర చంద్రపాల్, ఎం. వి. సోమి, ఎం.ఎస్.ఎస్. మూర్తి, వి. నరసింహారావు, టి. పల్లయ్యలు తదితర ప్రభృతులు సమావేశంలో పాల్గొన్నారు.

60 స్థానాల జాబితా విడుదల

సీపీఐ కార్యవర్గం కొందరి అభ్యర్థుల పేర్లు పార్టీ ప్రకటించింది:

మార్కాపురం - సర్వశ్రీ అప్పిరెడ్డి గోపిరెడ్డి, గుంటూరు-పశ్చిమ తుమ్మల రామలింగం; కాకినాడ - శ్రీమతి తెనాలి సత్యవేదం; పెదకూరపాడు, గుంటూరు-1 వీ రాఘవులు లేక ఎలక్షన్ సుందరరావు, గుంటూరు-2 వి. వి. రాజు లేక పండి కిట్లా అప్పారావు.

రాష్ట్రాలన్ని వేరు వేరు అయితే మరింత ప్రమాదకరం: ఉప రాష్ట్రపతి హెచ్చరిక

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, ఫిబ్రవరి 3: రాష్ట్రాలన్నీ వేర్వేరు అయిపోతే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతుందని భారత ఉపరాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ హెచ్చరించారు.

రెండురోజులపాటు జరిగే జాతీయ పంచాయతీ సదస్సుకు ఉపరాష్ట్రపతి శ్రీ వెంకట్రామన్ శనివారం సాయంకాలం స్థానిక జూబిలీహాలులో ప్రారంభోత్సవం చేశారు. సమైక్యతాభావమే అఖండ భారతదేశానికి రక్షణ కల్పిస్తుందని, వేర్పాటువాద ధోరణిని మనసులో నుండి తుడిచివేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రసంగిస్తూ చెప్పారు.

ప్రజలంతా ఐక్యతాభావంతో వేర్పాటు వాద ధోరణిపై విచ్ఛిన్నకర శక్తులపై పోరాటం జరపాలని ఉపరాష్ట్రపతి పేర్కొంటూ, ఎప్పుడయితే వ్యక్తులలో "నుసంపుటిలం" అనే మార్పు వస్తుందో అప్పుడే సంమీభావం అవతరిస్తుందని అన్నారు

దేశంలో పలుప్రాంతాలలో పతకలహాలు జరుగుతున్న గ్రామీణ ప్రాంతాలలో అవి కనిపించడం లేదని ఉపరాష్ట్రపతి చెప్పారు

"ఏ మతంకూడా హత్యలు, బార్బర్యాలు జరపమని చెప్పలేదు. అంతా ఒక్కటే నన్న మతేకభావం అందరిలో రావాలి. వసుధైక కుటుంబం అనే ఆర్యోక్తి మళ్ళీ నిజం కావాలి" అని శ్రీ వెంకట్రామన్ పేర్కొన్నారు.

ఇస్లామ్, క్రయస్తవం, హిందూ, సిక్కు మతాలన్నీ మానవతా వాదాన్ని ప్రబోధించాయనీ, అన్ని మతాల సారాంశం భగవత సన్నిధిని చేరుకోవడమేనని స్వామి వివేకానంద చెప్పిన మాటని ఆయన ఈ సందర్భంలో ప్రస్తావించారు

ఉగ్రవాదానికి పిల్లలను తయారుచేయకూడదాన్ని అలవరచండిని, వారికి మన ఇతిహాసాలను, వీరపురుషుల జీవితాలను కథలుగా చెప్పండనీ, దేశం గురించి, దేశ సమగ్రతను గురించి వివరించమని ఉపరాష్ట్రపతి కోరారు.

"పిల్లలకు పాఠశాలల్లో ఏ అంటే ఎపిల్ అని, బి అంటే బ్యాగ్ అని నేర్పకుండా ఏ అంటే అల్లా, బి అంటే బుద్ధ, సి అంటే క్రీస్తు అని, డి అంటే ధర్మరాజు అని నేర్పితే బాగుంటుంది. వారిలో భారతీయ సంస్కృతి జీవాలు నాటే అవకాశం కలుగుతుంది" అన్నారాయన.

ప్రపంచ దేశాలలో భారతదేశం ఎవరికీ దీనిపిని విధంగా ఉందని అయనచెప్పారు. ప్రపంచంలోనే పెద్దదైన స్థానంలో అతి పెద్ద సైనికదళం, మూడవ స్థానంలో అతి పెద్ద రైలుదళం, అయిదవ స్థానంలో అతి పెద్ద వైమానికదళం ఉన్నదేనని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు.

దేశ సమైక్యతని పరిరక్షించవలసి రాష్ట్ర గవర్నరు డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ ఉద్బోధించారు సమావేశంలో అయిన అధ్యక్షోపన్యాసంచేస్తూ. "ఎందరో దేశ భక్తులు బలిదానం అయిన ఈ దేశంలో దేశద్రోహులు జన్మించటం మన దౌర్భాగ్యం అనిపిస్తోంది" అని శ్రీ శర్మ అన్నారు. వివిధ మతాలు వెరిబుర్రి మానవతా వాదాన్ని పాఠశాలల్లో విద్యార్థులకు బోధించాలని, అదివారిలో ఎకతా భావాన్ని సృష్టించేందుకు ఉపకరిస్తుందని ఆయన పేర్కొన్నారు.

"కడుపులో ఉన్న బిడ్డకు తెలియదు కులమంటే, పుట్టినప్పుడు తెలియదు మతమంటే, ప్రపంచంలో అడుగుపెట్టినప్పుడు ఆ పదానికి అర్థం తెలుసుకుంటాడు. కర్తవ్యలో పొరుపుకుని పస్తాడు. ఎందుకంటే మానవత్వం. కరుణ, సమభావంలో వీడు ప్రచుకలేరా?" అని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రసంగిస్తూ తన ఆవేదనని వ్యక్తం చేశారు.

సమైక్యతాభావన మాటల్లో కాక చేతలలో రావాలని ముఖ్యమంత్రి పేర్కొంటూ కేంద్రం, రాష్ట్రప్రభుత్వాల సమన్వయ సమైక్యతతో సమస్యలు సంబంధాలు ఉన్నప్పుడు కూడా జాతీయ సమైక్యత సాధ్యమవుతుందని చెప్పారు.

శ్రీ షా అలమ్‌ఖాన్ తెలుగు స్వాగతం పలికారు, శ్రీ పీర్‌జాదా వజీర్‌సాహెబ్ ఇండి పరిచయ వాక్యాలు పలికారు.



ఉత్తమ ఖో ఖో క్రీడాకారులు

బాపట్ల, ఫిబ్రవరి 3 : జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి "ఖోఖో" ఆటల్లో గెలుపొంది జాతీయ స్థాయికి "ఖో, ఖో" ఆటకు ఎంపిక చేయబడిన బాపట్ల సంస్థానం ఉన్నత పాఠశాల విద్యార్థులు జి. వెంకటరావు, కె. ఆనందబాబు (ఇదువురు జాతీయ స్థాయికి ఎంపిక చేయబడిన విద్యార్థులు) వి. రామకృష్ణ (రాష్ట్రస్థాయికి వచ్చిన విద్యార్థి) వీరు జాతీయస్థాయి ఆటకు ఎంపిక చేయ బడిన సందర్భంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ రావు వెంకట జగన్నాథస్వామి ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. వి. వి. జి. రామచంద్రరావు అభినందించారు.

వీరికి ఖో ఖో ఆటలో తర్ఫీదు శిక్షణ నిచ్చిన సంస్థానం ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీ కోటగిరి నరసింగరావు. (క)

యుగోస్లావియా పౌరాణ్యం

జగ్రెబ్, ఫిబ్రవరి 3 : జవహర్‌లాల్ నెహ్రూ గోల్డుకప్ ఫుట్‌బాల్ పోటీ ద్వారా లభించే మొత్తంలో కొంత భోపాల్ విషవాయు బాధితులకు సేకరించాలని యుగోస్లావియా నిర్ణయించింది.

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా కొప్పూడులో చిల్డ్రన్ ఫిల్మ్ సొసైటీ, ఇండియాను ప్రారంభిస్తున్న ఫిలింస్ డివిజన్ ప్రాంతీయ మేనేజరు శ్రీ కె. వెంకటేశ్వరరావు (విజయవాడ) వేదికపై డా. కుడుపూడి: సబ్ జడ్జి శ్రీ విద్యాప్రసాద్; ఎల్. డి. ఓ. శ్రీ ఎ. ఎస్. వి. ప్రసాదరావు; యం. ఎల్. సి. శ్రీ కోయిలి శివరామకృష్ణ ప్రభృతులు.

అసెంబ్లీ ఎన్నికలలో రాయలసీమ విమోచన సమితి అభ్యర్థుల పోటీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 3 : రాయలసీమ విమోచన సమితి కన్వీనరు ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యుడు డాక్టరు ఎమ్. వి. రమణారెడ్డి తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు నిన్నిక్కడ ప్రకటించారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వంలో పాటు, దానివల్ల సంక్రమించిన అన్ని హోదాలకు రాజీనామా చేశానని, తమ రాజీనామాను ఆమోదించవలసిందని డాక్టర్ రమణారెడ్డి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు వ్రాసినట్లేలేఖ పేర్కొన్నారు.

డాక్టర్ రమణారెడ్డి నిన్న సాయంకాలం ఇక్కడి విలేఖరులతో మాట్లాడుతూ, రాయలసీమ విమోచన సమితి తరపున శాసనసభకు అభ్యర్థులను నిలుపుతామని, అప్పుడే 24 స్థానాలలో పోటీ చేయాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు

ప్రొద్దుటూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా శ్రీ ఎ. వల్లి భర్తృరెడ్డినూడా తె. దే. పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు.

డాక్టర్ రమణారెడ్డి ముఖ్యమంత్రి శ్రీ రామారావుకు వ్రాసిన లేఖలో ఇలా పేర్కొన్నారు.

"రాయలసీమను దగా చేయడానికి కాంగ్రెస్ వారికి 38 సంవత్సరాలు పడితే మీకు రెండేళ్ళచాలని విరూపించారు. మీ పార్టీలో సభ్యుడుగా ఉండే అధికారంలోకి వచ్చే అవకాశం ఉండవచ్చు కాని అది కారణంగోసం రాయలసీమ ప్రజలకు మీద చేసే ద్రోహాన్ని సహించడం నాకు సాధ్యం కాదు"

తె. దే. పార్టీ టికెట్కోసం తాను దరఖాస్తు చేయలేదని డాక్టర్ రమణారెడ్డి ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు ఇప్పుడు రాయలసీమవిమోచన సమితి అభ్యర్థులను నిలుపుతుందని అయితే అందరికీ ఒకే ఎన్నికలచిహ్నం వచ్చే అవకాశం లేదని. ఎన్నికల అనంతరం విమోచన సమితి ప్రత్యేక పార్టీగా రూపొందించగలమని ఆయన అన్నారు.

రాష్ట్ర శాసనసభలో రాయలసీమ గొంతు వినిపించడానికి కొన్ని నియోజకవర్గాలలో పోటీ చేయడానికి అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు ఆయన చెప్పారు కడప జిల్లాలోని 11 శాసనసభ స్థానాలకు, కర్నూలు జిల్లాలోని కోయిలకుంట్ల, ఆదోని, నంద్యాల, పాణ్యం చిత్తూరు జిల్లాలో మదనపల్లి, వాయల్‌పాడు పీలేరు తంబలపల్లి, అనంతపురంజిల్లాలోని తాడిపత్రి, కదిరి, రాప్తాడు, అనంతపురం, రాయదుర్గం నియోజకవర్గాలనుండి రాయలసీమ విమోచనసమితి అభ్యర్థులు పోటీ చేయగల ఏని డాక్టర్ రమణారెడ్డి పేర్కొన్నారు.

గిద్దలూరు సమితిలో రుణాల పంపిణీ

గిద్దలూరు, ఫిబ్రవరి 3: పేదలకోసం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల దృష్టికి తెచ్చుటకే జిల్లాలోని అన్ని సమితులలో ఋణాల పంపిణీ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇక్కడి పంచాయితి సమితి వారు ఏర్పాటు చేసిన ఋణాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రకాశం జిల్లా ప్రాజెక్టు డైరెక్టరు శ్రీ పి సుదర్శనకుమార్ అన్నారు

డ్వాక్రాసంఘాలవారు మంజూరుచేసిన డ్వాక్రా పాస్ పుస్తకాలు ఆయన పంపిణీ చేశారు.

గిద్దలూరు సమితి అధ్యక్షులు శ్రీ చిప్పిరి రంగస్వామిరెడ్డి యీ సమితి ప్రాంతంలో వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను కోరారు. సమితి అభివృద్ధి అధికారి శ్రీ కె. వి. కృష్ణారెడ్డి యీ సమితిలో ప్రణాళిక ప్రకారం 553 మందికి 21.77 లక్షలతో ప్రారంభించగా. డ్వాక్రాసంఘాలవారు 691 మందికి 26.18 లక్షలు మంజూరు చేశారని. డి. ఆర్. డి ఎ. వారు 417 మందికి 14.94 లక్షలు పరిపిడి మంజూరు చేసినట్లు వివరిస్తూ ప్రస్తుతానికి 336 మందికి 11.29 లక్షల రూపాయలు అప్పుల ఋణాలు మంజూరు అయినట్లు తెలిపారు. గిద్దలూరు స్టేటు బ్యాంకు వారు అంధవరం, నరవ, సోరకుంట పల్లె గ్రామాలకు అప్పులు యిచ్చినట్లు బ్రాంచ్ మేనేజరు శ్రీ యు వేణుగోపాల్ యీ కార్యక్రమాల్లో పెట్టడించారు భారతీయ స్టేట్‌బ్యాంక్ నూతన శాఖను గిద్దలూరు తాలూకా ఆకవీడు గ్రామంలో ఏర్పాటు చేసినట్లు యీ బ్యాంకు కొత్త కృషి చేసిన బి. డి. ఓ. స్వాచ్ శ్రీ యస్ వాండు రంగారెడ్డిని అభినందించారు బ్యాంకు బాధ్యత గిద్దలూరు అంగీ మండలాధికారి శ్రీ పి.వి. వర్మగారం ప్రారంభించారు. స్థానిక డిస్ట్రిక్టు మునిసిపల్ మేజస్ట్రేటు శ్రీ పై.వి. రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఒంగోలు బ్రాంచ్ మేనేజరు తిరుపతి ప్రాంతీయ బ్యాంకు అధికారి కూడ పాల్గొన్నారని గిద్దలూరు స్టేటు బ్యాంకు బ్రాంచ్ మేనేజరు తెలిపారు. (క)

శ్రీకాళహస్తి రోటరీ నూతన కార్యవర్గం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 3 : ఇక్కడి రోటరీ క్లబ్బు 1985-86 కి క్రింది వారి కార్యవర్గ సభ్యులుగా శ్రీ వి. సుబ్బరామిరెడ్డి అధ్యక్షులు ఎన్నుకున్నారు.

అధ్యక్షులు డా॥ వి. రామదాస్, కార్యదర్శి : పై. రాంబాబు, ఉపాధ్యక్షులు : యస్. చంద్రప్రకాష్, సం. కార్యదర్శి : డి. వి. రామచంద్రారెడ్డి కోశాధికారి : ఎం. కె. శ్రీనివాసులు రైస్ డైరెక్టర్లు వి. వి. అలీ యస్. శాస్త్రి పి రాజారావు కె యస్ రత్నవత్సలగుప్త, డి. ఆనందరావు, వి. కె ఎంప్రయ్య. (క)

శిథిలావస్థలో ఉన్న కోయిదా ఆశ్రమ పాఠశాల

భద్రాచలం, జనవరి 3: భద్రాచలానికి 60 కిలోమీటర్ల దూరంలో కోయిదా గిరిజన గ్రామంలో పూర్వ ఆశ్రమ పాఠశాల శిథిలావస్థలో వుంది. ఎప్పుడు కూలిపోతుందోనని విద్యార్థులు భయపడుతున్నారు.

సుమారు 7 సంవత్సరాల క్రితం వరకు 7వ తరగతి వరకు నడుపబడుతుండే, ఈ పాఠశాలలో 5 తరగతులు మాత్రమే నిర్వహించబడుతున్నాయి.

కోయిదా గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలోవున్న ఈ పాఠశాల గిరిజన గ్రామాలైన కటుకూరు సిద్ధారం, చేపూరు గ్రామాల గిరిజనులకు ఒక్కటే పాఠశాల కావటం దాదాపుమైన విషయం.

పాఠశాలలో తగినంత మంచినీటి కూడా కరువేనని. పాఠశాల దుస్థితిని వాల్యాంకలోని సమీకృత గిరిజనాభివృద్ధి అధికారికి, జిల్లా కలెక్టరుకు తెలియచేశామని అయినా యింతవరకూ ఎటువంటి ప్రయోజనం కలుగ లేదని కోయిదా గ్రామసర్పంచ్ శ్రీ కెట్టెల సహదేవరెడ్డి తెలియచేశారు.

భద్రాచలంలో కు. ని. ఆపరేషన్‌లు

భద్రాచలం, ఫిబ్రవరి 3 : ప్రభుత్వ వైద్యశాలలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి శ్రీ సురేంద్రమోహన్ పర్యవేక్షణలో లెప్రసీ సర్వేలెన్స్ ఆపరేషన్లు జరిగాయి.

300 ఆపరేషన్లు లక్ష్యంగా పెట్టుకున్న వుపటికీ. 385 ఆపరేషన్లు జరిగాయని జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి శ్రీ ప్రభాకరరావు చెప్పారు.

డాక్టరుల ఆపరేషన్లను నిర్వహించారు పాల్వంచ లయన్స్ క్లబ్‌వారు. ఆపరేషన్లు చేయించు కున్నవారికి పాలు, రొట్టె ఉచితంగా సరఫరా చేశారు

భద్రాచలం పేరుకు బోర్డువారు రెండు రోజులు అక్షరాలు పొట్లాలను ఉచితంగా అందచేశారు. (క)

కావలి ఐ. టి. ఐ. ఎడల అధికారుల సవత్రిమేమ ?

కావలి, ఫిబ్రవరి 3 : ఇక్కడ 1983లో నెల్లూరు జిల్లా పరిషత్. పారిశ్రామిక శిక్షణా సంస్థను స్థాపించింది. కార్పెంటరీ, టైపోగ్రఫీ, ఫిట్టరీ ట్రేడ్‌లను నిర్ణయించారు

కాని ఈనాటి వరకూ. ఈ సంస్థకు రెగ్యులర్ ప్రిన్సిపాల్ నియమించబడలేదు.

ఇప్పుడు రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు. ప్రాక్టికల్ క్లాసింగ్ తరగతులు లేవు తగినంత మెటీరియల్ ఈ సంస్థకు యివ్వలేదని తెలుస్తోంది.

జిల్లా కలెక్టరు. జిల్లా పరిషత్ అధికారులు. దయతో, యీ విషయాలను పరిశీలించగలరని ప్రజలు కోరుతున్నారు. (క)

గోవాలో జాతీయ సమగ్రతా శిబిరం

పనాజి, ఫిబ్రవరి 3. పాత గోవాలో 6 రోజుల జాతీయ సమగ్రతా శిబిరానికి రాష్ట్ర న్యాయశాఖ మంత్రి శ్రీ పేక్ హాస్సన్ నిన్న ప్రారంభోత్సవం చేశారు.

ఈ శిబిరంలో 20 విశ్వవిద్యాలయాలకు చెందిన దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు.

ఎన్. కృష్ణన్‌కు భద్రతా మండల అధ్యక్ష పదవి

న్యూయార్క్, ఫిబ్రవరి 3 ఐక్యరాజ్య సమితిలో భారత ప్రతినిధి శ్రీ ఎన్. కృష్ణన్ భద్రతా మండలి అధ్యక్ష పదవి స్వీకరించారు. ఇంతవరకూ ఈ పదవిలో ఫ్రెంచి ప్రతినిధి క్లాడ్ డీ కిమపురియా వున్నారు. శ్రీ కృష్ణన్ నెలరోజులపాటు ఈ పదవిలో వుంటారు.

'భద్రాచలం చౌరకిపోలను అదుపులో పెట్టాలి'

భద్రాచలం, ఫిబ్రవరి 3 : విపణివీధిలో విచ్చలవిడిగా నానాటికి పెరుగుతున్న ధరలను అదుపుచేసి అందరికీ అందుబాటులో వుంచేందుకై ప్రభుత్వ అధీనంలో నడిచే చౌక దుకాణాలు మాత్రం వినియోగదారులకు అసౌకర్యాన్ని కలిగిస్తున్నట్లుగా తెలుస్తోంది.

భద్రాచలంలోని కొందరు చౌక దుకాణాల డీలర్లు. నెలాఖరు వచ్చిన వినియోగదారులకు స్టాకు లేదని చెప్పి. ఆ నెల కోటా యిచ్చకుండా యిచ్చింది పెడుతున్నట్లుగా కొందరు వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు.

వెంటనే అధికారులు కలుగచేసుకుని, సక్రమంగా నిత్యావసర వస్తువులు పంపిణీ అయేటట్లు చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు. (క)

యూనియన్ కార్బయిడ్‌పై పశ్చిమ వర్జీనియాలో దావాలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 3: పశ్చిమ వర్జీనియాలోని. యూనియన్ కార్బయిడ్ సంస్థలో సంభవించిన 28 విషవాయు నిర్గమనాలకు సంబంధించి. నష్టపరిహారం క్రింద ఒక బిలియన్ అనగా నూరుకోట్ల డాలరులకు తక్కువ సంబంధమైన పరిహారంగా రెండు వందల కోట్ల డాలరులకు. ఆ సంస్థపై దావా వేయబడింది. యీ విషవాయువు బయట్పడిన 28 సంఘటనలను గురించి పరిసరాల పరిరక్షణ ఏజెన్సీ (ఇ.పి.ఎ) బయట పెట్టింది వ్యాజ్యాలను సంస్థపై నుంచి 10 మైళ్ళ వ్యాసార్థం లోపలవుంటే వారి స్వవ్యాల తరపున ముగ్గురు న్యాయవాదులు దావాలు చేశారు. ఈ న్యాయవాదులు శ్రీ మెల్విన్ చెరీ. శ్రీ మాంటి ట్రేజర్, శ్రీ స్టాన్‌లీ చెన్లి. ఈ విషవాయు నిర్గమనాలు (లేకలీక్స్) 6 ఏళ్ళ మీద సంభవించినవని అక్కడ కాపురస్థుల ప్రాణాలకు అవిఏమీ అపకారం కల్గించలేదని ఇ.పి.ఎ. దోగట్టా అయితే ఈ లీక్ వలన మనో వ్యాకులత కల్గిందనీ. అక్కడి వారి ఆరోగ్యాలకు ప్రమాదం ఏర్పడిందనీ ఆస్తుల విలువ తగ్గిందనీ యీసంస్థ పేర్కొన్నది. అయితే భోపాల్ దుర్ఘటన వ్యాజ్యాలకూ. ఈ దావాలకూ ఏమీ సంబంధంలేదు అని వివరించారు.

సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొంటారు.

యలమంచిలి తాలూకా ప్యాక్టో కన్వీనరు ఎన్నిక

యలమంచిలి, జనవరి 3 : ఇటీవల జిల్లా టైడ్రేషన్స్ సంఘ అధ్యక్షుడు శ్రీ వి. సింహాద్రిరావు అధ్యక్షతన జరిగిన యలమంచిలి తాలూకా ప్యాక్టో కన్వీనరు ఎన్నిక జరిగింది

ఎ. పి. టి. యఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులైన శ్రీ అడి సోమసుందరం కన్వీనరుగా యలమంచిలి కేంద్ర కార్యదర్శి శ్రీ యస్. అర్. ప్రసాద్ సంయుక్త కన్వీనరుగా ఎన్నికైనారు.

అనంతరం శ్రీ యస్. సత్యనారాయణ వందన సమర్పణ చేశారు (క)

యాచకులకు గృహాలు

యలమంచిలి, ఫిబ్రవరి 3 : ఇటీవల స్థానిక గ్రామీణాభివృద్ధి సంస్థ యూత్ బాటిజన్ అర్బన్ వెల్ఫేర్ వారి ఆధ్వర్యంలో 30 మంది యాచకులకు కాత్తూరు గ్రామంలో ఒకేసారి వర్గాల గృహ నిర్మాణ పథకం క్రింద ఎన్నికలు చేస్తున్న పర్యావరణ సమితి అధ్యక్షులు శ్రీ విన్నపరాజు సత్యనారాయణరాజు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన శ్రీయస్. యస్. పోస్టుమాస్టర్ తరలించారు.

సభలో మండలాభివృద్ధి అధికారిణి శ్రీమతి మేరీ గ్రేస్, అంధ్రాబ్యాంకు మేనేజరు శ్రీ యం. వి. గాంధీ ప్రభృతులు ప్రసంగించారు

రోటరీ సంస్థ అధ్యక్షులు శ్రీ ఇ. సుధాకరరావు అధ్యక్షతన జరిగింది. సంస్థ ఉపాధ్యక్షులు శ్రీ యల్లపు నర్సింగరావు వందన సమర్పణ చేశారు. (క)

'విద్యార్థులు సంఘ సేవ దేశ సేవ అలవర్చుకోవాలి'

దొన్నూరు, ఫిబ్రవరి 3: విద్యార్థులు విద్యారోధాలు సంఘసేవ. దేశ సేవలను అలవరచుకొని రోజువారికి సహాయపడే విధ్యా సార్థకత చెందుకుంది' అని జాతీయ సేవాశిబిరానికి ప్రాంతీయోత్సవంలో దొన్నూరి రాజా శ్రీమతి రామకృష్ణ సంగారావు కళాశాల ప్రిన్సిపాల్ టి. ఎ చంద్రమౌళి ముఖ్యఅతిథిగా పాల్గొంటూ ప్రసంగించారు.

దొన్నూరి తాలూకాలో ముగుసు ప్రోగ్రాం ఆఫీసర్లయిన శ్రీయుతులు సీతారామరాజు. ఎస్. హెచ్ గోపాలకృష్ణ ఎస్ కిరణ భావణలలో 132 మంది విద్యార్థులు. పలువురు గ్రామస్థులతో కలసి పలువురు. చిలకలపల్లి. బలిపేట గ్రామాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ఎలుబోర్డు రోడ్డులు పలు కాలువలలో పూడికలు తీయుట, మురుగు కాలువలను దాటవేయుట మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు,

డా॥ వి. పార్థసారథి ఆధ్వర్యంలో పలువురు గ్రామస్థులకు రక్తపోటు పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

ఈ కళాశాల కమిటీ చైర్మన్ రాధా ఆర్. వి. జి. కె రంగారావు ఈ శిబిరానికి విచ్చేసి విద్యార్థులు సేవా కార్యక్రమాలను చూసి ప్రసంగించారు.

ముగింపు కార్యక్రమానికి సూపరింటెండెంట్ ఇంజనీరు శ్రీ సూర్యనారాయణగారు ముఖ్య అతిథిగా విచ్చేశారు.

ఈ కార్యక్రమం నిర్వహణ పట్ల పలువురు తమ అభినందనాన్ని వ్యక్తం చేస్తూ ఇలాంటి కార్యక్రమం జరిపి నిర్వహిస్తే గ్రామాలు బాగుపడతాయని పలికారు. (క)

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకులు: 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ రక్తాక్షనామ సం. మాఘమాసం శు. చతుర్దశి: సోమవారం

1985 వ సం. ఫిబ్రవరి 4: సోమవారం చతుర్దశి: రా. 11-06. పునర్వసు: వ. 11-21 వర్జ్యం: సా. 6-54 మొదలు 8-24 వరకు.

1985 వ సం. ఫిబ్రవరి 5: మంగళవారం. శు. పూర్ణిమ: రా. 8-49. పుష్యమి వ. 10-00. వర్జ్యం: రా. 9-50 మొదలు 11-19 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్
[మహాభారతము]

శ్రీ రక్తాక్షనామ సం. మాఘమాసం శు. చతుర్దశి: సోమవారం

ఆయుర్వేద సుభాషితాలు

[గతసంచిక తరువాయి]

మధురస్నిగ్ధ శీతాని
లవణామ్ల గురూణిచ;
అవ్యాయా మదివా స్వప్న -
శయ్యాసన సుఖేరతః ॥
ప్రాగ్వాత సేవా శీతోద
దేశకాలా వచింతనమ్;
శైత్యికానాం సముద్దిష్ట -
మేతత్కారణ మర్కపామ్ ॥
(భావ ప్రకాశము)

తీపి పదార్థాలు, నెయ్యిలాంటి పదార్థాలు, తల్లని పదార్థాలు, ఉప్పు, పులుపు, తేలికగా జీర్ణంకాని పదార్థాలు, పనిచేయకపోవడం, పగటి నిద్ర, ఎప్పుడు కూర్చునియుండడం, తూర్పు గాలి, చల్లటి దేశం, కాలం, నిశ్చింత, వీనివలన కఫం ప్రకోపించి మొలలు సంభవిస్తాయి.

ఈ మొలలో దురద, కొద్ది వాపు, జిగటగాయుండడం, మొద్దుబారినట్లుండడం ముఖ్యంగా సంభవిస్తాయి.

బాహ్యయాంతు వక్షౌతా
న్యేకదోషోల్బణానిచ;
అర్శాంసి సుఖసాధ్యాని
నచిరోత్థితి కానిచ ॥
(అష్టాంగ హృదయము)

మొదటి వంపు (బయటిది)లో పుట్టినవి. ఒక్క దోషం వలనే పుట్టినవి. ఎక్కువ రోజులు కానివి యగునట్టి మొలలు తేలికగా వైద్యం చేయటంవలన తగ్గుతాయి.

ద్వంద్వజాని ద్వితీయాయాం
వక్షౌయాన్యా త్రికానిచ;
కృచ్ఛ్ర సాధ్యాని కాన్యాహుః
చిరసంవత్సరాణిచ ॥
(అష్టాంగ హృదయము)

రెండవ వంపులో పుట్టినవి. రెండు దోషాలవలన పుట్టినవి. సంవత్సరం గడచి నట్టివియగు మొలలు కొంత పూనికతో వైద్యం చేయడంవలన తగ్గుతాయి.

[సశేషం]

—ఆయుర్వేద శిరోమణి, రాజరాజేశ్వరశర్మ, విజయవాడ.



చెముడు - 3

గత రెండు వారాలుగా చెముడు రావటానికి గల ముఖ్య కారణాలను తెలుసుకొంటూ వచ్చాము.

చిన్నపిల్లలలోకూడా పుట్టుకతోనే రెండు రకాల చెముడు వచ్చే అవకాశం ఉందని తెలియజేసి అందుకుగల కారణాలనుగూడా గతవారం వ్యాసంలో వివరించాను.

తంటిపిల్లలకి చెవుడు వినబడేదీ లేనిదీ ఆరునెలల ప్రాయంలో తెలుసుకోవచ్చు. శబ్దం వచ్చిన వైపు పిల్లలు తలతిప్పి చూడటం మూలంగా ఈ విషయాన్ని తెలుసుకొనే వీలుంటుంది.

ఎంతవరకు వినబడేశక్తి ఉన్నదనేది చిన్నపిల్లలలో నిర్ణయించటం కష్టమనే చెప్పవలసి ఉంది.

అయుధాలను, మీటర్లను వాడి 4 లేక 5 సం॥ల ప్రాయంలో కొంతవరకు తెలుసుకొనే అవకాశం ఉంటుంది.

కొన్ని సందర్భాలలో చిన్న పిల్లలలో సరిఅయిన మాటలు రాకపోయే సరికి వారికి ఏమైనా చెముడు ఉందేమోనని వారి తల్లిదండ్రులకి అనుమానం రావచ్చు.

చిన్నపిల్లలలో చెముడుకి చికిత్స

ఇలా రెండు చెవులూ సరిగా వినబడని పిల్లలకి, వారి తలిదండ్రులకి, వారి విద్యాభ్యాసంలో తోడ్పడే వారందరికీ ఈ పిల్లలలోనాన్ని గురించి తెలియజెప్పవలసి ఉంటుంది.

ఈ రోగానికి పెద్దగా శస్త్రచికిత్స లేదు కాబట్టి, ఉన్న శబ్దాన్ని కొన్నింతలు చేసి చెముడు ఉన్న వారికి వినబడేటట్లు చేయటమే ప్రస్తుత చికిత్సా విధానంలోని ముఖ్యోద్దేశము.

ఇలా శబ్దాన్ని అధికం చెయ్యటానికి హియరింగ్ ఎయిడ్స్ వాడవలసి ఉంటుంది. ఏ రకం హియరింగ్ ఎయిడ్ వాడాలనేది ఇ. ఎన్.టి. వైద్యులు, ఆడియో మెట్రిషియన్లు తీర్మానించవలసి వుంటుంది. అయా వ్యక్తులకి తగిన హియరింగ్ ఎయిడ్ వాడటంలో చికిత్సా సామర్థ్యం ఇమిడి ఉంది.

చెముడు మరీ ఎక్కువగా ఉన్నవారికి ప్రత్యేక స్కూళ్ళలో చికిత్స ఇవ్వవలసి వుంటుంది. అప్పుడప్పుడు ఈ పిల్లలను పరిశీలించి హియరింగ్ ఎయిడ్‌లను మార్చవలసిన అవసరం ఉన్నదీ లేనిదీ నిర్ణయించడం చాలా ముఖ్యం.

గవద బిళ్ళలు వచ్చిన పిల్లలకి కొన్ని సందర్భాలలో ఒక చెవు మాత్రం వినబడని పరిస్థితి ఏర్పడవచ్చును.

ఒక చెవు మాత్రమే వినబడేట్లయితే, రెండోదాని చెముడుగాని బాలకాలానికిగాని తెలియరాదు. చెవులలో 'దిబ్బెడ' చేసిందనుకోవటం సహజం.

చెముడు ఉందని అనుకోవటం

కొందరికి మానసిక ఆరోగ్యం సరిగా లేనందువల్ల, చెముడు ఉన్నట్లనిపించి, అలాగే చెలామణి అవుతూ ఉంటారు. వాస్తవానికి వీరిలో ఏ లోపమూ ఉండదు.

మరికొంతమంది తమలో ఏ లోపమూ లేదని తెలిసినా, దాన్ని తప్పించుకోవటానికి ఇతరుల వానుభూతి పొందటానికి, చెముడు ఉన్నట్లు నటించటం జరుగుతుంది. వైద్యులు తెగలవారీ పరిశీలించినప్పుడు ఆడియో మెట్రిలో చెప్పేదు సంఖ్యలు రావటం. వారు మామూలుగా సంభాషించగలగటం (వారు చెప్పినంత చెముడికి వ్యతిరేకంగా) వల్ల లోగ నిర్ధారణ మనేది అవుతుంది.

—డా. కె. వెంకటేశ్వరరావు

గుత్తిరైతుల అగచాట్లు

అనంతపురం జిల్లాలో తరచు అనావృష్టికి గురవుతున్న ప్రాంతాలలో గుత్తితాలూకా ఒకటి. తాలూకా విస్తీర్ణంలో 12.043 హెక్టారుభూమిని అరదులు అక్రమించగా, తక్కిన 87.454 హెక్టార్ల భూమిమాత్రం సాగులో వుంది. ప్రధానపంటలు, వేరుశనగ, ప్రత్తి, జొన్న, సజ్జ, కొర్ర మున్నగునవి. వర్షాభావ పరిణామాన ఈ ప్రాంతంలో పంటదిగుబడి ఎప్పుడూ తక్కువగానే వుంటుంది. జాతీయసరాసరి నీటిపారుదల 24 శాతం కాగా ఈ ప్రాంతం అదుకాలానికి కూడా నోచుకోలేదు. తాలూకాలోని 144 గ్రామాలలో 24 గ్రామాలకు మాత్రమే కొద్దిపాటి నీటిపారుదల సౌకర్యమున్నది. మిగిలిన 120 పల్లెలలో వ్యవసాయం కేవలం వర్షాధారంపైనే ఆధారపడి వున్నది.

వర్షాభావంవలన ఈ తాలూకాలో క్షామపరిస్థితులు ఏర్పడినవి. నీటి ఎద్దడి అప్పుడే ప్రారంభమయింది. చెరువులు పూటకాల్వలలో నీరులేనందున పట్టులేయలేదు. వ్యవసాయబావులలో నీరింకిపోయినందున ఆ బావులక్రింద వేసిన పైరుకు పాతిక భాగానికైనా నీరు అందడంలేదు. విద్యుచ్ఛక్తి సరఫరాలో లోపాలవల్ల బాలాబోట్ల మోటార్లు కాలిపోవడం జరిగింది.

రైతులు అందినచోట్లల్లా అప్పులుచేసి, హెచ్చు రకపు వేరుశనగవిత్తనాలు రసాయనికఎరువులు కొని పైరుసాగుచేశారు. పూతపూసి కాపుకువచ్చు దశలో ఆగస్టు సెప్టెంబర్ మాసాలలో వానలు రావందున ఆ పైరు పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలుస్తున్నది. సజ్జ జొన్న పైర్లు మూడెరువత్తు కొర్రపైరు ఐదెరువత్తు ఎదిగి, ఆపైన ఎదుగలేక బొందులోయి ఎండిపోయినవి.

తుంగభద్ర మధ్య పెన్నాడలకు చెందిన జిలాలు కొన్ని గ్రామాలకు అందుబాటులో ఉన్నప్పటికీ ఈఎడు ఆ కాల్వలు మరమ్మతులో ఉన్న కారణంతో నేటివరకు నీరు వదలలేదు. నీళ్ళు వస్తాయన్నఆశతో పైర్లు పెట్టుకొన్నామని నీరువదలని కారణాన పైర్లు ఎండిపోయినవని అనగానద్దాడి, అబ్బెదొడ్డి, పాతకొత్త చెరువు, దంచెర్ల, వై.టి. చెరువు, రత్నపురం, మామిడూరు రైతులువాపోతున్నారు. ఈ కాల్వలక్రింద 10 వేల ఎకరాలలో 100 కోట్ల విలువగల వేరుశనగ నష్టమయిందని అంటున్నారు.

ఈ తరుణంలో కోతలసమయంలో కోలాహలంగా పుండవలసిన పల్లెలు పాడువడినట్లు నిస్తేజంగాఉన్నవి. సస్యశ్యామలంగా కనిపించే పొలాలు బోసిపోయినవి, గ్రామీణ పేదరైతుల పరిస్థితులు హృదయవిదారకంగా ఉన్నవి. పశుగ్రాసంలేక ఐక్యపక్కిన పశువులను స్వాధీనపరచి, వత్తికొండసంతలకు తోలిపోయి కాటికి అమ్ముకుంటున్నారు. వేలరూపాయల దరవలిచే పశువులు వందలకు అమ్ముడుపోతున్నవి.

రైతులపరిస్థితులే ఇంత ఘోరంగావుంటే, వ్యవసాయకూలీల పేదల పరిస్థితులు మరీ దుర్భరంగా వున్నాయి. చేస్తామంటే పనిలేదు. తిందామంటే కూడులేదు. ఉన్న కొంపా గోడును వదలి పలువురు పరాయిప్రాంతాలకు వలసపోతున్నారు.

గుత్తితాలూకాలో జలాధారాలు చాల తక్కువ. పెద్ద నది పెన్న ఎప్పుడో వట్టిపోయింది. నీటిపూటలు అడుగంటినవి. రాయలకాలంలో నిర్మితమైన పెద్ద చెరువులు, గుత్తిచెరువు, ఎర్రతిమ్మరాజు చెరువు, పాతకొత్తచెరువు. ఇవిగాక చిన్నచెరువులు కుంటలు 84 వరకు ఉన్నవి. వీటిలో యేఒక్క దానిలోను నీరు లేదు. వీటిక్రింది మాగాణిభూములు బాలావరకు బీళ్ళుగానేవున్నవి. పదకొండువేల ఎకరాల ఆయకట్టుకలిగిన గుత్తిచెరువుక్రింద భూములలో మూడేండ్లుగా పంటలు లేవు పంటలులేకున్నా మాగాణి శిస్తుకట్టక తప్పదం లేదు.

గుత్తిప్రాంతంలోని చెరువులకు తుంగభద్రజలాలు మళ్ళింపవలసినదిగా రైతులు అనేక సంవత్సరాలుగా చేస్తున్న ఆందోళన అరణ్యరోదనమే అయింది. తుంగభద్రజలాలు ఇస్తూ గుత్తిచెరువును రెగ్యులర్ రిజర్వాయరుగా మార్చాలనే ప్రతిపాదన చాల ఎళ్లగా పెండింగులోనే వున్నది. ఎంతమంది ముఖ్యమంత్రులు మారినా ఎందరు అధికారులు మారినా ఈ సమస్య అలాగేవుంది.

తుంగభద్ర ఎగువకాల్వ నిర్మాణం అనాటి అవసరాలకు అనుగుణంగా జరిగిందని, ఆ కాల్వనువూర్తిగా పునర్నిర్మిస్తేగాని గుత్తిచెరువుకు తగినంతనీరు లభ్యం కాదని ఇంజనీర్లు చెప్పుతున్నారు. ఈ చెరువుకు సమృద్ధిగా నీరులభిస్తే 11 వేల ఎకరాలలో పండించిన పంటలు పరిపండించవచ్చు. ఈ ప్రాంతపు అహోరాత్రసమస్య తీరినదే గాక త్రాగు నీటిసమస్యకూడా తీరిపోతుంది.

గుత్తితాలూకాలో మంచినీటి సౌకర్యానికి నోచుకోని గ్రామాలుసేరము. గత తరువుకాలంలో మంచినీటి ఎద్దడి తీర్చుటకు 220 గొట్టపుబావులు త్రవ్వించినా, అందులో 49 గొట్టపుబావులు గుర్తేలాగం లేకనో, రాతేలో కావటంవల్లనో నీరు పడక నీరుపడ్డాయింగా మిగిలాయి. తాలూకా మొత్తంమీద మూడువందలపంపులు పోరింగుబడున్నవను, అందులో అర్ధభాగం రిపేరులో వున్నట్లు తెలుస్తున్నది. చింతలచెరువు, చింతలాంపల్లి, లీమనపల్లి, పల్లెపల్లి, ఎంబక్కపల్లె, దిబ్బకల్లు, ఉచిచెర్ల, అనంపల్లె గ్రామాలకు ఈ నాటికి త్రాగునీటి సౌకర్యం లేదు.

గుత్తితాలూకానంతటిని కరువుప్రాంతంగా ప్రకటించి సహాయకార్యక్రమాలు చేపట్టడం అవసరము. ఎక్కడికక్కడనే రోడ్లనిర్మాణము, చెరువులు కుంటలు మరమ్మతు, పూడికతీయించడం, పశుగ్రాసాన్ని పరిపరిగా తెప్పించి సబ్సిడీరేట్లలో రైతులకు సరఫరా చేయడం, వృద్ధాప్యపింఛన్లను, వితంతు పెన్షన్లను పెంచి యోగ్యులైనవారికి వెంటనే అందించడం అవసరంతో నిమిత్తంలేకుండా రెండురూపాయల కేజీ బియ్యం పథకాన్ని రైతులందరికి వర్తింపచేయడం విద్యార్థుల పరీక్షఫీజులను ఇతరఫీజులను రద్దుచేయడం వ్యవసాయఋణాలను మాఫీచేయడం తక్షణం చేపట్టవలసినపనులు. ఇరవైఅయిదువేలరూపాయల వ్యయంతో ప్రతిత్వంచేపట్టిన దాపులపరిక్కాన్ని తాలూకాకు విస్తరింపజేసి కూలీలకు పనులుకల్పించడం, తుంగభద్ర హైలెవల్‌కాలువను పునర్నిర్మించి, గుత్తితాలూకా చెరువులకు నీరు అందించడం, కరువుపనుల క్రింద అందిపెట్టిన పనులను కంట్రాక్టర్లకు ఇవ్వకుండా ప్రభుత్వమే మేస్త్రీలను పెట్టి చేయించడం అవసరం.

—బత్తుల వేంకటరామిరెడ్డి

లేఖలు

ఎడారిలో ఎండమావేనా?

ఆర్యా! మూడునెలల క్రిందట గ్రామాదయ పథకం కింద అభ్యర్థుల్ని ఎంపిక చేసి మా ఆలమూరు తాలూకా తహసిల్దారు వారి కార్యాలయంలో పెట్టకాబడిన అభ్యర్థుల లిస్టు ప్రకటించారు. వారంతా లోను అర్హత్సు లేపోమాపో వస్తాయని ఎంతో ఆశలో ఎదురుచూస్తూ అకాలంలో ఆశాసౌధాల్ని నిర్మించుకున్నారు నెలస్టు ఎలాగూ అయ్యాం అన్న ధీమాతో షాపులు పెట్టుకొనువారు షాపులకు అడ్వాన్సులు అప్పు తెచ్చుకొని షాపు యజమాన్లకు ఇచ్చి సదరు షాపులు తమ అధీనంలో ఉంచుకొన్నారు. మరి కొందరు వారు ప్రారంభించబోయే పరిశ్రమకు సంబంధించిన సామాగ్రి కొన్ని అప్పు తెచ్చికొన్నారు. ఇలా రకరకాలుగా పెట్టుబడి పెట్టుకున్నారు ఇంతవరకూ బాగానే యున్నది. తీరా నేటిరోజున తెరిచిచూడబోతే గ్రామాదయ పథకం ఒక్క గ్రామాలకే పరిమితమని. మ్యూనిసిపాలిటీ ప్రాంతంలోని నిరుద్యోగులకు ఈ పథకం వర్తించదని కేంద్రప్రభుత్వం నుండి సర్క్యులర్ వచ్చినట్లు తెలిసింది. మ్యూనిసిపాలిటీయందు నివసించు నిరుద్యోగులు ప్రభుత్వం దృష్టిలో నిరుద్యోగులుకాదా! అలాంటప్పుడు ఇంటర్వ్యూలు ఎందుకు నిర్వహించినట్లు? ఇంటర్వ్యూలో అభ్యర్థుల్ని ఎన్నికచేసి వాళ్ళ పేర్లు బాహిరా ప్రకటించి వాళ్ళలో ఆశ జ్యోతులు వెలిగించి అంతలోనే నోటివద్ద కూడు పెనక్కు లాక్కొనుట అన్యాయమేనా? ఈ విషయంలో అయా అధికారుల కేంద్ర ప్రభుత్వ దృష్టికి సత్వరమే తీసుకొనివచ్చి సత్వరమే లోన్సు వారి అయ్యేటట్లు చేసి మా బాళ్ళపై మేము నిలబడేశక్తి ప్రసాదించమని ప్రభుత్వాధికార్లను, ప్రభుత్వానికి, నియోజకవర్గ పార్లమెంటు సభ్యులకు ఈ పత్రికా ముఖముగా విన్నవించుకొంటున్నాను. ఎందరో అభాగ్యజీవులు అందులో నేనూ ఒకణ్ణి.

బి.యస్.జి. కృష్ణకుమార్, 12-6-3. ఆంధ్రాబ్యాంకు పీఏ బ్రాంచ్ పీఠ, 533308.

ద్వంద్వ వైఖరి

ఆర్యా, లోక్‌సభలో పిరాయింపుదారుల నిరోధపు బిల్లును గురించి ఎన్.టి.ఆర్. వ్యాఖ్యానించిన తీరుచూస్తుంటే వింతగా ఉంది. తెలుగుదేశం పిరాయింపులను ప్రోత్సహించే ముందువరకూ, తాను పిరాయింపులకు వ్యతిరేకమని అన్న ఎన్టీఆర్ పద్ధతి రంగారావును పార్టీలో చేర్చుకున్నప్పుడు ఎమయ్యింది. తన మాటల ఆచరణ ఇటీవల పార్లమెంట్ ఎన్నికలలో పిరాయింపు దారులను పార్టీలో చేర్చుకోవడమే కాక, వారికి పార్టీ టిక్కెట్లు ఇచ్చి పిరాయింపును ప్రోత్సహించినప్పుడేమయ్యింది బాగానం?

యర్రగుంట్లపాటి రమణమూర్తి, కార్యనిర్వ, సత్తెనపల్లి.

సవాళ్లు

ఆర్యా, ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీకి ధైర్యం ఉంటే గుడివాడనుండి ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ ఆర్‌పై పోటీ చేసి అసెంబ్లీకి గెలవాలని వ్యవసాయమంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు సవాల్ చేశారు. సవాల్ విందే నవ్వాలో ఏడవాలో తెలియడం లేదు.

ఇటీవలే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో "నమూలో నభివృద్ధి" అనేటట్లు 401 సీట్లు గెలుచుకుని ప్రధానమైన శ్రీ రాజీవ్‌కి అసెంబ్లీకి పోటీచేయవలసిన అగత్యమేమిటో బోధపడటం లేదు

శ్రీ వసంత ప్రకటన ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ దృష్టికెళ్ళిందంటే ఆయన చిన్నబుచ్చుకుంటాడు. ఆంధ్ర ప్రజలు కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీకి బద్ధ వ్యతిరేకులు అని కేంద్ర నాయకులు భావిస్తే నష్టపోయేది రాష్ట్ర ప్రజలేగాని తెలుగుదేశం నాయకులు కాదు.

రాష్ట్రంలోగల 294 నియోజకవర్గాల నుండి ప్రజలు ముఖ్యమంత్రి శ్రీ రామారావుని పోటీచేయమని ప్రతిమాలుతున్నట్లు కూడా శ్రీ వసంత చెలవిచ్చారు. అందువల్ల ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ ఆర్ ఇదివరకు పోటీచేసిన గుడివాడ, కడపటిలలో ఏదో ఒక నియోజకవర్గంనుండి మాత్రమే పోటీ చేసి గెలవాలి.

ఇక మంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు తన సొంత నియోజకవర్గం నందిగామనుండి ఇండిపెండెంట్‌గా పోటీచేసి గెలవాలి. భారతదేశం పార్టీ పెట్టిన ముఖ్యమంత్రి యు. పి. వీహార్‌లనుండి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయవలసిందిగా సవాల్ చేస్తున్నాను.

ఎస్. కళ్యాణచక్రవర్తి, మెయిన్‌రోడ్ అనపర్తి.

శోచనీయం

ఆర్యా ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో దేశ వ్యాప్తంగా ఇందిరా కాంగ్రెస్‌కు అత్యధిక మెజార్టీ రాగా మన రాష్ట్రంలో "తెలుగుదేశం" పార్టీకి తెలుగు ప్రజలు బ్రహ్మరథంపట్టడంచూసి కొందరు నాయకులు దేశవ్యాప్తంగా ఇందిరాగాంధిపై గౌరవమర్యాదలు వెల్లడిపరిస్తే ఒక్క ఆంధ్ర ప్రజలు మాత్రం నిమా వ్యామోహంలో వున్నారని విమర్శించడం కడు శోచనీయం. దేశవ్యాప్తంగా ఇందిరా సానుభూతి పవనాలే ఇందిరా కాంగ్రెస్ విజయానికి కారణమన్న దానిని ఎవ్వరూ కాదనలేదు. కాని రాష్ట్రంలోని తెలుగుదేశం విజయాన్ని కేవలం నిమా గ్లామర్ విజయం అనటానికి ఆధారాలు లేవు. కారణం కాంగ్రెసులు సైతం నిమామాళ్ళని ఆశ్రయించడమే. ఇది నిజంగా యన్. టి. ఆర్. ప్రభుత్వానికి, అది అనుసరించే పథకాలని ప్రజలు ఇచ్చిన సంతోషకరమైన తీర్పే?

వసుధ బసవేశ్వరరావు, 6/137, కొణ్ణిలి పేట, మచిలీపట్నం-521001.



'విశాల దృక్పథంతో రచనలు సాగించాలి'

బందరు, ఫిబ్రవరి 3: సాహిత్యం సామాజిక సమస్యల పరిష్కారానికి దోహదంచేసి సంఘానికి సహాయపడాలి. ఆంధ్ర సారస్వత సమితి సాహిత్యసేవలో చేస్తున్నకృషి ప్రశంసనీయం. యువ రచయితలకు ప్రోత్సాహం యిస్తూన్నందుకు అభినందిస్తున్నాను. నేటి తరం రచయితలు విశాల దృక్పథంలో తమ రచనలు సాగించాలి అందిరా రవి ట్యుటోరియల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ కొడాలి పట్టాభిరామయ్య సహాయించారు.

ఆంధ్ర సారస్వతి సమితి ఆధ్వర్యంలో జరిగిన సాహిత్య సభకు ఆయన అధ్యక్షత వహించారు ప్రఖ్యాత కథా-నవలా రచయిత, ఎలూరు ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు శ్రీ గుండు సుబ్రమణ్య దీక్షితులు ముఖ్య అతిథిగాపాల్గొంటూ యిలా చెప్పారు.

"ప్రాచీన కాలంలో సంగీత సాహిత్య కళలను ఆనాటి రాజులు పోషించినందునే అభివృద్ధిచెంది ఈనాటికి నిలిచివున్నాయి. నేడు సమాజంలో మానవుల కష్టాలను వివరించే నేటి సాహిత్యం వల్ల మానవుల బాధలు నిర్మూలించడం సాధ్యంకాదు. కాని కాస్తంత మత్తుజల్లినట్లవుతుంది. అంతే తప్ప మరేమీ సాధించలేవు. దేశంలోనూ, పాశ్చాత్య దేశాల్లోకూడా ధనం ప్రధానంగా రచనలు సాగుతున్నాయి. ఈ పరిస్థితిలో ఉత్తమ సాహిత్యం కొరవడటంలో ఆశ్చర్యంలేదు.

అనంతరం జరిగిన స్వీయ కవితలను కుమారి విజయశ్రీ, సి.హెచ్. హనుమంతరావు, కుమారి ఎం. శ్రీదేవి, నల్లపల్లి పూర్ణచంద్రరావు, టి.వి. నిర్వినాథ్, టి. ప్రసన్నకుమార్‌లు చదివారు.

ప్రారంభంలో కార్యదర్శి శ్రీ జి.బాలస్వామి స్వాగతంచెప్పి, తమ సంస్థ సాహితీ రంగంలో చేస్తున్న సేవలు, సాధించిన ప్రగతిని వివరించారు. (వి)

బంటుమిల్లి-విజయవాడ ఎక్స్‌ప్రెస్ బస్‌కై విజ్ఞప్తి

బంటుమిల్లి, ఫిబ్రవరి 3: ఇక్కడ నుంచి స్థానిక ప్రజల విజ్ఞప్తుల మన్నించి కొద్ది నెలల క్రితం విజయవాడకు బస్సు సర్వీసును గుడివాడ డిపో ప్రారంభించింది అయితే ఈ బస్సు గమ్యం చేరేసమయం అనుకూలమైంది కానందున ప్రయాణీకులు తమ పనులు పూర్తి కాక ఇబ్బంది పడుతున్నారు.

ఇందువల్ల ప్రస్తుతమున్న ప్యాసింజర్ బస్సుకంటేలుగా విజయవాడకు ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసును నడప వలసిన న్నదని. ఇదే విధంగా లోగడ నిర్వహించిన బంటుమిల్లి - విజయవాడ బస్సులు ఎయ కైకలూరు కోరుకొల్లు, పెడగొన్నూరుల మీదుగా తిరిగి ప్రారంభింప వలసినదని కోరుతున్నారు.

తాడేపల్లిగూడెం - నాగాయిలంక బస్సు సర్వీసు లోగడ కొంతకాలం వయా బంటుమిల్లిగా నడిపిస్తూ తిరిగి సర్వీసును పునరుద్ధరిస్తూ పై ప్రాంతాల ప్రయాణీకుల సౌకర్యాలను మెరుగు పరచవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

కైకలూరు నియోజకవర్గ తె. దే. కార్యకర్తల సమావేశం

బంటుమిల్లి, ఫిబ్రవరి 3: ఇటీవల కైకలూరులో జరిగిన నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ వ్యూహం గూర్చి, దరఖాస్తు చేసి ఉన్న అభ్యర్థులలో ఎంపిక చేసిన వ్యక్తి విజయానికి కార్యకర్తలంతా కలిసి పనిచేయాలని ఒక తీర్మానం చేశారు.

కాసనమండలి సభ్యులు శ్రీ కమ్మూరి విఠల్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా తె. దే. పార్టీ కార్యదర్శి శ్రీ బొల్లా వెంకన్న సమితి అధ్యక్షులు శ్రీ ఎర్నేని రాజారామచందర్. శ్రీ పెద్ది రెడ్డి ఆదినారాయణ, శ్రీ పైడి గంగరాజు, శ్రీ చెన్నంశెట్టి పార్థసారథి ప్రభృతులు హాజరయారు. (కే)

'స్త్రీలు విద్యావంతులైనప్పుడే వరకట్న నిర్మూలన సాధ్యం'

దావట్ల, ఫిబ్రవరి 3: దట్టరీత్యా స్త్రీలకు అన్నిహక్కు లభించినప్పటికీ సమాజంలో వరకట్న దురాచారం వదలదని, స్త్రీలు విద్యావంతులై తమకాళ్ళమీదతాము నిలబడినప్పుడే ఇవి అరికట్టబడతాయని రాష్ట్ర హైకోర్టు జస్టిస్ శ్రీమతి కె. అమరేశ్వరి అప్పీలుల్లో తమకు జరిగిన సన్మాన సభలో ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీమతి అమరేశ్వరి ఈ గ్రామం 'అభ్యుదయ మహిళా సమాజం' వారు యిచ్చిన సమితి. దాతల విరాళాలతో నిర్మించబడిన భవనానికి ప్రారంభోత్సవం చేశారు. సమాజం అధ్యక్షురాలు శ్రీమతి అనంత స్వర్ణమాణి సభకు అధ్యక్షతవహించారు.

కార్యదర్శిని శ్రీమతి గోగినేని భారతీదేవి తమ కార్యకలాపాల నివేదిక సమర్పించారు. స్త్రీలు అన్నిరంగాల్లో ముందంజ వేసి దేశాన్ని అభ్యుదయపథంలో నడిపించాలని శ్రీమతి హేమలతా లవణం, హోం మైనస్టు కళాశాల ప్రిన్సిపాల్ డా. విజయభాస్కరీ: జిల్లా శ్రీ శేషు సంక్షేమ శాఖ అధికారిణి శ్రీమతి యస్. పద్మ, తాతీయ కవి శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరి మాట్లాడారు.

శ్రీమతి అమరేశ్వరిని సమాజం తరపున హేమలతా లవణం, గ్రామసర్పంచులు తదితరులు సన్మానించారు. దెన్మార్క్‌నుంచి వచ్చిన మహిళ మిస్ క్రిస్టిన్ తదితరులు స్త్రీల సమస్యలమీద ప్రసంగించారు.

పరీక్షలలో వివిధపోటీలలో గెలుపొందిన బాలికలకు శ్రీమతి విజయా భాదర్ బహుమతులు పంచారు.

తొలుత చిరంజీవి యువతి తనూజ స్వాగతనృత్యంతో అతిథులకు స్వాగతం చెప్పింది. (వి)

సర్వవైదిక విజ్ఞాన కోశం మహాభారతం!

చీరాల, ఫిబ్రవరి 3: "వేదములు బ్రాహ్మణములు, ఆరణ్యకములు పరిపాలనలు పురాణేతిహాసములు స్మృతులు. సమాహారాలు స్వర్ణమాణి వ్యాసులు మహాభారతంలో నిక్షిప్తం చేశారు కాబట్టే వేదంకన్న భారతం సర్వవైదిక విజ్ఞాన కోశమగుచున్న"దని "ఆంధ్ర మహాభారతనిర్మాతృ నన్నయ" అను అంశంపై ప్రసంగిస్తూ (రిటైర్డు అధ్యక్షులు) శ్రీ మేడూరి ఉమా మహేశ్వరరావు అన్నారు.

ప్రజలను విజ్ఞానవంతులుగను, సంస్కృతి సంపన్నులుగను, పురాతన వైదిక మతాన్ని యాయుగ్గా తీర్చి దిద్దవలసిన సత్సంకల్పంతో రాజరాజనరేంద్రుడు ప్రేరణచే నన్నయ భట్టు భారతాన్ని ఆంధ్రీకరించెనని ఆయన వివరించారు. దాని విశాలానికి, వాగ్విలాసానికి అభివృద్ధికి రాజరాజనరేంద్రుడు నిర్వహించిన పాత్రవిశేషాలు నిస్సందేహమైనవని చెబుతూ, భారతమందు ప్రతిపాదితమైన ధర్మాధ్యాత్మికతను సోదాహరణంగా వివరించారు. ఈసభ సాహితీ స్రవంతి వారి ఆధ్వర్యంలో జరిగింది.

విశాఖపట్నం ప్రాంతంలో జరిగిన వ్యాసరచనపోటీలో విజేతలకు కెనరాబ్యాంకు సీనియర్ మేనేజర్ శ్రీ తి. వి. కృష్ణారావు బహుమతులందజేశారు. డా. ఎ. వి. సుబ్బారావు, ఆచార్య నరసింహశాస్త్రి, శ్రీరాములు, శింగరిమూరి ప్రభృతులు ప్రసంగించారు. (కే)

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

98 వ సర్గ

తేఽర్దితా బాణవర్షేణ మహాపార్శ్వాన వానరాః
విషాదమగమన్ సర్వే బభూవుర్గత చేతసః

మహాపార్శ్వుడు అలా పెనుగాలిలాగా విజృంభించి బాణాల జడివాన కురిపించడంవల్ల వానరులు అసకులు అనేక విధాల నొచ్చారు. బచ్చారు. ఏమబ్బి మొగాలతో, పొగవారిన దిగులు మొగాలతో తెలివితప్పినట్టి మిగిలిన వారంతా బెదురు చూపులతో ఒదిగిఉన్నారు,

—: యువరాజు :—

నిశమ్య బల ముద్విగ్న మంగదో రాక్షసార్దితమ్
వేగం చక్రే మహా వేగః సముద్ర ఇవ పర్వణి
ఆయసం పరిఘం గృహ్య సూర్యరశ్మి సమప్రభమ్
1 సమరే వానర శ్రేష్ఠో మహాపార్శ్వం న్యపాతయత్
3 సమూర్ధ స్త్వ్యందనా త్తస్మాద్వి సంజ్ఞశ్చాపి తద్భువి
2 స తుతేన ప్రహారేణ మహా పార్శ్వో వచేతసః 7

రాక్షసుడు తన బలాన్ని చిన్నాభిన్నం చెయ్యడం విని అంగదుడు ముందు విభ్రాంతుడయ్యాడు. బాధపడ్డాడు. ఇనుప దుడ్డు ఒకటి దూలమంత చేత బంకించుకున్నాడు. గాలిలాగా ముందుకి దూసుకువెళ్ళాడు. సూర్యకాంతికి దీటుగా ఉన్న ఆ దుడ్డుతో మహాపార్శ్వుణ్ణి ఒక్క దెబ్బ వేశాడు. ఆ దెబ్బలో మహాపార్శ్వుడు తనకు లోడుగా సారథిని లేపుకుని రథం మీంచి దబ్బున క్రింద పడ్డాడు స్పృహ తప్పి.

[సశేషం]

దినఫలం

4 2 1985 సోమవారం - శక॥ సం॥ 1906 - మాఘం-15

* మేషం: అధికారవర్గీయులు సాయపడనున్నారు. సూతనాంశాలు అవగాహన చేసికోగలరు. విపరీత వ్యాఖ్యానం చేసేవారుంటారు. గ్రహించాలి.
* వృషభం: దూర బంధువులు



వార్తాతదంబం

నావికులకు సన్మానం

విజయవాడ, ఫిబ్రవరి 3 : రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా నేవల్ కాంపెల్ వద్దే సర్వీస్ ఫిల్బంది రిక్రియేషన్ క్లబ్ వారు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీనావికుల గోపాలకృష్ణయ్యను సన్మానించారు. అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ జి. మోహనరావు సభాధ్యక్షత వహించారు. శ్రీ తుర్లపాటి అధ్యక్షత వహించారు. శ్రీ మల్లికృష్ణమూర్తి ప్రసంగించారు. శ్రీనావికుల ప్రసంగిస్తూ యువతరం శక్తియుక్తులను నవ సమాజ నిర్మాణానికి సద్వినియోగించాలని కోరారు. శ్రీ మోహనరావు క్రీడా పోటీలకు బహుమతులు అందచేసారు. కార్యదర్శి శ్రీ కె. వి. బలరామకృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

కిర్లంపూడి పంచదార మిల్లు ఫర్నిచరు తహసీల్దారు స్వాధీనం

పిఠాపురం, ఫిబ్రవరి 3: పిఠాపురంలోని కిర్లంపూడి పంచదార మిల్లుకు చెందిన ఫర్నిచరు. ఇతర ఆస్తులను పిఠాపురం తహసీల్దారు శ్రీ సి. హెచ్. వీరాస్వామి రెవిన్యూ నియమాల చట్టంక్రింద స్వాధీనం చేసుకున్నారు. ఆ మిల్లు చెరకు సరఫరా దారులకు పదిలక్షల రూపాయలు చెల్లించవలసి ఉంది. ఆ మిల్లు యజమానులు చెల్లింపుకు చాలాకాలంగా హామీదేస్తూ వచ్చారు, కనుక చెరకు బకాయిల చెల్లింపుకై ప్రభుత్వం చర్య తీసుకోవలసి వచ్చింది. (క)

తిరుమల మిరాశీదార్ల హెచ్చరిక

తిరుమల, ఫిబ్రవరి 3: దేవస్థానం ముఖ్యకల్యాణకట్టలో మిరాశీదార్లు టి.టి.డి. అధికార్లతో తగవు కారణంగా రేపే నిరాహార దీక్షలు చేస్తున్నారు.

ఆలయం అర్చకులు మాత్రం మిరాశీదార్లుగా కొనసాగుతున్నారని మాకు 75 నుండి ఆ అవకాశం ఎందుకు ఇవ్వరని వారు తెలుపుతున్నారు.

సమస్యలను సన్నిహితం చేయడం జరుగుతోందని ఇలా ఎంతకాలం వాదులు పడితేనున్నామని మాకు న్యాయం కలుగక పోతే, ఆమరణ నిరాహారదీక్షలు చేపడతామని వారు హెచ్చరిస్తున్నారు. (క)

పెనుమంట్ర సమితిలో మట్టి పొయ్యిల నిర్మాణంపై శిక్షణ

అత్తిలి, ఫిబ్రవరి 3 : ఆటవీసంపదను రక్షించడం కొరకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా మట్టిపొయ్యిలను, యాజిలాతం సబ్సిడీపై బయోగ్యాస్ పొయ్యిలను ప్రోత్సహిస్తోంది. ఈ పొయ్యిలను అభివృద్ధి చెందించుట కొరకు పశ్చిమగోదావరిజిల్లాలో ఈ మార్చిలోగా 10 వేల పొయ్యిలను నిర్మించాలని లక్ష్యం పెట్టుకోగా, ఇంతవరకు మూడువేల పొయ్యిలను నిర్మించారు. ఈ సందర్భంగా పెనుమంట్ర సమితిలో మట్టిపొయ్యిలను నిర్మించే విధానాన్ని 20 రోజులపాటు తరగతులిచ్చిన 20 మంది మహిళలకు రెండువందల రూపాయల ఉపకార వేతనం, అర్హత సర్టిఫికెట్లను సమితి బి. డి. వో. లక్ష్మయ్యలో పెనుమంట్ర సర్పంచ్ శ్రీ దాట్ల త్రిమూర్తిరాజు పంపిణీ చేశారు. సమితి ఎరియాలో 250 లక్ష్యం కాగా 105 పొయ్యిలను నిర్మించారు.

ఈ కార్యక్రమాలను ఆపిల్ అధ్వర్యంలో ఆపోనియేటెడ్ ఇంజనీరింగ్ వర్క్సు వారు చేపడుతున్నారు. ఈ కార్యక్రమాల అభివృద్ధికి అత్తిలి పెనుమంట్ర. కొరుకొండ ఆంధ్రవ్యాయామ పేనేజర్లు శ్రీ ఆచార్యులు, దుర్గాప్రసాద్, శేషాయిలు కృషి చేస్తున్నారు

రామగోపాల్ గుప్తా, బుచ్చిరాజు, జి. వి. యస్. రావు(రాజా)లు ప్రసంగించారు. (క)

లయన్స్ జిల్లా గవర్నరు రేపల్లె క్లబ్‌కి రాక

రేపల్లె, ఫిబ్రవరి 3 : లయన్స్ జిల్లా గవర్నర్ డి. అంకిసీదు వచ్చినసందర్భంలో ప్రచురించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. యం. ఆర్. యస్. శాస్త్రి కార్యదర్శి వివేచిక సమర్పించారు. పోలీస్ స్టేషన్ కార్యక్రమంలో సహకరించిన శ్రీ పి. వి. నరసింహారావు ఇన్‌స్పెక్టర్, శ్రీ మాదర్ వలి సబ్ ఇన్‌స్పెక్టర్లను క్లబ్ సన్మానించింది. శ్రీ మందే పట్టాభి, శ్రీ డి. వి. నరసింహారావు తదితరులు ప్రసంగించారు సభలో పాల్గొన్న డిప్యూటీ జిల్లా గవర్నర్ లయన్ టి. రామమోహనరావు బోనీ చైర్మన్ వి. రంగనాయకులు, డిస్ట్రిక్ట్ చైర్మన్ పి. యస్. ఆర్. మూర్తి యస్. యస్. యమ్ పలీలకు మెమెంటో బహుకరించబడ్డాయి. లొయలంకల్లా గవర్నరును డా. యం. వి. సుబ్బారావు సభికులకు పరిచయం చేశారు, కార్యదర్శి యం ఆర్. యస్. శాస్త్రి వందన సమర్పణ చేశారు.

అంతకుముందు జిల్లా గవర్నర్ కీ॥ శే కోట బాపనయ్యగారి స్మారకార్థం దర్శించబడు బస్ షెల్టరుకు శంకుస్థాపన చేశారు. (క)

గూడూరులో ఉచిత నేత్ర చికిత్సా శిబిరం

గూడూరు ఫిబ్రవరి 3 స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన జనవరి 27, 28 తేదీలలో స్థిర్గిలు శ్రీ యస్. రెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి స్మారక ఉచిత నేత్రచికిత్సా శిబిరానికి స్థానిక మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ తిరుపతిరెడ్డి ప్రారంభోత్సవం చేశారు సబ్ జడ్జి శ్రీ డి. సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా విచ్చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ జి సురేంద్రనాథ్ అధ్యక్షత వహించారు.

గతంలో పదు సంవత్సరాలలో లయన్స్ క్లబ్, గూడూరు ఎనిమిది ఉచిత నేత్ర చికిత్సా శిబిరాలను ఏర్పాటు చేసి రెండు వేలమందికి శస్త్రచికిత్సలు చేసినట్లు డాక్టరు సి. ఆర్. రెడ్డి తెలియజేశారు.

గూడూరు లయన్స్ క్లబ్ అందచేస్తున్న సేవలను ఎం.ఎల్.సి. శ్రీ పై.సి. రంగారెడ్డి ప్రశంసించారు.

డా. ఎం.వి. రమణారావు (నెల్లూరు), నాయకత్వాన డాక్టర్ల బృందం పాల్గొంది. పిఠాపురం చేసినవారికి లయన్స్ లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి వి. మంజులమ్మ కృతజ్ఞతలు తెలిపారు (క)

తిరుమలలో సౌకర్యాలు

తిరుమల, ఫిబ్రవరి 3: జనవరి 26 27, 28 తేదీలలో శ్రీవారి దర్శనార్థం రెండు లక్షలు ఇరవై అయిదువేలపైగా భక్తులు వచ్చినట్లు అధికార్లు తెలియజేశారు. దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ ఎస్ లక్ష్మీనారాయణ, అయింటు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ చక్రధరరావు, ఆలయం పేష్కారు, శ్రీ పట్టాభిరెడ్డి, కంప్లైంటు పేష్కారు, శ్రీ జి. కృష్ణమూర్తి రాత్రింబగళ్ళు యాత్రీకులకు సౌకర్యాలు కలిగించారు.

బస్సుస్టాండులో యాత్రీకులకు తిరుమల టి.ఎం. తిరుపతి టి.ఎం లు ఒక్కటి సౌకర్యాలు చేశారు.

శ్రీ లక్ష్మీనారాయణ, శ్రీ చక్రధరరావు తిరుమల ఏంచాయిరీ ఆఫీసర్ శ్రీ ఇ గురువయ్యలు టి పి ఎం, పాపులు పరిశీలించి ఈ స్థలంలో పాపులు ఇవ్వబడవని మరొక చోట ఇస్తామని తెలిపారు. గతంలో ఉన్న పి.వి.ఆర్.కె. వారికి గదిలో ఉన్న సీటులో ఇస్తామని రికార్డు మూలంగా ఇచ్చారని టి.పి.ఎం. బజారువారు తెలిపి స్థలంగా యేర్పాటు చేయాలని కోరారు. (క)

25 ఎర్రచందనం దుంగలు జప్తు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 3 : అటవీ శాఖాధికారి శ్రీ పి దాదిషా వారి సిబ్బందిరో గొల్లపల్లి గ్రామంలో 25 ఎర్రచందనం దుంగలను జప్తు చేసుకొన్నారు. వీటి విలువ సుమారు రు 25 వేలు. ఇలా జరుగుతుంది ఈ నెలలో ఇది రెండవసారి ఈ దుంగలు జప్తు క్వాలిటీకి సంబంధించినవి. ఈ దొంగ దుంగలు కడప జిల్లా అరణ్యాలలో నరుకబడి. కొండ మార్గం గుండా శ్రీకాళహస్తి తాలూకాలో ప్రవేశించి గొల్లపల్లి గ్రామంలోకి తరలించగా ఈ దొంగ రవాణా జరుగుతుంది. (క)

నెల్లూరు జిల్లాలో నేతపరిశ్రమ ప్రగతి

నెల్లూరు జిల్లాలో వ్యవసాయం తరువాత చేనేత పరిశ్రమపై సుమారు 1.34 లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారు. పిలీనీకరణ తరువాత 1984 మార్చి నుండి జిల్లాలో 54 చేనేత సహకార సంఘాలున్నాయి ప్రస్తుతం సహకార పరిధిలో 16.874 మగ్గాలు ప్రైవేటు రంగంలో 9.796 మగ్గాలు పని చేస్తున్నాయి.

వెంకటగిరి జరీ చేనేత చీరెలు, పట్టు మాడ్కు, పట్టీలగు మొదలగు రకాలు ఈ జిల్లాలో ప్రసిద్ధిగాంచాయి. పారీనా సుమారు రు 10 కోట్ల విలువగల వస్త్రాల వ్యాపారం జరుగుతున్నది.

ప్రభుత్వం చేనేత కార్మికుల జీవనోపాధి మెరుగుపరచుటకై చేనేత సహకార సంఘాల ద్వారా వారి మూలధన సహాయం వారి మూల ధనం అప్పులు యిస్తున్నారు. వస్త్రముల తయారుకుగాను నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా రిజర్వు బ్యాంకు వారు ప్రస్తుతం అమలులోనున్న బ్యాంకు వడ్డీ రేటురన్న 2 శాతం తక్కువ వడ్డీలో చేనేత కార్మికులకు అందచేయబడుతోంది. 1984-85 లో రు. 54.63 లక్షలు అప్పు మంజూరు అయింది.

జిల్లాలో సహకార రంగంలో తయారైన వివిధ రకాల వస్త్రాలు. ఆప్కో. యితర సంస్థల ద్వారా రు 3 కోట్ల మేర అమ్మకం జరుగుతోంది పట్టు మాడ్కు, పట్టీలగు వస్త్రములు సుమారు రు. 7 కోట్ల విలువ గలవి — యితర దేశాలకు. యితర సంస్థల ద్వారా ఎగుమతి అవుతున్నాయి.

1986-1991 లో యీ క్రింది కార్యక్రమాలు చేపడుతున్నారు రు 12.60 లక్షల వ్యయంతో 5 పెట్లు పాడుపు ధరతా ఎత్తకం క్రింద 5 వేల మంది చేనేత కార్మికులకు సహాయం అందచేయుటకు రు. 7 లక్షలు మంజూరు అయింది. చేనేత వస్త్రాల అమ్మకాలు ప్రోత్సహించుటకై 10 అమ్మకపు డిపోలు ప్రారంభించుటకు రు. 5 లక్షలు కేటాయించారు.

చేనేత కార్మికులకు గృహవసతి కల్పించుటకుగాను ఒక్కొక్క గృహానికి రు. 12 వేలు చొప్పున 1750 గృహములు నిర్మించుటకుగాను రు. 210 లక్షలు కేటాయిస్తారు.

ఆధునిక పద్ధతులలో చేనేత పరిశ్రమను అభివృద్ధి చేయుటకు జిల్లా స్థాయిలో ఒక చేనేత శిక్షణ కేంద్రానికి రు. 12.15 లక్షల అప్పులో ప్రారంభించి 300 మందికి చేనేత నూలు అద్దకం, వస్త్రాల ప్రింటింగులలో శిక్షణ యిచ్చుటకు నిర్దేశింపబడింది.

ఎనిమిది తొమ్మిది, పదవ తరగతులలో చదువుతున్న ప్రతిభ గల చేనేత కార్మికుల పిల్లల ప్రతిభను బట్టి ఒక్కొక్కరికి రు. 200 చొప్పున 2,500 మంది విద్యార్థులకు స్కాలర్ షిప్పులు మంజూరు అయినాయి. చదువుకొని చేనేత వృత్తిపై జీవిస్తున్న విద్యావంతులైన నిరుద్యోగ చేనేత కార్మిక యువకులకు స్వయంఉపాధి పథకం చేనేత-అద్దకం. ప్రింటింగు పరికరాలు కొనుగోలు చేయుటకుగాను ఒక్కొక్కరికి రు. 3,500 చొప్పున 500 మందికి కేటాయించబడుతుంది.

ఒక్కొక్కరికి రు. 13 వేలు చొప్పున 50 మంది పేద చేనేత కార్మికులకు నూలు, అద్దకం లేక చేనేత వస్త్రాలు ప్రింటింగు యూనిట్లను ప్రారంభించుటకు రు. 6.50 లక్షలు కేటాయించారు.

పవరు మగ్గాలు అనగ ప్రణాళికా కాలంలో రు. 38.56 లక్షలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయం అందచేసి పున్నాయి. అనగ ప్రణాళికా కాలం పరిధి ఆంధ్రప్రదేశ్ జరీ ఉత్పత్తి సహకార సంఘానికి (నెల్లూరు) రు. 7.50 లక్షల మేరకు ఆర్థిక సహాయం చేయబడింది. దీనిని పునరుద్ధరింపచేసి జరీ ఉత్పత్తిని తిరిగి ప్రారంభించుటకుగాను ఏడవ ప్రణాళికా కాలానికి రు. 5 లక్షలు కేటాయించడమైనది. అనగ ప్రణాళికా కాలంలో 110.76 లక్షలు నెల్లూరు సహకార సూలు మిల్లుకు రు. 110.76 లక్షల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహాయం అందచేయబడింది.

పై సుదర్శనించిన వివిధ పథకాల ద్వారా చేనేత పరిశ్రమ అభివృద్ధి కొరకు రు. 369.25 లక్షలు 7వ పంచవర్ష ప్రణాళికలో ఖర్చు పెట్టుటకు నిశ్చయించబడింది.

—వెంకటగిరి రం.

విశాఖలో వైభవంగా రోటరాక్ట్ జిల్లా సభలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం ఫిబ్రవరి 3 : సాంఘిక, సాంస్కృతిక ఆధ్యాత్మిక విలువలని దేశంలో పెంపొందించేందుకు రోటరాక్ట్ క్లబ్ సభ్యులు తమ కార్యకలాపాలద్వారా కృషి చేస్తూ వుండాలని. రోటరాక్ట్ క్లబ్ డిస్ట్రిక్టు మహాసభలలో ముఖ్య అతిథిగా పాల్గొనుటకు కేంద్ర విద్యుత్ సెన్సార్ బోర్డు సభ్యుడు శ్రీ టి. సుబ్బారామిరెడ్డి ఉద్ఘాటించారు. "మహాసభలకి ఇనుప మిరిమిట్లు కొలిపేవిధంగా చేసిన ఏర్పాటు చూస్తూవుంటే, యువతరంలో నిరాశీకృతం అయినట్టు కన్పిస్తోంది. ప్రతిభ వెల్లడి అవుతోంది" అనకూడా శ్రీరెడ్డి ప్రశంసించారు.

రోటరాక్ట్ మహాసభలకి రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ శ్రీ జి కె మంగరాజు ప్రారంభోత్సవం చేశారు. డిస్ట్రిక్ట్ రోటరాక్ట్ రిప్రజెంటేటివ్ శ్రీ రమణులకి అధ్యక్షత వహించారు. రోటరాక్ట్ పశ్చాకం రోటరీ గవర్నర్ శ్రీ జి కె మంగరాజు, జాతీయ పశ్చాకం శ్రీ టి. సుబ్బారామిరెడ్డి ఆవిష్కరించారు శ్రీ ఎమ్ శ్రీనివాస్ ముఖ్యులని వేదికపైకి ఆహ్వానించారు. విశాఖ రోటరాక్ట్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. వి ప్రకాశ్ మొదటరోజు అధ్యక్షత వహించి తదనంతరం శ్రీ రమణపతికి సభాధ్యక్షత అప్పగించారు. కుమారి కె. వాణీరావు రోటరీ గవర్నర్ శ్రీ మంగరాజుని మహాసభకి పరిచయంచేయగా, కుమారి కె. పారిజాత, శ్రీ సుబ్బారామిరెడ్డిని పరిచయం చేశారు.

మహాసభని ఉద్దేశించి శ్రీ జి ఎస్. కె. ఆర్యా, శ్రీ జి. జయరావు శ్రీ వి. వి. సన్యాసిరావు ప్రసంగించారు. మహాసభల సందర్భంగా ప్రచురించిన సావనీర్‌ని శ్రీ ఆర్. టి. షా ఆవిష్కరించారు. వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన సందేశాలని శ్రీ కె. వి. సుబ్బారావు సభలో చదివారు. రోటరాక్ట్ కన్వీనర్ శ్రీ కె. కె వి టి. రామకృష్ణారావు స్వాగత వచనాలు పలికారు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన రోటరేక్ట్ క్లబ్ ప్రతినిధులు సభాధ్యక్షులకి చేనేత హారాలందించారు. శ్రీ సి. కుమార్ గుప్తా వందనసమర్పణగావించారు.

మహాసభకి రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి యువతీ యువకులు అనేకమంది హాజరయారు మహాసభలు రెండురోజులు జరిగాయి.

విశాఖలో వాణిజ్య పారిశ్రామిక ప్రదర్శన

ఇక్కడ వచ్చే ఫిబ్రవరి-మార్చి నెలలలో ఏర్పాటు చేయనున్న ఎనిమిదవ "వాణిజ్య పారిశ్రామిక ప్రదర్శన" ఏర్పాట్లు గురించి చర్చించడానికి కలక్టర్ శ్రీ ఎన్. వి. ప్రసాద్ అధ్యక్షతన ఒక సమావేశం ఏర్పాటు చేయబడింది. సమావేశంలో పట్టణంలోని వివిధ పారిశ్రామిక వేత్తలు, వాణిజ్యవేత్తలు, వివిధ ప్రభుత్వసంస్థల అధికారులు పాల్గొన్నారు. ప్రారంభించనిదిలగాయుటు మునిసిపల్ గ్రౌండ్సులో ఏర్పాటు చేయబడుతున్న ఈ ఎగ్జిబిషను ఈ సంవత్సరం మరొక స్థలంలోకి మార్చే ప్రతిపాదన సభలో చర్చించబడింది

పిఠాపురంలో ప్రదర్శనకి తగినంత రాబడి రాకపోవడానికి గల కారణాలు పరిశీలించవలసి ఉందని కలక్టర్ శ్రీ ప్రసాద్ అభిప్రాయపడ్డారు

పొగాకు కొనుగోలు కేంద్రం గిద్దలూర్లో ఏర్పాటు చేయాలి

గిద్దలూరు ఫిబ్రవరి 3 : పొగాకు విస్తీర్ణం అధికంగాల గిద్దలూరు తాలూకాలో పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయక పోవటంవల్ల గిద్దలూరులో జరిగిన పొగాకురైతుల సమావేశంలో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు గిద్దలూరు తాలూకాలో భారీ ఎత్తున పొగాకు సాగవుతున్నప్పటికి ఈ ప్రాంతంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకుండా ఇక్కడికి సుమారు 80 కి. మీ. దూరంలో వున్న పొదిలిలో రెండు కొనుగోలు కేంద్రాలు నెలకొల్పటంవల్ల సమావేశం తీవ్ర నిరసన తెలిపింది. తాలూకాలో నాలుగువేల ఎకరాల్లో పొగాకు సాగు చేస్తున్నారని రైతులు తెలిపారు.

రైతులు ఈ ప్రాంతం నుండి పండించిన పొగాకు పొదిలికి తీసుకెళ్ళాలంటే అధిక వ్యయప్రయాసలకు గురికావలసి వుంటుందని వారు తెలిపారు

నంద్యాల మొదలుకొని పొదిలి వరకు ఈ మధ్యలో ఎక్కడా పొగాకు కొనుగోలు కేంద్రాలు లేక పోవటం పరిశీలించవలసి నంద్యాల, కందుకూరు మార్కాపురం ప్రాంతం రైతులకు అందుబాటులో వుంటే విధంగా గిద్దలూరులో కొనుగోలు కేంద్రం నెలకొల్పాలని స్థానిక సమితి అధ్యక్షులు శ్రీ దప్పిలి రంగస్వామి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మాజీ మంత్రి శ్రీ పిడింల రంగారెడ్డి మాట్లాడుతూ పొదిలిలో వి రెండు కేంద్రాలలో ఒకదానిని గిద్దలూరుకు తరలించేట్లు శాసన వ్యవసాయ శాఖ మంత్రితో మాట్లాడతానని రైతులకు హామీనిచ్చారు. ఒక్కొక్క అర్బనికు 25 వేలనుండి 30 వేలవరకు పెట్టుబడులు అవుతున్నాయని పొగాకు నాటింది మొదలు క్యూరింగు పూర్తయ్యే వరకు అయ్యే ఖర్చులతో రైతులు సతమతమవుతుండగా తయారయిన పొగాకు అమ్ముకొనేందుకు దగ్గరలో కొనుగోలు కేంద్రం లేకపోవటంతో రైతులు అధిక వ్యయ భారాన్ని మోయవలసి వస్తోందని రంగస్వామి రెడ్డి పేర్కొన్నారు.

బరంపురం చిరంజీవి అభిమానులు

బరంపురం, ఫిబ్రవరి 3 : స్థానిక విద్యార్థులు "చిరంజీవి కల్చరల్ సమితి" స్థాపించబడుతున్నారు

అధ్యక్షులు ఎం. లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు ఎ ప్రసాదరావు. కార్యదర్శి బి సుధాకరరావు సం. కార్యదర్శి ఎ. పద్మేశ్వరరావు సలహాదారు కె. మన్మథరావు, కోశాధికారి డి. సుబ్రహ్మణ్యస్వామి ఎన్నికయ్యారు.

'విద్యార్థుల నైతిక విలువను పెంచుకొని ఐక్యతను పాటుపడాలి'

చెక్కరి, ఫిబ్రవరి 2 : జాతీయ సైనిక దళ విద్యార్థులు వివిధ సమాజ కార్యక్రమాలలో క్రమశిక్షణతో పాల్గొని వాటిని పూర్తి చేసి దేశ ప్రగతికి తోడ్పడుటయేగాక, నైతిక విలువలను పెంచుకొని తమ విద్యలో పాటు దేశ సమైక్యతకు తోడ్పడగలరని ఇక్కడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైనిక విద్యార్థుల సమావేశంలో విశాఖపట్నం గ్రూపు కమేండెంటు కెప్టెన్ కె. వేణుగోపాల్ అభిప్రాయపడ్డారు శ్రీకాకుళం ఆఫీసరు కమేండెంటు మేజరు వి. యం. నాయుడు గ్రూపు ఫ్రయినింగు, ఆఫీసరు మేజర్ కె. యస్. సిద్ధాలు కూడా ప్రసంగించారు.

చెక్కరి డిగ్రీ కళాశాల జాతీయసైనిక దళంచే సైనిక వందనం స్వీకరించారు. ఈ సమావేశానికి డిగ్రీ కళాశాల ఆఫీసరు లైట్నెంట్ రాధా ప్రసాద్, హైస్కూలుదారికల యస్. సి. సి. ఆఫీసరు ఉపాధ్యాయి తొలుత స్వాగతం పలికారు, కళాశాల ప్రిన్సిపల్ యం. వి. నరసింహమూర్తి సభ్యులను పరిచయం చేశారు. రాష్ట్రంలో ఈ కళాశాల జాతీయ సైనిక దళం అన్నివిధాలుంటే అతి సమర్థవంతమైనదని వారు అభిప్రాయపడ్డారు. (క)



రాయలసీమ జానపద సంగీత కళాకారుడు, ఆలిండియా రేడియో గాయకులు శ్రీ కె. మునియ్య; కడపజిల్లా వివిధతల సంఘం ఐదవ వేద అర్థమిలీట్స్ అధ్యక్షులు శ్రీ ఎం.సి. రేగుమాన్ కడప నాటక సంఘ సభ్యుడు కార్యదర్శి శ్రీ ఎస్. ఎలియాస్ రెడ్డి సత్కరిస్తున్న దృశ్యం

చిత్రసమీక్ష

ఖైదీ (హిందీ)

పద్మాలయా సంస్థ విజయానికి మారుపేరు. ఈసంస్థ నిర్మించిన ఎన్నో చిత్రాలు తెలుగుదేశంలో విజయవీరి మైగిలాయి ఇటీవల కాలంలో ఈ సంస్థ హిందీలో నిర్మించిన చిత్రాలన్నీ అఖండ విజయం సాధించాయి. చిత్ర నిర్మాణంలో తెలుగువారి పద్ధతిని సరిగా పాటించారు కృష్ణ సోదరులు. పద్మాలయా బ్యానరుపై దూసుకుపోతున్న మరో చిత్రం ఖైదీ. ఇదే పేరుతో చిరంజీవి హీరోగా తెలుగు చిత్రం బ్రహ్మాండ హిట్ అయింది. తెలుగు చిత్రాన్ని యథాతథంగా హిందీలో పునర్నిర్మించారు.

ఒక ఎస్టేటులో పెత్తందారు దౌర్జన్యాలకి తన కుటుంబం బలికాగా, బాబూ అనే యువకుడు తిరుగుబడతాడు. పెత్తందారు కూతురు ఆశతో ప్రేమించింది ఈ ప్రేమను ఒప్పని తండ్రి అమోఘిస్తాడా? కూతురు తన 'ఆశ' తీర్చుకోవడం ప్రేమికుడు ప్రేమతో వివాహం చేసుకుంటాడా? కథలో సన్నివేశాలు లేకున్నా చిత్రం చూస్తున్నంతసేపు బట్టి గుర్తుకొచ్చే ఎన్నో సన్నివేశాలు అనుభవంగా కనిపిస్తాయి.

హీరోగా చిరంజీవి అతి ప్రేయసిగా మాధవి బాగా నటించారు. నాస్తికుడుగా హీరో హరిరి. పెత్తందారుగా భాటియా, ఇతర ముఖ్యపాత్రలలో అగ్రాసి శ్రీకిషోర్ నటించారు పోలీసు అధికారిగా శ్రీ బ్రహ్మానందం అద్భుతంగా నటించారు.

దర్శకత్వం: ఎస్. ఎస్. రవిచంద్ర, సంగీతం: కల్యాణజీ, ఆనంద్‌జీ. ఆంధ్రలో కృష్ణ ఎంటర్ ప్రైజెస్ ద్వారా విడుదల.

— ఎం. ఎల్.

శ్రీరస్తు — శ్రీ త్రిపురసుందరీ వరశివాత్మ్యానమః

ఆంధ్రపత్రిక

నామసంవత్సరపూర్ణశాస్త్రియపంచాంగము

'దైవజ్ఞచింతామణి' శ్రీ పిడపర్తి చినకృష్ణమూర్తిశాస్త్రి,
'భాషాప్రవీణ' శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి సిద్ధాన్తి సోదరులచే గుణించబడినది

పూర్తి ఆఫ్‌సెట్ ముద్రణతో
త్వరలోనే వెలువడనున్నది.
ప్రతులకు స్థానిక ఆంధ్రపత్రిక ఏజెంటును సంప్రదించండి.
లేదా మా కార్యాలయానికి వ్రాయండి.
విడి ప్రతి వెల: రూ. 5-00

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ — 3

తూర్పుగోదావరి జిలా కలెక్టరుగారి కార్యాలయం

యల్. 5-974/84 తేది 30-12-84

ఆంధ్రప్రదేశ్ భూ సేకరణ చట్టము 22/76 చే నవరింపబడిన 1894 సంవత్సరపు భూ సేకరణ చట్టములో 6వ సెక్షన్ క్రింద జారీచేయబడిన ముసాయిదా డిక్లరేషన్.

ఆంధ్రప్రదేశ్ చట్టం 22/76 చే నవరింపబడిన భూ సేకరణచట్టములోని 6వ సెక్షన్ క్రింద తూర్పుగోదావరి జిల్లా కలెక్టరువారు ఎ 2-00 సెంట్లు విస్తీర్ణము గాని కొద్ది హెచ్చుతగ్గులలో గాని గల క్రింద పొందుపరచిన షెడ్యూలు దాఖలా భూమి సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ వారిచే పేదవారికి ఇండ్లస్థలములకు కేటాయించుటకుగాను ప్రజోపయోగము నిమిత్తము అవసరములు ఉన్నదని యిందుమూలముగా డిక్లేర్ చేయుచున్నాడు. అదే చట్టములోని 3. 7 సెక్షన్ల క్రింద కలెక్టరు విధులను నిర్వర్తించుటకు గాను పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగారు నియమింపబడినారు. అయనకు షెడ్యూలు దాఖలా భూమి సేకరించుటకుగాను ఉత్తర్వులు ఈయడమైనది.

చట్టములోని 17వ సెక్షన్‌లోని (1). (2) ఉప సెక్షన్‌ల క్రింద తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు, కాకినాడ వారు చట్టములోని 9(1) సెక్షన్‌లో ఉదహరించిన నోటీసు ప్రచురణ జరిగిన తేదినుండి 15 రోజులు కాలపరిమితి ముగిసిన వెంటనే సదరు భూమి స్వాధీనము చేసికొనబడునని నిర్దేశించుచున్నాడు. సదరు భూమియొక్క పటము పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు వారి కార్యాలయములో ఉన్నది. దానిని కార్యాలయము పనిచేయు వేళలలో తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : తూర్పు గోదావరి జిల్లా
తాలూకా : ప్రత్తిపాడు
గ్రామము : రాజానగరపురం

సర్వే నంబరు.	భూమి యొక్క వివరణ	ఆక్రమణదారుడు లేక భూమియొక్క యజమాని పేరు.	తీసుకొనుచున్న విస్తీర్ణం ఎ. సెం.
54/2	జి. మెరక	కిల్లాడ అప్పలకొండ	2-00
		మొత్తం	2—00

(సం) డి. వి. యల్. యన్. మూర్తి,
కలెక్టరు.
తూర్పుగోదావరి జిల్లా.

తూర్పుగోదావరి జిల్లా కలక్టరుగారి కార్యాలయం

యల్-5-973/84 తేది 22-12-84

ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22 / 76 చే నవరింపబడిన 1894 సంవత్సరపు భూసేకరణ చట్టములో 6వ సెక్షన్‌క్రింద జారీచేయబడిన ముసాయిదా డిక్లరేషన్.

ఆంధ్రప్రదేశ్ చట్టము 22 / 76 చే నవరింపబడిన భూసేకరణ చట్టములోని 6 వ సెక్షన్ క్రింద తూర్పుగోదావరి జిల్లా కలక్టరు వారు ఎ5-00 విస్తీర్ణముగాని కొద్ది హెచ్చు తగ్గులలో గాని గల క్రింద పొందుపరచిన షెడ్యూలు దాఖలా భూమి సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారిచే పేదవారికి ఇండ్లస్థలములకు కేటాయించుటకు గాను ప్రజోపయోగము నిమిత్తము అవసరమని యిందుమూలముగా డిక్లేరు చేయుచున్నారు. అదే చట్టములోని 3. 7 సెక్షన్‌లక్రింద కలక్టరు విధులను నిర్వర్తించుటకు గాను పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగారు నియమింపబడినారు అయనకు షెడ్యూలు దాఖలా భూమి సేకరించుటకుగాను ఉత్తర్వులు ఈయడమైనది.

చట్టములోని 17వ సెక్షనులోని (1). (2) ఉప సెక్షనుల క్రింద తూర్పుగోదావరిజిల్లా కలెక్టరు, కాకినాడ వారు చట్టంలోని 9 (1) సెక్షనులో ఉదహరించిన నోటీసు ప్రచురణ జరిగిన తేదీ నుండి 15 రోజులు కాలపరిమితి ముగిసిన వెంటనే సదరు భూమిని స్వాధీనము చేసుకోబడునని నిర్దేశించుచున్నారు. సదరు భూమి యొక్క పటము పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు వారి కార్యాలయములో ఉన్నది. దానిని కార్యాలయము పనిచేయు వేళలలో తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : తూర్పు గోదావరి.
తాలూకా : ప్రత్తిపాడు
గ్రామం : బవుడువాక.

సర్వే నెంబరు	భూమియొక్క వివరణ	భూమియొక్క యజమాని లేక ఆక్రమణదారునిపేరు	తీసుకొనుచున్న విస్తీర్ణం ఎ. — సెం.
52/2	జి. మెరక	పర్వత నరసింహరావు తండ్రి ప్రకాశరావు	3-12
73/1	జి. మెరక	పర్వత ప్రభావతి భర్త నరసింహారావు	1-88
		మొత్తం	5-00

(సం.) డి. వి. యల్. యన్. మూర్తి,
కలెక్టరు.
తూర్పుగోదావరి జిల్లా.

తూర్పు గోదావరిజిలా కలెక్టరుగారి కార్యాలయం

యల్. 5-952/84 తేది 21-12-84

ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76 చే నవరింపబడిన 1894 సంవత్సరపు భూ సేకరణ చట్టములో 6వ సెక్షన్ క్రింద జారీ చేయబడిన ముసాయిదా డిక్లరేషన్.

ఆంధ్రప్రదేశ్ చట్టము 22/76 చే నవరింపబడిన భూసేకరణ చట్టములోని 6వ సెక్షన్ క్రింద తూర్పు గోదావరి జిల్లా కలెక్టరువారు ఎ. 3-47 సెంట్లు విస్తీర్ణము గాని కొద్ది హెచ్చుతగ్గులతో గాని గల క్రింద పొందుపరచిన షెడ్యూలు దాఖలా భూమి సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటువారిచే పేదవారికి ఇండ్లస్థలములకు కేటాయించుటకు గాని ప్రజోపయోగము నిమిత్తము అవసరమని ఉన్నదని యిందుమూలముగా డిక్లేరు చేయుచున్నారు అదే చట్టములోని 3. 7 సెక్షన్‌ల క్రింద కలెక్టరు విధులను నిర్వర్తించుటకు గాను పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగారు నియమింపబడినారు. అయనకు షెడ్యూలు దాఖలా భూమి సేకరించుటకుగాను ఉత్తర్వులు ఈయడమైనది.

చట్టములోని 17వ సెక్షన్‌లోని (1). (2) ఉపసెక్షన్‌ల క్రింద తూర్పు గోదావరిజిల్లా కలెక్టరు, కాకినాడ వారు చట్టంలోని 9 (1) సెక్షనులో ఉదహరించిన నోటీసు ప్రచురణ జరిగిన తేదీ నుండి 15 రోజులు కాలపరిమితి ముగిసిన వెంటనే సదరు భూమిని స్వాధీనము చేసుకోబడునని నిర్దేశించుచున్నారు. సదరు భూమి యొక్క పటము పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు వారి కార్యాలయములో ఉన్నది. దానిని కార్యాలయము పనిచేయు వేళలలో తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : తూర్పు గోదావరి.
తాలూకా : ప్రత్తిపాడు
గ్రామం : బవుడువాక.

సర్వే నెంబరు	భూమియొక్క వివరణ	భూమియొక్క యజమాని లేక ఆక్రమణదారునిపేరు	తీసుకొనుచున్న విస్తీర్ణం ఎ. సెం.
19/3	జి. మెరక	యస్. వెంకటపతి మరియు ఇతరులు	3—47
		మొత్తం	3—47

(సం) డి. వి. యల్. యన్. మూర్తి,
కలెక్టరు
తూర్పు గోదావరి జిల్లా.

ఇటీవల విజయనగరం జిల్లాలోని వియంపేటలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం క్రింద నిర్మింపబడిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలభవనమునకు దేవాదాయ శాఖ మంత్రి ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

సభలను భగ్నం చేస్తే ప్రతీకారం: నాదెండ్ల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 3: తనఎన్నికల ప్రచార సభలను భగ్నం చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు కొనసాగిస్తే ప్రతీకార చర్యలు తీసుకోకుండా తమకార్యకర్తలను అదుపులో ఉంచి ప్రజాస్వామ్య తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ నాదెండ్ల భాస్కరరావు హెచ్చరించాడు.

ఇందువల్ల జరగబోయే పరిణామాలకు అయనే బాధ్యత వహించవలసి వుంటుందని విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ భాస్కరరావు అన్నారు.

నిన్న యాదగిరి గుట్టలో తమ సభను కిరాయి గూండాలను పిలిపించి భగ్నం చేశారని. ఇందుకు స్థానిక మంత్రి శ్రీ నరసింహులు కారకులని అయన ఆరోపించాడు.

యాదగిరిగుట్టలో మాదిరిగా తన సభలను ప్రతిచోట భగ్నం చేయాలని శ్రీరామారావు సంకల్పించినట్లు కనపడుతున్నదనిఅన్నారు.

తన సభలను భగ్నం చేయడంలో శ్రీరామారావుకు ఆసక్తి లేకపోతే అడ్డుకోకూడదని తన పార్టీ కార్యకర్తలకు అయన ఎందుకు చెప్పకూడదని శ్రీ భాస్కరరావు అన్నారు.

అయితే శ్రీ రామారావులాగా హింసా కాండకు తలపడమని తమ కార్యకర్తలను తాను కోరనని అయన చెప్పారు.

శ్రీ రామారావు కంటె ముందు అనేక సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెసు పార్టీ రాజకీయ ప్రత్యర్థులపై ఎవరూ ఇటువంటి దాడులు చేయలేదని అయన అన్నాడు.

ఎన్నికల ఒప్పందం కుదుర్చుకునే విషయంలో పబ్లిక్ పార్టీకి తన పార్టీకి మధ్య చర్చలు జరుగుతున్నాయని అయన చెప్పాడు

సీట్ల సర్దుబాటుకు సంబంధించి ఇతర పార్టీలతో తాము చర్చలు జరపడంలేదని అయన చెప్పారు.

ఎంతో చరిత్ర వుండి పేదల కోసం పని చేస్తామని చెప్పుకునే కమ్యూనిస్టు పార్టీలు అధికారమే ప్రధానంగా రామారావు వంటి బూర్జువా పెంట పదుగులు పెడుతున్నాయని అయన విమర్శించాడు.

సి. పి. ఐ. శ్రీ రామారావు వెంట ప్రాకులాడుతున్నదని విరసన ప్రకటించి చింతలపూడిలో నడుగుడు సి. పి. ఐ. కార్యకర్తలు తమపార్టీ టిక్కెట్లకోసం దరఖాస్తు చేశారని అయన చెప్పాడు.

హైదరాబాద్‌లో 8న ప్రపంచ హాస్య పోటీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 3: ప్రపంచ హాస్య పోటీలకు ఈ నెల 8న ఇక్కడ లోక్‌సభ స్పీకరు శ్రీ బలరామ్ జక్కర్ ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ పోటీలకు అమెరికా, ఆస్ట్రేలియా, చైనా, వర్సిటీ జర్మనీ, ఈజిప్టు పాకిస్తాన్ స్పెయిన్, హంగారీ, ఇంగ్లాండ్‌లలో నుండి 12 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారు.

ఎతురోక్తులతో, అభినయంతో ఒకరితో మరొకరు పోటీ పడతారు.

ఇటువంటి సదస్సు ఏర్పాటు కావడం ఇదే ప్రథమం.

ఆర్థిక సహకారంపై భారత్, రష్యా చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: భారత్‌లో వివిధ రకాల ఎగుమతులను నిర్మించడంలోను, అదనపరం చేయడంలోను ఆర్థిక సహకారం పెంపొందించుకోవడంపై భారత్, సోవియట్ యూనియన్‌లమధ్య చర్చలు జరుగుతున్నాయి.

కహల్‌గాన్‌లో పెద్ద విద్యుచ్ఛక్తి స్టేషన్‌నిర్మాణానికి, బర్నపూర్ ఉక్కు ఫ్యాక్టరీ అధునీకరణకు అంధ్రప్రదేశ్‌లో బాక్సైట్, అల్యూమినియం ఎగుమతి అభివృద్ధి ఎపకానికి, రష్యా సహాయం మంజూరు అయిందని ఇక్కడి సోవియట్ రాయబార కార్యాలయం తెలియజేసింది.

'సోవియట్ ల్యాండ్' పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సోవియట్ రాయబార కార్యాలయంలో ఆర్థిక విభాగం అధికారి శ్రీ ఎన్. రోడినోవ్ మాట్లాడుతూ 97 బడుగుదేశాలలో 4704 పారిశ్రామిక పథకాలకు రష్యా ఇంతవరకు సహాయం అందజేసిందని ప్రభుత్వ రంగం ఒక్కటిగా ప్రభుత్వరంగం రోస్కుపిందని చెప్పారు.

భిలాయ్ ఉక్కు కర్మాగారం గురించి శ్రీ రోడినోవ్ మాట్లాడుతూ. ఉక్కురంగంలో ఇదే కీలకమైనదిగా వుంటుని అన్నారు

ఎనిమిది సింహం కూనలు

జైపూర్, ఫిబ్రవరి 3: నరికిగా వన్యప్రాణ సంరక్షణ ప్రాంతంలో మూడు ఆడ సింహాలు 8 పిల్లలను పెట్టినట్లు ప్రాజెక్టు డైరెక్టరు శ్రీ కె. ఎల్. నైని పేర్కొన్నాడు

ఒక ఆడసింహం మూడు పిల్లలను పెట్టగా మరొకటి నాలుగు పిల్లలను పెట్టిందట. ఇంకొకటి ఒక్క పిల్లను మాత్రమే పెట్టిందట.

ఈ ప్రాజెక్టు ప్రాంతంలో 1984 ఏప్రిల్ నాటికి మొత్తం 26 సింహాలు ఉన్నట్లు లెక్కఉంది.

గాంధీజీపై రష్యన్ గ్రంథం

మాస్కో, ఫిబ్రవరి 3: (ఎ పి. ఎన్.) మాస్కో అంతర్జాతీయ సంబంధాల ప్రచురణ సంస్థ "మహాత్మాగాంధీ" అనే పుస్తకాన్ని ప్రచురించింది. సోవియట్ దౌత్యవేత్త చరిత్రకారుడు అలెగ్జాండర్ గొరెవ్ ఈ పుస్తక రచయిత. అయన సోవియట్ ప్రభుత్వ బహుమతి పొందినవాడు. అయన లోగడ వి. ఎం. జమ్యాతిన్‌తో సహగ్రంథకర్తృత్వం నెరపి రచించిన "జవహర్‌లాల్ నెహ్రూ" అన అధ్యయన గ్రంథాన్ని సోవియట్ యూనియన్‌లో "ప్రముఖుల జీవిత చరిత్రలు" అన్న ప్రచురణల సిరీస్‌లో భాగంగా ప్రచురించాడు.

ఈ పుస్తకానికి సోవియట్ యూనియన్‌లో ఒక ముఖ్య స్థానం లభిస్తుందనడంలో సందేహం లేదని యీ పుస్తకంపై వ్యాఖ్యానిస్తూ ప్రముఖ భారతీయ వ్యవహారాల నిపుణులు డా. అలెగ్జిలిత్మన్ పేర్కొన్నాడు.

మహాత్మాగాంధీ మహత్తర దేశభక్తుడు, ప్రజాతంత్రవాది, మానవతావాది. వలస పాలనకు జాతి వివక్షతకు వ్యతిరేకంగా పట్టువిడువని పోరాటం సాగించిన యోధుడు, పారిశ్రామిక, సైనికవాదాన్ని యుద్ధాన్ని ఖండించి, సార్వజనీన నిరాయుధీకరణకు, అణ్వస్త్రాల నిషేధానికి, దేశాలమధ్య అంతర్జాతీయ సహకారానికి విజ్ఞప్తి చేసిన మహనీయుడు, ఈ గుణాలన్నిటివల్ల భారతీయులు మాత్రమేగాక, ప్రగతిశీల మానవాళి అంతా ఆయనను ఎంతో గౌరవించింది. అని రచయిత తన పుస్తకంలో పేర్కొన్నాడు.

పలుకుబడి తగ్గని ట్రేడ్‌యూనియన్లు

జెనీవా, ఫిబ్రవరి 3: ట్రేడ్ యూనియన్ సభ్యత్వం చాలదేశాలలో స్తంభించి పోతున్నది. కొన్నిదేశాలలో తగ్గుముఖం పట్టున్నది. అయినా ట్రేడ్ యూనియన్ల పలుకుబడి గట్టిగానే ఉంది అని అంతర్జాతీయ కార్మికసంస్థ సమాచారం తెలియజేస్తున్నది.

సభ్యత్వం ఎదుగు బొదుగు లేకుండా పోవడంవల్ల, కొన్ని సందర్భాలలో తగ్గుముఖం పట్టడంవల్ల ట్రేడ్ యూనియన్‌లు సంప్రదింపులు జరిపి ప్రయోజనం పొందే స్థితి కొంత తగ్గి ఉండవచ్చు.

అయినా మొత్తం మీద శాతంలో చూచినప్పుడు ట్రేడు యూనియన్ సభ్యులు ఎక్కువ పలుకుబడినే చూపగలుగుతున్నారు.

యూనియన్ సభ్యత్వం పోవరిస్టు దేశాలలో దాదాపు నూరు శాతంగా ఉండగా వర్ధమాన దేశాలు కొన్నింటిలో ఇది పది శాతం కంటే తక్కువగా ఉంది.

పాశ్చాత్య దేశాలలో గ్రామీణులకు యూనియన్ సభ్యత్వానికి మధ్య విట్టక్తి కెడా. గ్రీసు జపాన్. నెదర్లాండ్సు, స్విట్జర్లాండు దేశాలలో 30-40 శాతం మధ్య ఉంటగా, పోర్చుగల్, స్పెయిన్ దేశాలలో 15-30 శాతం మధ్య ఉంది.

అమెరికాలో అది 22 శాతం వద్ద ఎదుగుబొదుగు లేకుండా స్థంభించింది నార్వే డెన్మార్క్‌లలో ట్రేడ్ యూనియన్ సభ్యత్వం పెరుగుతున్నది

సభ్యత్వం పలుకడగా ఉన్న తగ్గిపోతున్న ఆర్థిక విధానాల రూపొందించడంలో యూనియనులు కీలకమైన పాత్ర నిర్వహిస్తున్నాయి.

వైద్యం – విద్య- వంటి రంగాలలో సభ్యులకు సరాసరి తోడ్పడుతున్నాయి.

బి.జె.పి. అభ్యర్థన తిరస్కృతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: మార్చి 7 వ తేదీన హోలీ పండుగ దృష్ట్యా మార్చి 8వ తేదీనాటికి శాసనసభ ఎన్నికలు జరుపుడాన్ని పూర్తి చేయాలన్న భారతీయ జనతా పార్టీ అభ్యర్థనను ఎన్నికల సంఘం త్రోసిపుచ్చింది.

ఓటరుల జాబితా సవరణ కారణంగా ఎన్నికలు నిర్ణీత కార్యక్రమం కంటె ముందు సాగింపలేమని ఎన్నికల సంఘం వర్గాల వారు పేర్కొన్నారు

ఎన్నికల జాబితా సవరణ అన్నది ప్రతి సంవత్సరం జరిగే కార్యక్రమమే అయినా, లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పెక్కు వ్యాయాలు అయాయి. కొన్ని రాష్ట్రాలలనుకున్నదానికంటె ముందుగానే పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్న మిగతావాడు అయాడుగా లేదు.

హోలీకి ముందుగానే ఎన్నికల కార్యక్రమం పూర్తి అవుతుందని ఆ వర్గాలవారు పేర్కొన్నారు. బి జె పి మరికొన్ని రాజకీయ పార్టీల వారు హోలీ కారణంగా ఎన్నికల కార్యక్రమానికి అయిదు అడ రోజులు అంతరాయం కలుగుతుందన్నారు.

శ్రీలంక తమిళులకు తోడ్పడండి : ఈల వేంకట్

నాగపూర్, ఫిబ్రవరి 3: సింహళీయులు, శ్రీలంక ప్రభుత్వం సాగిస్తున్న అత్యాచారాలను అడ్డుకోవడానికి శ్రీలంకలోని తమిళులకు తోడ్పడవలసిందిగా అగ్నేయాసియాదేశాల ప్రభుత్వాలను ప్రజలను తమిళ ఈలం విమోచన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ యం. కె. ఈలవేంకట్ విజ్ఞప్తి చేశారు.

గత రెండు సంవత్సరాలలోను అయిదు వేల తమిళులు హత్య కావింపబడినారని, చాలమంది చాలవాడు రడగండ్ల పాలయ్యారని శ్రీ ఈలవేంకట్ పత్రికా విలేఖరులకు చెప్పారు.

శ్రీలంక ప్రభుత్వానికి కొన్ని అగ్ర రాజ్యాలు తమిళులను అయిటికి గెంటి వేయడంలో తోడ్పడుతున్నాయన్నారు. దీనిని ఇప్పుడు అరికట్టకపోతే అగ్నేయాసియా దేశాలన్నింటికి తీవ్రమైన సమస్యను సృష్టించగలదన్నారు. తమిళులకు రాజకీయ హక్కులు మంజూరు చేయాలని అయన కోరారు.

ఎస్.టి.సి. ద్వారా వాణిజ్యం పెరుగుదల

బెంగుళూరు, ఫిబ్రవరి 3: 1984-85 సంవత్సరంలో ఇంతవరకు ఎస్ టి సి. (ప్రభుత్వ వాణిజ్య సంస్థ) రు. 2000 కోట్ల మేరకు వ్యాపారం చేసింది. 1983-84 సంవత్సరంలో రు. 2 200 కోట్లమేరకు మాత్రమే చేయగలిగిందని చైర్మన్ శ్రీ పి.సి. లూదర్ తెలియజేశారు.

ఎగుమతులు 1983-84లో రు 800కోట్ల మేరకు ఉండగా 1984-85లో అది 104 కోట్ల మేరకు తగ్గాయి. పంచదార- మొలాసిస్ వంటి వాటి ఎగుమతులు తగ్గడంవల్ల మొత్తంమీద ఈ తగ్గుదల గోచరించింది

గోప్యంగా సాగుతున్న అస్సాం సంప్రదింపులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: అస్సాంలో దాదాపుగా విదేశీయుల సమస్యపై పరిష్కారం కనుగొనటానికి కేంద్రం ఉద్యమ నాయకులలో సంప్రదింపులను పునరుద్ధరించే విషయాన్ని రహస్యంగా ఉంచడం కొనసాగుతోంది.

జనవరి 28న అఖిల అస్సాం విద్యార్థి యూనియన్, (ఎ. ఎ ఎస్. యు.) అఖిల అస్సాం గణసంగ్రామ పరిషత్ (ఎ ఎ.జి. ఎస్ పి.) లకు చెందిన నలుగురితో కూడిన ప్రతినిధివర్గం ఇక్కడకు వచ్చి బుధవారం డిప్యూటీ చీఫ్ ఎన్నికల కమిషనరును కలుసుకున్నారు. వారు ఉండే స్థలం. వెల్లడించేట్లు రహస్యంగా ఉంచారు.

కేంద్ర ప్రభుత్వ అధికారులు సంధానకర్తల గూర్చి పెదవి విప్పలేదు.

ఇప్పటికి 5 నెలల నుండి ఎటూ తేలకుండా ఉన్న, విదేశీయుల సమస్యపై గల వేదాలిప్రాయాలను పరిశీలించటానికి మంత్రివర్గ కార్యదర్శి శ్రీ కృష్ణస్వామి రావ్‌సాహెబ్ ఉద్యమనాయకులతో సంప్రదిస్తున్నారు.

1961 నుండి 1971 వరకు అస్సాంలో ప్రవేశించిన విదేశీయులస్థితిపై కేంద్రానికి ఉద్యమ నాయకులకు మధ్య సంప్రదింపులు స్థంభించిన దరిమిలా శ్రీ రావ్‌సాహెబ్ వారితో చాలా ఇష్టాగోష్టి సమావేశాలు జరిపాడు.

1961 ముందు 1971 తరువాత ప్రవేశించిన విదేశీయులను సందర్శించినంత వరకూ ఇంతకుముందు జరిగిన సంప్రదింపుల్లో ఒక అంగీకారానికి రావటం జరిగింది. 1961 ముందు ప్రవేశించినవారికి పౌరహక్కులు కల్పించటానికి అంగీకారం కుదిరింది. 1971 తరువాత ప్రవేశించినవారిని గుర్తించి తొలగించటానికి అంగీకరించారు.

ఎ.ఎ.ఎస్ యు అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు ప్రఫుల్ల మహంతా, భృగు కుమార్ ఫుకాన్. ఎ. ఎ. జి. యస్. పి ప్రతినిధులుగా శ్రీయుతులు చిరాగ్ శర్మ, బోధిన్‌కుమార్ గొగోయిలు ఉద్యమ నాయకులుగా ప్రస్తుత సంప్రదింపుల్లో పాల్గొంటున్నారు.

విజయవాడ (తూర్పు) లయన్స్ లేడీస్ క్లబ్ వారు ఏర్పాటుచేసిన పుష్ప ప్రదర్శనలో మూడు బహుమతుల గ్రహీత శ్రీమతి కొడాలి సేవమాలదగ్గర్కి రోలింగ్ కప్పు బహూకరిస్తున్న శ్రీమతి అడుబా వ్యాస్

తూర్పుగోదావరి జిల్లా కలెక్టరుగారి కార్యాలయం

యల్-5/1248/84 తేది 30 12 84

ఆంధ్రప్రదేశ్ భూ సేకరణ చట్టము 22/76 చే నవరింపబడిన 1894 సంవత్సరపు భూ సేకరణ చట్టములో 6వ సెక్షన్ క్రింద జారీ చేయబడిన ముసాయిదా డిక్లరేషన్.

ఆంధ్రప్రదేశ్ చట్టము 22/76 చే నవరింపబడిన భూసేకరణ చట్టములోని 6వ సెక్షన్ క్రింద తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు వారు ఎ. 6-91 విస్తీర్ణముగాని కొద్ది హెచ్చు తగ్గులలోగాని గల క్రింద పొందుపరచిన షెడ్యూలు దాఖలా భూమి సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారిచే పేదవారికి ఇండ్ల స్థలములకు కేటాయించుటకు గాన ప్రజోపయోగము నిమిత్తము అవసరమలు ఉన్నదని యిందుమూలముగా డిక్లేరు చేయుచున్నారు. అదే చట్టములోని 3. 7 సెక్షన్‌ల క్రింద కలెక్టరు విధులను నిర్వర్తించుటకు గాను పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగారు నియమింపబడినారు. అయనకు షెడ్యూలు దాఖలా భూమి సేకరించుటకుగాను, ఉత్తర్వులు ఈయడమైనది.

చట్టములోని 17వ సెక్షన్‌లోని (1). (2) ఉప సెక్షన్‌ల క్రింద తూర్పుగోదావరి జిల్లా కలెక్టరు, కాకినాడ వారు చట్టములోని 9 (1) సెక్షన్‌లో ఉదహరించిన నోటీసు ప్రచురణ జరిగిన తేదీ నుండి 15 రోజులు కాలపరిమితి ముగిసిన వెంటనే సదరు భూమి స్వాధీనము చేసికొనబడునని నిర్దేశించుచున్నారు. సదరు భూమియొక్క పటము పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు వారి కార్యాలయములో ఉన్నది. దానిని కార్యాలయము పనిచేయు వేళలలో తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : తూర్పుగోదావరి జిల్లా
తాలూకా : ప్రత్తిపాడు
గ్రామము : ఎలూరు

సర్వే నంబరు	భూమియొక్క వివరణ	ఆక్రమణదారుడు లేక భూమియొక్క యజమాని పేరు	తీసుకొనుచున్న విస్తీర్ణం సుమారు ఎ.సెం.
229/4	జి-పల్లం	నేతి కామేశ్వరరావు, వీరభద్రరావు మరియు గ్రంధి రమణమ్మ	4-00

(సం) డి. వి యల్. యన్. మూర్తి,
కలెక్టరు.
తూర్పుగోదావరి జిల్లా.

తూర్పుగోదావరి జిలా కలెక్టరుగారి కార్యాలయం

యల్. 56/85 తేదీ 15—1—85

1923 సంవత్సరపు 38 వ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76 మరియు 68/84 లచే నవరింపబడిన 1894 సంవత్సరపు 1 చట్టములో సెక్షన్ 4 క్రింద జారీ చేయబడిన ముసాయిదా ప్రకటన.

తూర్పు గోదావరిజిల్లా ప్రత్తిపాడు తాలుకా ఏలూరు గ్రామములో ఉన్న క్రింది షెడ్యూలు దాఖలా భూమి పేదవారికి ఇండ్ల స్థలములకై కేటాయించుటకు ప్రజోపయోగము నిమిత్తము అవసరమయిఉన్నదని తూర్పుగోదావరి జిల్లా కలెక్టరుగారు భావించుచున్నందున 1923 సంవత్సరపు 38 వ చట్టము, మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22 / 76 లచే నవరణ చేయబడిన 1894 సంవత్సరపు 1వ చట్టములో 4వ. సెక్షన్‌యొక్క నిబంధనలను అనుసరించి దీనికి సంబంధించిన యావన్మందికి నోటీసు జారీ చేయడమైనది. తూర్పుగోదావరిజిల్లా కలెక్టరుగారు ఇందుమూలముగా కాకినాడ రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు వారిని, వారి సిబ్బందిని. వారి పనివారిని చట్టములోని సెక్షన్ 4(2) నిబంధనక్రింద సంక్రమించిన అధికారములను నిర్వర్తించుటకై అధికారమిచ్చుచున్నారు

చట్టములోని 17 వ సెక్షన్‌లో 4వ ఉపసెక్షన్ క్రింద ఇది చాలా జరూరు విషయమైన దృష్ట్యా చట్టములోని సెక్షన్ 5-ఎ. నిబంధనలు దీనికి వర్తించవని తూర్పుగోదావరిజిల్లా కలెక్టరుగారు నిర్దేశించుచున్నారు.

షెడ్యూలు

జిల్లా : తూర్పుగోదావరి జిల్లా
తాలూకా : ప్రత్తిపాడు
గ్రామము : ఎలూరు

సర్వే నంబరు	భూమియొక్క వివరణ	ఆక్రమణదారుడు లేక భూమియొక్క యజమాని పేరు	తీసుకొనుచున్న విస్తీర్ణం సుమారు ఎ.సెం.
229/4	జి-పల్లం	నేతి కామేశ్వరరావు, వీరభద్రరావు మరియు గ్రంధి రమణమ్మ	4-00

(సం) డి. వి యల్. యన్. మూర్తి,
కలెక్టరు.
తూర్పుగోదావరి జిల్లా.

తూర్పుగోదావరి జిల్లా కలెకరుగారి కార్యాలయము

యల్5 951/84 తేది 30-12 84

ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76 చే నవరింపబడిన 1894 సంవత్సరపు భూసేకరణ చట్టములో 6వ సెక్షన్ క్రింద జారీ చేయబడిన ముసాయిదా డిక్లరేషన్

ఆంధ్రప్రదేశ్ చట్టము 22/76 చే నవరింపబడిన భూసేకరణ చట్టములోని 6వ సెక్షన్ క్రింద తూర్పుగోదావరి జిల్లా కలెక్టరువారు ఎ.2-93 విస్తీర్ణముగాని కొద్ది హెచ్చు తగ్గులలోగాని గల క్రింద పొందుపరచిన షెడ్యూలు దాఖలా భూమి సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారిచే పేదవారికి ఇండ్ల స్థలములకు కేటాయించుటకుగాను ప్రజోపయోగము నిమిత్తము అవసరమయి ఉన్నదని యిందుమూలముగా డిక్లేరు చేయుచున్నారు. అదే చట్టములోని 3. 7 సెక్షన్‌ల క్రింద కలెక్టరు విధులను నిర్వర్తించుటకు గాను పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగారు నియమింపబడినారు. అయనకు షెడ్యూలు దాఖలా భూమి సేకరించుటకుగాను, ఉత్తర్వులు ఈయడమైనది.

చట్టములోని 17వ సెక్షన్‌లోని (1) (2) ఉపసెక్షన్‌ల క్రింద తూర్పుగోదావరి జిల్లా కలెక్టరు కాకినాడ వారు చట్టములోని 9 (1) సెక్షన్‌లో ఉదహరించిన నోటీసు ప్రచురణ జరిగిన తేదీ నుండి 15 రోజులు కాలపరిమితి ముగిసిన వెంటనే సదరు భూమి స్వాధీనము చేసికొనబడునని నిర్దేశించుచున్నారు. సదరు భూమియొక్క పటము పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు వారి కార్యాలయములో ఉన్నది దానిని కార్యాలయము పనిచేయు వేళలలో తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : తూర్పుగోదావరి
తాలూకా : ప్రత్తిపాడు.
గ్రామము రామకృష్ణాపురం.

సర్వే నంబరు	భూమి యొక్క వివరణ	భూమి యొక్క యజమాని లేక ఆక్రమణదారుని పేరు	తీసుకొనుచున్న విస్తీర్ణము ఎ. సెం.
110/యఫ్1	జి.మెరక	గంటమల్ల తమ్మయ్య	2-93
		మొత్తం	2-93

(సం.) డి. వి. యల్. యన్. మూర్తి,
కలెక్టరు
తూర్పు గోదావరి జిల్లా.

శ్రీలంకలో సింహళీయుల అపహరణలు

కొలంబో, ఫిబ్రవరి 3. ఉత్తర శ్రీలంకలో తమిళ గెరిల్లాలు, సింహళీయులను అపహరించుకుపోవడం ఎక్కువైంది. మన్నార్ జిల్లాలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులను ఎత్తుకుపోయారు.

జనవరి 31వ తేదీన ముల్లైతివులో సింహళ కుటుంబానికి చెందిన తండ్రిని, అయన కుమారుడిని తమిళ గెరిల్లాలు అపహరించుకుపోయారు. ఈ సంఘటనల వెనుకగల ఉద్దేశ్యమేమిటో తెలియడంలేదు. గత నెలలో ఊప్నాలో ఇద్దరు సింహళ పోలీసు ఇన్‌స్పెక్టర్లను అపహరించుకుపోయారు. తూర్పు శ్రీలంకలో వారం రోజుల క్రితం ఒక సింహళ పోలీసును ఎత్తుకుపోయారు.

క్రీడారంగం:

చింతలపూడి జూనియర్ కళాశాలకు ఛాంపియన్‌షిప్

చింతలపూడి ఫిబ్రవరి 3: పశ్చిమ గోదావరి జిల్లా జూనియర్ కళాశాల బాలికల అంతర్ పోటీలు జనవరి 28 29 30 తేదీలలో చింతలపూడి జూనియర్ కళాశాల ఆవరణలో జరిగాయి.

జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ బి. ఎ. రాయుడు క్రీడలను ప్రారంభోత్సవం చేశారు. స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ మహ్మద్ మక్సూద్ అలీ జెండా వందనం స్వీకరించారు.

ఈపోటీలలో వాలీబాల్ అటలో విన్నర్సుగా జంగారెడ్డిగూడెం కళాశాల, రన్నర్సుగా చింతలపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాల, వాలీబాల్ విన్నర్సుగా జంగారెడ్డిగూడెం కళాశాల రన్నర్సుగా చింతలపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాల. బాల్ బ్యాడ్‌మింటన్ విన్నర్సుగా చింతలపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాల, రన్నర్సుగా జంగారెడ్డిగూడెం కళాశాల. కబడ్డీ విన్నర్సుగా చింతలపూడి ప్రభుత్వజూ కళాశాల, విన్నర్సుగా పెదపాడు ప్రభుత్వ జూ. కళాశాల రింగుటెన్నిస్, విన్నర్సుగా చింతలపూడి ప్రభుత్వజూ కళాశాల రన్నర్సుగా పెదపాడు ప్రభుత్వ జూ. కళాశాల కో. కో. విన్నర్సుగా చింతలపూడి ప్రభుత్వ జూ. కళాశాల రన్నర్సుకు వీరవాసరం కళాశాల చదరంగం విన్నర్సుగా జంగారెడ్డిగూడెం కళాశాల, రన్నర్సుగా నారాయణపురం కళాశాల షటిల్ డబుల్ విన్నర్సుగా నారాయణపురం కళాశాల రన్నర్సుగా చింతలపూడి ప్రభుత్వ జూ కళాశాల, షటిల్ సింగిల్ విన్నర్సుగా నారాయణపురం కళాశాల రన్నర్సుగా చింతలపూడి ప్రభుత్వ జూ కళాశాల గెలుపొందాయి. స్పోర్ట్స్ ఛాంపియన్ ఎస్. శ్యామలి (చింతలపూడి ప్రభుత్వ జూ. కళాశాల). రెండవ ఛాంపియన్ జి రమాదేవి (చింతలపూడి ప్ర. జూ. కళాశాల). ఆల్‌రౌండ్ ఛాంపియన్ బహుమతులను చింతలపూడి ప్రభుత్వజూనియర్ కళాశాల గెల్చుకున్నది.

ముగింపు సమావేశానికి తహశీలుదారు శ్రీ ఎల్ రంగారావు అధ్యక్షతవహించారు వైద్యాధికారి శ్రీ కె సోమయ్యదొరి బహుమతి ప్రదానంచేశారు. ఈ అటల పోటీలలో జిల్లాలోని 10జూనియర్ కళాశాలకు చెందిన బాలికలు పాల్గొన్నారు. (క)

మొరాకో ఓటమి

కొచిన్, ఫిబ్రవరి 3. ఇక్కడ జరుగుతున్న జవహర్‌లాల్ నెహ్రూ గోల్డ్‌కప్ అంతర్జాతీయ ఫుట్‌బాల్‌పోటీలలో సోవియట్ యూనియన్ గతరాత్రి మొరాకోను 1.0 స్కోరులో ఓడించింది.

సోమవారంనాడు జరిగే ఫైనల్స్‌లో రష్యా, యుగోస్లావియాల మధ్య పోటీ ఉంటుంది

టేబుల్ టెన్నిస్ పోటీలు

అజ్మీర్ ఫిబ్రవరి 3: 46వ జాతీయ జూనియర్, సబ్ జూనియర్ టేబుల్ టెన్నిస్ పోటీలలో కర్నాటకకు చెందిన వాసన్ తరద్వాజ్, బెంగాలుకు చెందిన గణేష్‌కుందును 21-12, 21-15, 21-17 స్కోరులో ఓడించి టాటా ఛాంపియన్ షిప్‌ని గెలుచుకున్నాడు.

గుంటూర్‌కు చెందిన హసీనా జాన్, పంజాబ్‌కు చెందిన వనీత కౌరాగులాలీని 21-21 11-21 21-12 17-21స్కోరులో ఓడించి బాలికల ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకొన్నది

అజరుద్దీన్‌కు అభినందనలు

మద్రాసు, ఫిబ్రవరి 3 : వరుసగా మూడు టెస్టులలో మూడు సెంచరీలు కొట్టి ప్రపంచ రికార్డు సాధించిన యువ క్రికెట్ ఆటగాడు అజరుద్దీన్‌ను తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి రామచంద్రన్ అభినందించారు

ఉదయం బహుమతి

హైదరాబాద్, జనవరి 3 : ఉదయం తెలుగు దినపత్రికవారు అజరుద్దీన్‌కు అయిదువేల రూపాయల బహుమతిని ప్రకటించారు.

ముఖ్య ప్రకటన

గుంటూరు అరండల్ పేట. 3వ లైను, 1 వ అడ్డరోడ్డులో యున్న శ్రీగిరి నాగమాంబావరలక్ష్మి ధర్మనిధియను ఆవరణలో 3.4 లైనులపై వ్యాపార నిమిత్తము కొట్లు నిర్మించుటకు యాజమాన్యము వారు నిర్ణయించి యున్నారు వివరములకు ఆంధ్రరాష్ట్ర దేశీయ విశ్వబ్రాహ్మణ సమాజము.

అధ్యక్షులు. పోతేపల్లి శివప్రసాదరావు డోర్ నెం 24-11-62 ఎ. R. అగ్రహారం. గుంటూరు.

కార్యదర్శి పాతకమూరి శేషగిరిరావు, 4/19 బ్రాడీపేట. గుంటూరు.

ఆకర్షణీయమైన కానుక

సోనీ - టు - ఇన్ - వన్

ఉచితంగా పొందేందుకు త్వరపడండి

జపాన్ మోడల్ టేప్‌రికార్డరు ట్రాన్సిస్టరులో పాటు రు 700/- విలువ గలది మా మైన్ లింక్ స్కీము ద్వారా రు 175/-కే లభిస్తుంది మొదటి 101 ఆర్డర్లకు జపాన్ మోడల్ పార్సు కెమెరా ఉచితంగా ఇవ్వబడుతుంది.

EAGLE TRADERS (A.P)

Darya Ganj, Post Box No. 7028, Newdelhi-2

ఇన్నోవేషన్ ఇన్ ప్యాకింగ్ ఆఫ్ ప్రాసెస్డ్ ఫుడ్ అను అంశంపై సెమినార్

తేది: 23-24 ఏప్రిల్, 1985 విజ్ఞానభవన్, న్యూఢిల్లి.

ప్రత్యేక అంశములు: నావెల్ ప్యాకింగ్ సిస్టమ్స్ మెటీరియల్, మెషిన్స్ వగైరాల వివరణలచే పేపర్డు మరియు దర్శించబడు ప్రొడక్ట్సు: ఎండ్లు మరియు కూరగాయల ఉత్పత్తులు స్పెయిస్ డయరీ, బేకరీ మరియు కన్ఫెక్షనరీ ప్రొడక్ట్సులు పండనూనె మరియు క్రొవ్వు పదార్థములు, మీట్ ప్రొడక్ట్సు వగైరా.

ఫుడ్ ఉత్పత్తిదారులు తమ సమస్యలను ముందుగా వ్రాసి పంపాలి.

ఏర్పాటు చేసినవారు స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీసు ఇనిస్టిట్యూట్ మినిస్ట్రీ ఆఫ్ ఇండస్ట్రీ, భారత ప్రభుత్వము పోల్లా, న్యూఢిల్లీ.

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్, బొంబాయి & అనుబంధ పరిశ్రమలు.

ఇతర వివరాలకు ఈ క్రింది చిరునామాకు వ్రాయండి.

ఎస్. కనకన్

డిప్యూటీ డైరక్టర్ (ఫుడ్ డివిజన్)

స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీసు ఇనిస్టిట్యూట్ పోల్లా న్యూఢిల్లీ -110020

టెలిఫోన్ : 638118

తంతి : 'SMALLIND"

టెలెక్స్ : 4456

DAVP 563 (446) 84

దక్షిణ మధ్య రైల్వే

ఎలెక్ట్రికల్ బ్రాంచి (కన్‌స్ట్రక్షన్)

విజయవాడ డివిజన్

టెండరు నోటీసు

No. B/E. 8/84-85 Dt. 25.1.85

ఈ దిగువ పనిని నిర్వహించుటకు సీలు వేసిన కంట్రాక్టులు తేది 2-3-85 సా. 3-00 గంటల వరకు యీ దిగువ సంతకపుదారునికే కోరబడుచున్నవి.

వ నెం.	పని వివరము	సుమారు విలువ	ధరావతు డిపాజిట్ విలువ	పని పూర్తి చేయు కాలపరిమితి
		రూ.	రూ.	
1	గుంటూరు సబ్‌షెడ్‌లోని సర్దుపాటువర్క్‌షాప్‌లో విద్యుత్‌లో పనిచేయు పంపుసెట్టును సరచరా చేసి, ఎర్త్‌డన్ చేసి, పరీక్షించి, పని చేయించుట.	114000	2900	అంగీకారపు ఉత్తర్వులిచ్చిన తేది నుండి 20 రోజులలోగా పని పూర్తి చేయవలెను.

పరిశీలన పొందదు పారములను స్వయంగా పొందుటకు నెట్టు 1కి రూ 20/- తేది 1-3-85 సా. 5-00 గంటల వరకునూ లేదా పోస్టు ద్వారా పొందుటకు నెట్టు 1కి రూ. 25/- తేది 23-2-85 వరకు చెల్లించి. క్యాష్ రసీదులు దాఖలు చేసుకొని పారములు ఈ దిగువ సంతకపుదారుని కార్యాలయము నుండి పొందవచ్చును పెండరు పారముల బరీదును డివిజనల్ కాషియర్ (పే) దక్షిణ మధ్య రైల్వే. విజయవాడ-1 వారికి పని ఆర్డరు ద్వారా చెల్లించి, అభ్యర్థనలోపాటు, అఫీషియల్ క్యాష్ రసీదును డివిజనల్ ఎలెక్ట్రికల్ ఇంజనీరు (కన్‌స్ట్రక్షన్) దక్షిణ మధ్య రైల్వే. విజయవాడ వారికి నేరుగా పంపవలెను.

పెండరు పారములు సరచరా కొరకు అభ్యర్థన లెటరును, మని ఆర్డరు రసీదు / ఒరిజినల్ అఫీషియల్ రసీదును జతపర్చి ఈ దిగువ సంతకపుదారునికి పంపవలెను ఈ ఆఫీసులో సరాసరి చెల్లింపులు అంగీకరింపబడవు ఈ పైరం తిరిగి యివ్వబడదు మరియు పెండరు పారములు యితరులకు దొరుకునటాదు

పెండర్లు తేది 2-3-85 సా 3-30 గంటలకు తెరవబడును. పెండర్లు తెరచు రోజున సెలవు రోజయినపుడు ఆ మరుసటి పని దినమున అదే సమయము మరియు అదే స్థలములో తెరవబడును.

డివిజనల్ ఎలెక్ట్రికల్ ఇంజనీరు,

Pub. 109/84-85 కన్‌స్ట్రక్షన్, విజయవాడ

బందరు చేసీసీయూత్‌క్లబ్ కార్యవర్గం ప్రమాణస్వీకరోణత్సవ చిత్రం. అధ్యక్షులుగా ఎన్నికైన ఎస్. రాజేష్‌కుమార్‌ను, లాంఛనాలు అప్పగిస్తున్న చేసీస్ అధికారి భవానీ ప్రసాద్ తదితరులు

వి డి. ఓ.లపై శ్రీకాళహస్తి సమితి సమావేశం విమర్శ

శ్రీకాళహస్తి ఫిబ్రవరి 3 : సమితి సమావేశం అధ్యక్షులు శ్రీ బి. హరనాథ రెడ్డి అధ్యక్షతన జరిగింది జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ జి. వి. శేషయ్య పాల్గొన్నారు. తుపానువల్ల నష్టపడిన రైతులకు సహాయంగా 13 లక్షల రూపాయలు మంజూరుచేసినందుకు ఇందులో విత్తనాలు ఎరువులు 75 శాతంసబ్సిడీకింద ప్రభుత్వం మంజూరు చేసినందుకు అధ్యక్షులు తెలిపారు

పెంట అనేకమంది ప్రెసిడెంట్లు తమ అనుమతితో ప్రకటిస్తూ గ్రామాలకు ఈ సహాయం అందలేదని ఈ పంపకంలో వి. డి. ఓలు కొందరు మేకి రైతులలోను సర్పంచ్‌లలోను మతకలబులై ఎక్కువ కుంతికోణం చేశారని ఆరోపించారు. అందుకు ప్రెసిడెంటు సమాధానం చెబుతూ ఫిబ్రవరి 15 లోపల గ్రామవారీ రైతువారీ లిస్టు పొందిన వారి లిస్టునోటీసుబోర్డులో వేయగలమని చెప్పారు

కలవగుంట ప్రెసిడెంటు శ్రీ రామిరెడ్డి ఈ సంవత్సరం ఎయే పథకంక్రింద ఎంత నిధులు సమితికి మంజూరయినదో తెలపాలన్నారు

సమితిలో సర్పంచ్‌లు తమ గ్రామాలలో 10 ప్రాథమిక పాఠశాలలు రెండు అప్పర్ ప్రైమరీ పాఠశాలలు వెల్లంపాడు, పంగూరుగ్రామాలకు ఉన్నత పాఠశాల కావాలని కోరారు.

జిల్లా విద్యాశాఖాధికారి సర్పంచ్‌లకు సమాధానం చెబుతూ అప్పర్ ప్రైమరీ పాఠశాలకు రూ 3 వేలు రొక్కం భవనం లైబ్రరి పర్నిచర్ ప్రజలు విరాళం ఉన్నత పాఠశాల పెట్టటకు రూ 36 వేలు రొక్కం భవనం 5 ఎకరాలు భూమి గాని లైబ్రరి పర్నిచర్ గ్రామస్థులు ఏర్పాటు చేయాలని చెప్పారు

సభ్యులు తర్చులో చాలా తీవ్ర స్థాయిలో మేనేజ్‌మెంట్ వైనము. వి డి ఓలు సక్రమంగా తమ గ్రామాలను దర్శించడంలేదని విమర్శ చేశారు

తొట్టంచేడు తాలూకాలో పాఠశాలలకు విజ్ఞప్తి

తొట్టంచేడు సమితి సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారికి 8 గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలు రెండు గ్రామాలలో అప్పర్ ప్రైమరీ పాఠశాలలు. అంజారు గ్రామంలో ఉన్నత పాఠశాల కావాలని దరఖాస్తులు సర్పించారు డి ఇ.ఓ. దాఖలు చేశారు (క)

వ్యభిచారుల బెడద

శ్రీకాళహస్తి పట్టణంలో యిటీవల వ్యభిచార వృత్తిని విస్తరించిందని వోటేరి కాళ్ళ వాస్తవ్యులు దాదపడుతున్నట్లు తెలియవస్తున్నారు

పోలీసువారు శ్రద్ధ తీసుకొని యీ వృత్తిని నిర్మూలనం చేయనిదే అవ్యక్తి సంసారులకు చాలా యిబ్బందిగా వున్నదని తెలిపారు. (క)

గూఢచారి కుంభకోణం: మరో ముగ్గురికి జుడీషియల్ కస్టడీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 : గూఢచారి కుంభకోణంలో ప్రమేయం వున్న టి. ఎన్. భేర్, కె. కె. మల్‌హోత్రా, శివలాల్ ధనానాంసు, విన్న అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు శ్రీ లంబోదర్ థామస్ జుడిషియల్ కస్టడీకి రిమాండ్ చేశారు వారు 14 రోజులపాటు పోలీసు కస్టడీలో వుంచబడి ప్రశ్నించబడడం జరిగింది

టి. ఎన్. భేర్ ప్రధాన మంత్రి మాజీ ప్రధాన కార్యదర్శికి సమీపబంధువైన పేర్కొన్న మిగతా నిందితులు ఆ ఆఫీసులో పనిచేస్తున్నారు. ఒప్పుకోలు ప్రకటన చేయడానికి తన్నట్లు అభియోక్త వ్యక్తం చేసిన పక్షంలో సదరు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు ఇ.పి గొగ్నే ఎదుట హాజరుపరచగా ఈ నిర్ణయాన్ని పునరాలోచించుకో వలసిందనీ ఆ విధమైన ఒప్పుకోలుకి వాజ్మూలం యీ దశలోనే ఇచ్చేట్లయితే, విచారణ సమయంలో అది అంతిమే వ్యతిరేక సాక్ష్యంగా వినియోగింపబడగలదనీ, సలహా ఇచ్చి, మేజిస్ట్రేటు అతన్ని తిరిగి జైలుకు పంపించ వేశారు

అరెస్టయిన 14 మందిలో ఇంకా ముగ్గురు పోలీసు కస్టడీలోనే వున్నారు. వారు హెచ్. ఎన్ చతుర్వేది (ప్రభుత్వ ఉద్యోగి) బి కె అగర్వాల్, అశోక్ కుమార్ (వీరిద్దరూ వ్యాపారస్తులు)

రిపబ్లిక్ ఉత్సవాలు: యు. పి. శకటానికి ప్రథమ బహుమతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 : రిపబ్లిక్ దినోత్సవాలలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాల తరపున పాల్గొన్న 23 ప్రదర్శన శకటాలలో ఉత్తర ప్రదేశ్‌కు చెందిన "ధాదుజాతి" శకటం ఉత్తమ మయినదిగా ఎన్నికయి ప్రథమ బహుమతి పొందింది.

రక్షణమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు విన్న ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి బంగారు ట్రోఫీని బహూకరించారు.

సముద్ర వనరుల అభివృద్ధిశాఖ శకటానికి ద్వితీయ బహుమతి, గుజరాత్ శకటానికి తృతీయ బహుమతి లభించాయి.

రిపబ్లిక్ డే దినోత్సవ సందర్భముగా గుంటూరు పట్టాభిపురములోని స్పెషల్ మునిసిపల్ చేసిక్ పాఠశాలలో పాఠశాల విద్య రీజనల్ డైరెక్టరు శ్రీ నర్సిరెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం.

5 రోజుల వారం: కేంద్రం ఆలోచన

న్యూఢిల్లీ ఫిబ్రవరి3. కేంద్రప్రభుత్వ కార్యాలయాలు వారానికి 5 రోజులే పని చేసేట్లు చూచే విషయం ఆలోచిస్తున్నారు. దీనివల్ల పని ఎలా జరుగుతుంది ప్రయోజనం ఏమాత్రం ఉంటుందని అయా శాఖలు పరిశీలిస్తున్నాయి.

అంటే రోజు కార్యాలయాలు వ చేసే పనిగంటలు పెంచి వారాంతంలో రెండు రోజులు శలవు ఇస్తారని అనుకోవచ్చు. ప్రభుత్వరంగ సంస్థలు కొన్ని ఇదివరకటి నుంచే వారానికి అయిదు రోజులు పని చేస్తున్నాయి.

కాదులున్న అధికారులకు వారికార్లకు అలవెన్సు మరికొంత మంజూరు చేస్తే వారు వారాంతంలో కుటుంబంతో సహా బయటికి వెళ్ళి ప్రాజెక్టు పని ఎలా సాగుతోంది. ప్రభుత్వ విధానాలు బయట ఎలా అమలు చేయబడుతున్నాయో స్వయంగా తెలుసుకుంటారు వీలుంటుందని వారి అవగాహన పెరుగుతుందని అనుకుంటున్నారు. అయితే ఈ అదనపు అలవెన్సు భారం ఎంతగా ఉంటుందో దీనివల్ల ప్రయోజనం ఏ మాత్రం ఉంటుందో అలోచిస్తున్నారు.

అధికారులు చాలామంది పైళ్ళలో కూరుకుపోయి వారాంతంలో తగిన విరామం అంటూ లేకుండా ఉంటున్న సంగతి ప్రభుత్వానికి తెలిసిన విషయమే. ఇప్పుడు వారానికి 5 రోజులే పనిచేసే పద్ధతి ప్రవేశపెడితే వారికి కొంత విశ్రాంతి విరామం లభ్యం కావచ్చు.

ప్రభుత్వ విధాలలో పర్యింప బడుతున్న మరో విషయం ఏమంటే ఉద్యోగులు బాగా పెందలకడన ఆఫీసులకువచ్చి సాయంత్రం కొంచెం ముందే ఇళ్ళకు వెళ్ళేట్లు చూస్తే బాగుంటుందేమోనని అలా అయితే వాళ్ళ ఇళ్ళ దగ్గరలో పనిచేసే వర్తకులు ప్రజలు కుటుంబంతో సాయంత్రాలు కాస్త తీరికగా ఎక్కువసేపాలం గడపవచ్చు. లేదా కుటుంబంతో ఎక్కడికైనా వెళ్ళొచ్చు.

రోడ్లపై రాకపోకల వాహనాలరద్దీని కూడా దృష్టిలో ఉంచుకుని ఆఫీసుపేళలు, బడిపేళలు తగుపిధంగా మార్చి రవాణాను కొంతవరకు సులభతరం చేయడం కూడా దీని ఉద్దేశం.

పర్యవసాన దేశాల్లో పారిశ్రామిక భద్రతకు అమెరికా పథకం

వాషింగ్టన్ ఫిబ్రవరి 3 : భోపాల్ విషవాయు ప్రమాదం దరిమిలా పర్యవసాన దేశాల్లో పారిశ్రామిక భద్రతకు దోహదం చేయడానికి అమెరికా ఒక కార్యక్రమాన్ని ప్రకటించింది

అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యు. ఎస్. ఎ. ఐ. డి) అధిపతి శ్రీ పీటర్ మోఫెర్సన్ ఒక ప్రకటన చేస్తూ, ఈ కార్యక్రమంలో 25 అమెరికన్ కార్పొరేషన్లు పాల్గొనడానికి అంగీకరించాయని, ఇది మొదటి మధ్య ప్రాచ్యంలో ప్రయోగించబడుతుందని అన్నాడు.

భోపాల్ విషాదం పర్యవసాన దేశాల్లో పారిశ్రామిక వసతుల్లో పనివారల నిర్వహణ ప్రాధాన్యం వక్కాణిస్తుందని అయన అన్నాడు.

తృతీయ ప్రపంచంలోని చెక్కుచెదరకుండా పరిశ్రమలు, పెట్రో కెమికల్ కార్యకలాపాలు తదితరాలలో గట్టి భద్రతా ఏర్పాట్లు పరిసర ప్రాంత రక్షణ ఏర్పాట్లు పటిష్టంగా లేవని అయన ఆ ప్రకటనలో అన్నాడు.

ఈ కార్యక్రమంక్రింద-లయూదేశాలు భద్రతా ఏర్పాట్లు పరిశీలనకు అత్యవసర సమయాల్లో సమయానికి నిపుణుల బృందాలను పంపవలసిందిగా యు ఎస్ ఎ.ఐ.డి.ని కోరేందుకు అవకాశం కలుగుతుంది.

రానున్న ఐదేళ్లలో ఈ కార్యక్రమానికి 14 లక్షల డాలర్ల నిధి కేటాయించబడుతుందని, దానిని యు. ఎస్. ఎ ఐ. డి. అమెరికా పరిశ్రమలు చెరిసగం భరిస్తాయని అయన అన్నాడు.

పత్రికలు విక్రయించే ఏజంట్లకు విజ్ఞప్తి

హైదరాబాద్ ఫిబ్రవరి 3 : ఆగ్లేయ, దేశీయ భాషలలోని వివిధ పత్రికలను విక్రయించే ఏజెంట్ల వివరాలు గల డైరక్టరీని విడుదలచేస్తున్నామని ఏజెంట్లు అందరూ తమ పూర్తి వివరాలు (పేరు అడ్రసు, ఏయే పత్రికలకు ఎంత కాలం నుండి ఏజెంట్లుగా ఉంటున్నది వగైరా) వెంటనే దిగువ చిరునామాకు పంపవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు

ఎడిటర్, డైరక్టరీ ఎల్లి కేషన్ డివిజన్, కేరాఫ్ పోస్టు బ్యాగ్ నెం. 36. సికింద్రాబాద్-500 003.

బందరు రోటరీ క్లబ్‌వారు నిర్వహించిన మిని లావరోస్కాపికి శిబిరంలో ప్రభుత్వ అసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అమదుద్దీన్ అహరం పొట్లాలను పంచిపెట్టారు. రోటరీక్లబ్ అధ్యక్షుడు డా. శ్రీ ఎం వి. సుబ్బారావును కూడా చిత్రంలో చూడవచ్చు.

న్యాయ దర్యాప్తు నిర్వహించకుండా శిక్షలకు అన్యాయం

అమృతసర్, ఫిబ్రవరి 3 : శ్రీమతి ఇందిరాగాంధీ హత్యానంతరం గత సంవత్సరం ఢిల్లీలో జరిగిన అల్లర్ల సందర్భంగా న్యాయమూర్తి దర్యాప్తు జరిపించే బాధ్యతను నెరవేర్చకుండా వుండటంలో ప్రభుత్వం శిక్షలకు "న్యాయం చేకూర్చినట్లు అయింది" అని సీ యర్ అకాలీనాయకులు. అధ్యక్షులు సంత్ హర్చంద్‌సింగ్ లాంగోవాలి ఎస్ జి పి సి. అధ్యక్షులు శ్రీ గుర్చరణ్‌సింగ్ రోహ్రా విమర్శించినట్లు తెలుస్తున్నది.

అల్లరలో శిక్షలు అస్తులనూ, ప్రాణాలనూ పోగొట్టుకొన్నందుకు శ్రీ లాంగోవాల్, శ్రీ రోహ్రా తమ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

ఎస్. జి. పి. సి కార్యదర్శులు శ్రీ జగదీప్ సింగ్, శ్రీ అవతారసింగ్ మైఖ్రాలు వారు బులను ఇదయపూర్ జైలుకు నూతోడి పూర్ జైలులోనూ గత జనవరిలో కలుసుకొన్నారు.

మీరట, ఇక్కడ పత్రికా ప్రకటనలో మైనిధంగా వివరించారు. వలన వచ్చిన శిక్షా వాంటీన్లను ఎస్ జి.పి.సి. అందిస్తున్న సహాయం గురించి, సమాచారం తెలుపవలసిందిగా ఈ నాయకులు కోరారని వారు చెప్పారు.

తూర్పు గోదావరిజిల్లా కలెక్టరుగారి కార్యాలయము

యల. 5-975/84 తేది 30-12 84

ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76చే సవరించబడిన 1894 సంవత్సరపు భూసేకరణ చట్టములో 6వ సెక్షన్ క్రింద జారీచేయబడిన డిక్లరేషన్.

ఆంధ్రప్రదేశ్ చట్టము 22/76 చే సవరించబడిన భూసేకరణ చట్టములోని 6వ సెక్షన్ క్రింద తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు వారు ఎ. 5-03. విస్తీర్ణముగాని కొద్ది హెచ్చు తగ్గులలోగాని గల క్రింద పొందుపరచిన షెడ్యూలు దాఖలా భూమి సోలర్ పెల్వేర్ డిపార్టుమెంటు వారిచే పేదవారికి ఇండ్లస్థలములకు కేటాయించుటకు గాను ప్రజోపయోగము నిమిత్తము అవసరమయి ఉన్నదని యింద్రుమూలముగా డిక్లేరు చేయుచున్నారు. అదే చట్టములోని 3 7 సెక్షన్‌ల క్రింద కలెక్టరు విధులను నిర్వర్తించుటకుగాను పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగారు నియమించబడినారు అయనకు షెడ్యూలు దాఖలా భూమి సేకరించుటకుగాను ఉత్తర్వులు ఈయడమైనది.

చట్టములోని 17వ సెక్షన్‌లోని(1) (2)ఉపసెక్షన్‌ల క్రిందతూర్పుగోదావరి జిల్లాకలెక్టరు కాకినాడవారు చట్టములోని9/1/సెక్షన్‌లో ఉదహరించిన నోటీసు ప్రచురణ జరిగిన తేది నుండి 15 రోజులు కాలపరిమితి ముగిసిన వెంటనే సదరు భూమి స్వాధీనము చేసికొనవలసినదిగా నిర్దేశించుచున్నారు. సదరుభూమి యొక్క నకలు పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగారి కార్యాలయములో ఉన్నది. దానిని కార్యాలయము పని చేయు వేళలలో తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : తూర్పు గోదావరి

తాలూకా : ప్రత్తిపాడు

గ్రామము : అచ్చిరెడ్డిపాలెం

సర్వే నంబరు	భూమి యొక్క వివరణ	ఆక్రమణదారుడు లేక భూమియొక్క యజమాని పేరు	తీసుకొనుచున్న విస్తీర్ణం
62/1-ఎ	జి/డ్రై/మెరక	వంటక పెంటయ్య	1-00
62/4	..	గుర్రం రామారావు	1-10
64/2-బి	..	కె. నారాయణ చేరి అప్పారావు	0-67
73/3	..	డి. సూర్యమ్మ	0-18
73/4	..	బవిశెట్టి పాములమ్మ	0-18
73/5	..	బవిశెట్టి తలుపులమ్మ గోపి శ్రీరామమూర్తి	0-34
73/6	..	బవిశెట్టి పాములు	0-38
73/7	..	చిత్రా అప్పారావు	0-04
73/8	..	గోదే సూర్యారావు	0-38
73/9	..	డి. సూర్యమ్మ	0-34
73/10	..	బి. తలుపులమ్మ	0-42
		మొత్తం	5-03

(సం.) డి. వి. యల్. ఎన్. మూర్తి,

కలెక్టరు,

తూర్పు గోదావరి జిల్లా.

ANDHRA LAXMI No.1 WEEKLY

NOW PRESENTS GREATEST SCHEME

FIRST PRIZE RS 5 LAKH

(Rs.1 Lakh in each series) and lakhs of other prizes

MOST PROMPT PAYMENT OF PRIZES

3-2-85న జస్టీలసమక్షములో హైదరాబాదులోజరిగిన 26 వ డ్రాఫలితం

మొదటి బహుమతి (5) రూ. 1,00,000ఒక్కొక్కటి CT-70726 CU-208934 CV-853013 CX-639959 CZ-486279

కన్సోలేషన్ బహుమతులు : (20) రూ. 1,000 ఒక్కొక్కటి

మొదటి బహుమతిలోని యితర సీరీస్‌లో వరుసగా అదే నెంబర్లకు

రెండవబహుమతి : (10) రు 10,000/- ఒక్కొక్కటి(ప్రతిసీరీస్‌లో రెండు) CT-130742 CU-387506 CV-462238 CX-403497 CZ-76[illegible]131 CT-951278 CU-813747 CV-900298 CX-796514 CZ-770716

కన్సోలేషన్ బహుమతులు (40) రు. 200/- ఒక్కొక్కటి

(రెండవ బహుమతిలోని యితర సీరీస్‌లో వరుసగా అదేనెంబర్లకు)

3 వ బహుమతి (500) రు. 500/- ఒక్కొక్కటి (అన్ని సీరీస్‌లలో ఈ క్రింది అబదు 5 అంకెలతో అంతమగు టిక్కెట్లకు) 02503 03991 21628 21769 28149 51291 67551 68496 72576 88655

4 వ బహుమతి (5000) రు. 50/- ఒక్కొక్కటి (అన్ని సీరీస్‌లలో ఈ క్రింది అబదు 4 అంకెలతో అంతమగుటిక్కెట్లకు) 0551 0768 1330 1458 1771 3196 4059 7119 8640 9183

5 వ బహుమతి (5000) రు 20/- ఒక్కొక్కటి (ఈ క్రింది అబదు 4 అంకెలతో అంతమగు అన్ని సీరీస్‌లలో టిక్కెట్లకు) 1965 2426 4532 5019 5273 6437 6823 6924 7604 8443

6 వ బహుమతి (50,000) రూ. 10/- ఒక్కొక్కటి (ఈ క్రింది అబదు 3 అంకెలతో అంతమగు అన్ని సీరీస్‌లలో టిక్కెట్లకు) 001 131 247 369 477 533 658 753 818 997

7 వ బహుమతి (50,000) రు. 5/. ఒక్కొక్కటి (ఈ క్రింది అబదు 3 అంకెలతో అంతమగు అన్ని సీరీస్‌లలో టిక్కెట్లకు) 059 164 293 338 464 542 607 715 844 954

తదుపరి డ్రా: 10-2-85న ఉ.గం.11-00లకు ఆంధ్రమహిళాసభహాల్, విద్యానగర్, హైదరాబాద్‌లో జరుగును. 5 మొదటిబహుమతులుఒక్కొక్కటి రు.1,00,000.

న్యాయమూర్తుల సంతకం చేసిన రిజిష్టరులో వలితాలు సరిచూచుకొనవలెను.

(సం) కన్వీనర్, దుర్గాబాయి దేశ్‌ముఖ్ హాస్పిటల్ రాఫిల్ కమిటీ, ఆంధ్ర మహిళాసభ, విద్యానగర్, హైదరాబాద్-500 044.

Organising Agents CHANDRA AGENCIES

17 Hotel Continental Annexe, Regal Building

New Delhi, Phones : 311351, 311208

Issued by Convenor Raffle Committee Hyderabad

SHARAD 26

SUNDAY IS ANDHRA LAXMI DAY

పట్టుబడిన పాకిస్తానీయుల ఆసక్తికరమైన కథనం

అగర్తలా ఫిబ్రవరి 3: ఇక్కడ బత్తల బస్టాండు వద్ద నిన్న పట్టుకొన్న నలుగురు పాకిస్తానీయులను రాష్ట్ర పోలీసు స్పెషల్ బ్రాంచ్ సీనియర్ అధికారులు ప్రశ్నించే కార్యక్రమాన్ని చేబూనారు పోలీసులు మొదట కొన్ని ప్రశ్నలు వేసిన తరువాత ఈ కార్యక్రమాన్ని చేబూనారు అనుమానానికి తావిచ్చే కొన్ని వివరాలు తెలియవస్తున్నాయి

మహమ్మద్ అబ్దుల్లా (18 సం) నూరుల్‌హక్ (21 సం) మహమ్మద్ నలీం (23 సం) నూరుల్ ఇస్లాం (22 సం) పట్టుబడినవారు. పాకిస్తాన్‌లోని సింధ్ రాష్ట్రంలో హైదరాబాద్ నగరంలోని రాజీ బాగ్ ప్రాంతానికి చెందినవారమని వారు పేర్కొన్నారు

వై నలుగురు ఉర్దు-బెంగాలీ మిశ్రమంగా మాట్లాడగలరు.

26 రోజుల క్రితం భారత - పాకిస్తాన్ సరిహద్దు దాటి వారు జమ్ము - కాశ్మీర్‌లో ప్రవేశించారు న్యూఢిల్లీ చేరి అక్కడి నుంచి కలకత్తాకు వారు రైలులో ప్రయాణం సాగించారు. అక్కడనుంచి విమానంలో నిన్నటి చేరారు. వారం రోజుల క్రితం వర్మన త్రిపురలోని బిశాల్‌ఘర్ గ్రామం చేరారట.

ఉయ్యూరు స్థానానికి నాదెండ్ల పార్టీ అభ్యర్థిగా కాకాని రామమోహనరావు

బందరు, ఫిబ్రవరి 3: ఉయ్యూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి ప్రజాస్వామ్య తెలుగుదేశం అభ్యర్థిగా శ్రీ కాకాని రామమోహనరావు పోటీచేస్తారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కవ్వీనేని శ్రీ మోపేవల్లి రామకృష్ణ యిక్కడి పత్రికలవారికి తెలిపారు.

ఇటీవల శ్రీ కాకాని రామమోహనరావు కాంగ్రెసు టిక్కట్టుకు ప్రయత్నిస్తున్నట్లు కొన్ని పత్రికల్లో వచ్చిన వార్త సరికాదని, ఆ విధమైన వార్తను కావాలని ఎవరో సృష్టించినవని. శ్రీ రామమోహనరావు మా పార్టీ జిల్లా కవ్వీనేను కూడానని శ్రీ రామకృష్ణ చెప్పారు

మచిలీపట్నం జిల్లాలోని నియోజకవర్గాల అభ్యర్థుల ఎంపిక తాలిక యింకా తుది మెరుగుల్లో వున్నట్లుకూడా వారు చెప్పారు. నేడు శ్రీ రామకృష్ణ హైదరాబాదు ప్రయాణమై వెళ్తూ ఈ పై వివరాలు వివరించారు.

బందరుకు సత్యార్థం

బందరు ఫిబ్రవరి 3: పుష్పగిరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ అభినవోద్దండ జ్ఞానసింహ భారతీస్వామీజీ ప్రతిష్ఠించిన సంతలోహమూర్తులయిన శ్రీ రామ మేత సత్యనారాయణవారి సత్యనిదమ బందరున ఫిబ్రవరి 8 శుక్రవారం ఉదయం 6 గంటలకు వచ్చి యిక్కడి ఆదర్శ విద్యానిలయంలో శ్రీ స్వామివారి రథం మకాం జేస్తుంది సామూహిక సత్యనారాయణ వ్రతంలు ఉచితముగా భక్తులందరూ చేసుకోవచ్చునని, అయితే పూజాద్రవ్యములు మాత్రం భక్తులు తెచ్చుకోవలసి వుంటుందని కృష్ణా జిల్లా విశ్వహిందూ పరిషత్ వారు ప్రకటిస్తున్నారు. [క]

'రిగ్గింగ్ జరగకుండా తె. దే. కార్యకర్తలు కనిపెట్టి ఉండాలి'

పొన్నూరు, ఫిబ్రవరి 3: ఇక్కడ తెలుగుదేశం కార్యకర్తల సమావేశం జరిగింది.

కానన పరిధి ఎన్నికలలో రిగ్గింగ్ జరగకుండా చూడాలని అక్రమాలకు అవ్కాశం కలగకుండా తెలుగుదేశం కార్యకర్తలు కనిపెట్టి యుండాలని రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖామంత్రి శ్రీ అన్నాబత్తుని సత్యనారాయణ ఇక్కడ అన్నారు

పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థిగా ముఖ్యమంత్రి ఎవరిని నిర్ణయించినప్పటికీ కార్యకర్త అందరితో పాటు దృఢదీక్షతో అభ్యర్థి విజయానికి పనిచేయాలనని శ్రీ దూళిపాళ్ల వీరయ్యచౌదరి చెప్పారు

తాలూకా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ మాదాల వెంకటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు

జిల్లా తెలుగుదేశం పార్టీ కన్వీనర్ శ్రీ కొండమోది జోసఫ్ మాట్లాడుతూ పార్లమెంటులో తగ్గిన మెజారిటీని అసెంబ్లీ ఎంపికలలో పూరించాలన్నారు. సమావేశంలో సుమారు 500 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. (క)

ఓటర్ల జాబితా పరిశీలన

పొన్నూరు ఫిబ్రవరి 3: ఓటర్ల జాబితాలో పేర్లు చేర్పులు మార్పులకు సంబంధించిన దరఖాస్తులు 9 016 వచ్చాయని, అవి పరిశీలనలో ఉన్నాయని పొన్నూరు తాలూకా హెడ్డాఫీసు శ్రీ వి. బుచ్చయ్య తెలిపారు (క)

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3 Editor : S. Radhakrishna, Phones : P.B.X : 61247 61248 &75667.

'విజయవాడ తూర్పు స్థానం రంగారావుకి కేటాయించాలి'

బందరు, ఫిబ్రవరి 3: విజయవాడ తూర్పు స్థానంలో సిటీ పార్టీ కన్వీనర్ శ్రీ వంగవీటి మోహన రంగారావుకు రాబోవు అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ టిక్కట్టు ఇవ్వకపోతే జిల్లాలో కాంగ్రెసు యువజన కాంగ్రెసు వాదులు పెద్ద ఎత్తున పార్టీని బహిష్కరించడం జరుగుతుందని, శ్రీ మోహన్ రంగారావు టిక్కట్టు రాకుండా చేస్తున్నట్లు శ్రీ పాలడుగు వెంకటరావు, శ్రీ విన్నపనేని కోటేశ్వరరావులను అనుమానిస్తున్నారని, అందుచేత ఈ ఎన్నికలలో ఈ ఇద్దరిని నూజివీడు మచిలీపట్నాలలో పోటీచేయించి గుణపాఠం చెప్పడానికి ఇక్కడ జరిగిన యువజన కాంగ్రెసుకు చెందిన రెండు వందలమంది సమావేశమై నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా యువజన కాంగ్రెసు వాయకులు ఒకరు ఈ విలేకరితో చెప్పారు.

కానాలని బాలాకాలంగా కాంగ్రెసులో ప్రముఖులే కావుటకు అన్యాయం చేస్తున్నారన్న దావం ఈ జిల్లాలో ఎర్పడిందని, అందుచేత జిల్లాలోని అన్ని ప్రాంతాలలో కాపులను సమీకరించడం కూడా ప్రారంభమైందని ఇప్పటికే పార్టీకి కట్టుబడి ఉండే విధానం పోయినట్లే అగుపిస్తున్నదని ఈ సమావేశంలో అనేకులు జిల్లావాయకులు అనుసరిస్తున్న విధానాలను తీవ్రంగా దుయ్యబట్టి ఆగ్రహం వ్యక్తంచేసారని అయన చెప్పారు. (వి)

రామోజీరావుకు సమన్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: హైదరాబాద్ నుండి వెలువడే ఆంగ్ల దినపత్రిక 'న్యూస్‌టైమ్' ప్రధాన సంపాదకుడు శ్రీ రామోజీరావుకు మెట్రో పాలిటన్ కోర్టు నిన్న కొత్తగా సమన్లు జారీ చేసింది.

కేంద్ర మాజీ ఇందిరా కాబినెట్ మంత్రి శ్రీ పి. శివశంకర్ శ్రీ రామోజీరావుపై పరువు నష్టం దావా వేశారు.

మార్చి 16న ఈ సమన్లకు జవాబు చెప్పుకోవలసి వుంది.

మరో ఎమర్జన్సీకి మార్గం అనే శీర్షికతో గత ఆగస్టు 26న ఆ పత్రికలో పడిన వార్తపై శ్రీ శివశంకర్ దావా వేశారు.

హైదరాబాద్‌లో "వంశీ పిలిం అవార్డుల" పథకం సంస్కృతికరంగం ప్రగతికి విశిష్టసేవలుచేస్తున్న శ్రీ టి.సుబ్బరామరెడ్డినిసన్మానించాడు. సభలో గవర్నర్ సతీమణి శ్రీమతి విమలాశర్మ, గవర్నర్ శ్రీ శంకరదయాల్ శర్మ శ్రీ సుబ్బరామరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం.

తూర్పుగోదావరిలో టికెట్లకు ప్రయత్నాలు

కాకినాడ, ఫిబ్రవరి 3: మార్చి 5వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగాజరిగే ఎన్నికలలో నామినేషన్లు దాఖలు చేయడానికి కొద్ది రోజులు మాత్రమే వ్యవధి వుండగా, రాజకీయ చైతన్యము కలిగిన తూర్పు గోదావరి జిల్లాలో ప్రధాన పోటీదారులు అయిన కాంగ్రెస్ (ఐ) పార్టీ, తెలుగుదేశం పార్టీలు తమ తమ అభ్యర్థులను ఎంపిక చేయుటలో నిమగ్నమైయున్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్రంలో అసక్తికరంగా వుంటాయి అని పరిశీలకులు భావిస్తున్నారు. పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ (ఐ) పార్టీ అఖండ విజయాన్ని పునస్కరించుకొని రాబోవు అసెంబ్లీ ఎన్నికలలో దక్షిణాదిరాష్ట్రాలలో కూడ కాంగ్రెస్ (ఐ) పార్టీ రాష్ట్ర ప్రభుత్వాలను స్థాపించగలిగితే మెజారిటీని అయిన తప్పక వుంజుకోగలదు అని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల కాంగ్రెస్ (ఐ) పార్టీ నాయకులు భావిస్తున్నారు ఇటీవల కాకినాడ విచ్చేసిన అఖిలభారత కాంగ్రెస్ (ఐ) పార్టీ సంయుక్త కార్యదర్శి పార్లమెంటు సభ్యుడు శ్రీ సిట్టిరాజీ కార్యకర్తల సమావేశంలో ఈ విధంగా వ్యక్తం చేశారు. అయితే గత ఎన్నికలలో నిర్వీర్యం కల్పించారని కోరుచున్నారు.

1983 సంవత్సరంలో కాంగ్రెసు [ఐ] పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన 21 మందిలో సగంమందికి మాత్రం పార్టీ టిక్కెట్టు లభించే అవకాశం వుందని తెలియుచున్నది. వీరు తమ నుండి మాజీ మంత్రి శ్రీమతి విజయలక్ష్మి బూడుగుపూడి నుండి అత్తిలి రామారావు కరిమెరుగుండి మాజీ మంత్రి అల్లిన సుబ్బారావు అనపర్తినుండి శ్రీ పడాల అమ్మిరెడ్డి, అనుపాలెంనుండి కుడుపూడి ప్రభాకరరావు, అల్లవరంనుండి మాజీమంత్రి పి. వి. రామారావు మెల్లంపల్లి నుండి మరో మాజీమంత్రి గొట్టిపాటి ప్రకాశరావు, రాజోలునుండి దుద్రరాజు భీమరాజు క్రొత్తపేట నుండి కోనూరు రామకృష్ణరాజు పిఠాపురంనుండి కె. వి. సిహెచ్. మోహనరావు లేక ప్రస్తుత పిఠాపురం సమితి అధ్యక్షులు సంగిపెట్టి వీరభద్రరావు, ప్రత్తిపాడు నుండి మాజీ శాసనసభ్యులు పంపుల తోలేరాజు సోదరుడు సుబ్బారావు కాకినాడ అసెంబ్లీ నియోజకవర్గం నుండి మాజీశాసనసభ్యులు సత్యనారాయణ శ్రీమతి సావిత్రిదేవి. మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి గాదం కమలాదేవి మాజీ శాసనసభ్యుడు మల్లాడి స్వామి తూ॥గో॥జిల్లా కాంగ్రెసు (ఐ) ఉపాధ్యక్షులు పోడుల శ్రీరామయ్య కార్యదర్శులు కొమ్మిరెడ్డి వీరభద్రరావు, బొడ్డు వెంకట రమణమూర్తి మునిసిపల్ కౌన్సిలర్ తక్కా సత్యం మాజీ మునిసిపల్ కౌన్సిలర్లు తోట్లుల అప్పారావు డి. వి. ప్రసాదరావు, డా॥ పక్టర్ ఇమాన్యుయేలు, వీరి ఉదయం భాస్కర్రావు మహమ్మద్ కిద్వాయి సహా అధికసంఖ్యలో రాష్ట్ర కాంగ్రెసు (ఐ) కమిటికి తమ దరఖాస్తులు పంపుకొని సీనియర్ కాంగ్రెసు నాయకులు మాజీ మంత్రి సంగీతం వెంకటరెడ్డి జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షుడు వంతెన సర్వారావు జిల్లా కాంగ్రెసు (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ టాస్ అప్పారావు ఎన్నికలలో పోటీ చేయకుండా విస్తృతంగా వర్యటిస్తే పరిశీలన అనుకూలంగా లభించవచ్చునని భావిస్తున్నారు అయితే కాంగ్రెస్(ఐ) అధిష్ఠానవర్గం జగ్గంపేట నుండిగాని, పెద్దాపురం నుండిగాని శ్రీ వంతెన సర్వారావు రామచంద్రపురం నుండిగాని అలమూరు నుండిగాని సంగీతం వెంకటరెడ్డి కాకినాడ నుండిగాని, సంపర నుండిగాని "టాస్ అప్పారావు"ను పోటీ చేయవలసిందిగా అధిష్ఠాన వర్గం కోరితే వారు రంగప్రవేశం చేయగలరని తెలియుచున్నది. ఈ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజాస్వామ్య తెలుగుదేశంపార్టీ జిల్లాలోని అధిక నియోజక వర్గాలనుండి పోటీచేయవచ్చునని తెలుస్తున్నది. కాకినాడనుండి ప్రజాస్వామ్య తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా శ్రీ దురాశి ప్రచారం అప్పుడే మొదలుపెట్టారు (వి)

ఆయుర్వేద విద్యార్థుల సంఘం

విజయవాడ ఫిబ్రవరి 3: ఇక్కడి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షుడుగా శ్రీ యు. వి. భాస్కరరావు. ఉపాధ్యక్షుడుగా శ్రీ వి. శ్రీనివాసన్. కార్యదర్శిగా శ్రీ వి. రామకోటేశ్వరరావు. సహాయ కార్యదర్శిగా శ్రీ జె.ఎల్.ఎన్. శాస్త్రి ఎన్నికయ్యారు.

కృష్ణా జిల్లాలో రిటర్నింగ్ అధికార్లు

విజయవాడ, ఫిబ్రవరి 3: కృష్ణాజిల్లాలో క్రిందివారు రిటర్నింగ్ అధికారులుగా నియమించబడ్డారు. నామినేషన్లు దాఖలు చేయవలసిన ప్రాంతాల వివరాలు క్రిందివిధంగా వున్నాయి.

జగ్గయ్యపేట :- స్పెషల్ డిప్యూటీ కలెక్టరు. ఎస్. ఎస్. ప్రాజెక్టు, తాలూకా ఆఫీసు, జగ్గయ్యపేట.

నందిగామ :- జిల్లా మేనేజరు. సివిల్ సప్లయిస్, తాలూకా ఆఫీసు, నందిగామ.

విజయవాడ పశ్చిమం :- మ్యూనిసిపల్ ఇంజనీరు కార్పొరేషన్ కార్యాలయం, విజయవాడ.

విజయవాడ తూర్పు : మ్యూనిసిపల్ డిప్యూటీ కమీషనర్-2, కార్పొరేషన్ కార్యాలయం, విజయవాడ.

కంకిపాడు: సబ్ కలెక్టరు. సబ్ కలెక్టర్ కార్యాలయం, విజయవాడ.

పైలవరం : స్పెషల్ ఆఫీసరు, అర్బన్ ల్యాండ్ సీలింగ్, తాలూకా ఆఫీసు. పైలవరం.

తిరువూరు (ఎస్. సి.) : స్పెషల్ డిప్యూటీ కలెక్టరు. పట్టణాభివృద్ధి సంస్థ, తాలూకా ఆఫీసు, తిరువూరు.

నూజివీడు. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు. ఎస్. ఎస్. ప్రాజెక్టు, తాలూకా ఆఫీసు, నూజివీడు.

గన్నవరం : ఆర్. డి. ఓ. నూజివీడు, తాలూకా ఆఫీసు, గన్నవరం.

ఉయ్యూరు:- జిల్లా సప్లయి ఆఫీసరు, తాలూకా ఆఫీసు ఉయ్యూరు.

గుడివాడ :- ఆర్. డి. ఓ గుడివాడ.

ముదినేపల్లి :- జిల్లా సహకార అధికారి. ఆర్. డి. ఓ కార్యాలయం. గుడివాడ.

కైకలూరు:- అడిషనల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, కైకలూరు.

మల్లేశ్వరం :- జిల్లా పంచాయితీ ఆఫీసరు తాలూకా ఆఫీసు నందిగామ.

బందరు :- ప్రాజెక్టు డైరెక్టరు. డి. ఆర్. డి ఎ. తాలూకా ఆఫీసు బందరు.

తిరుమోదు(ఎస్. సి): అడిషనల్ ఆర్. డి. ఓ. తాలూకా ఆఫీసు. మైలవరం.

అవనిగడ్డ :- ఆర్. డి. ఓ. బందరు. తాలూకా ఆఫీసు, అవనిగడ్డ.

రాజీనామాకు కర్క్ పాట్రిక్ నిర్ణయం

న్యూయార్క్, ఫిబ్రవరి 3: అక్కడి సమితిలో అమెరికా ప్రతినిధిఅయిన శ్రీమతి జీన్ కిర్క్ పాట్రిక్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తాను తిరిగి అధ్యాపక వృత్తిలో ప్రవేశించగలనని అపెక్షిస్తున్నట్లు చెప్పారు.

అఖిల భారత స్థాయి సాంఘిక నాటక పోటీలు

గుంటూరు 'ఆళ్ల కృష్ణారావు మెమోరియల్ నాటక కళాపరిషత్' వారిచే అఖిల భారత స్థాయిలో సాంఘికనాటక పోటీలు ది. 25-4-85 నుండి 28-4-85 వరకు జరుగును.

ప్రవేశ పత్రములు 5-3-85 వరకు స్వీకరించబడును. ప్రవేశ పత్రములు "సెక్రటరీ, అనవేమా క్లబ్; 3/5 అరండల్‌పేట, గుంటూరు-522002" అని వ్రాసి పొందవచ్చును.

సెక్రటరీ, అనవేమా క్లబ్.



దేశభక్తి నీతి నిజాయితీల అభివృద్ధికే బాలల చిత్రాలు

కొవ్వూరు ఫిబ్రవరి 3: బాలబాలికలలో నీతిని, నిజాయితీని, దేశ భక్తిని పెంపొందించుటకు దాసరి చిత్రాలు ఉపయోగపడతాయని, అందువలన దాసరి ప్రభుత్వ పిలిం డివిజన్‌వారిచే బాలల చిత్రాలను ప్రదర్శించుటకుగాను ఉభయ గోదావరి జిల్లాలకు శ్రీ కంచుస్తంభం సత్యనారాయణను ఆర్గనైజర్‌గా నియమించినామని, కావున దియేటరు యజమానులు, అధికారులు ఈ పిల్లల పిలిం ప్రదర్శనకు సహకరించాలని రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా స్థానిక గోపీ థియేటరు ఆవరణలో ఎర్పాటుచేసిన సభలో ధారా ప్రభుత్వ పిలింస్ డివిజను డ్రాంచి మేనేజరు శ్రీ కె వెంకటేశ్వరరావు(విజయవాడ) అన్నారు.

ఆర్గనైజరు శ్రీ కంచుస్తంభం సత్యనారాయణ స్వాగతం పలుకగా, ఎస్ వి. ప్రసాదరావు జండా ప్రతిష్ఠాపన చేశారు.

కొవ్వూరు ప్రభుత్వ ఆస్పత్రి మెడికల్ ఆఫీసరు డా॥ కుడుపూడి సత్యన్నారాయణ 'వివేకానందునుపై' తాను రచించిన గేయాన్ని ఆలపించారు.

ఆర్. డి. ఓ. శ్రీ ఎ. ఎస్ వి. ప్రసాదరావు, జర్నలిస్టు శ్రీ కంగుబూరి భాస్కరాజు, పిసి ఎగ్జిబిటర్ శ్రీ గుండ్రోతు కృష్ణారావు, శ్రీ పి. సోమేష్ బాబు, శ్రీ వై. గోవిందరావు శ్రీ సుబ్బారావు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ జి కృష్ణారావు వందన సమర్పణ చేశారు మేజిస్ట్రేటు శ్రీ కె. ఎస్. అప్పారావు పిల్లలకు స్వీట్లు పంచిపెట్టారు.

తదనంతరం పిల్లలకు "డాబూగోపాల్" సినిమా ప్రదర్శన జరిగింది. (క)

ఎన్. టి. ఆర్. నియంతగా వ్యవహరిస్తున్నారా ?

బందరు ఫిబ్రవరి 3: "తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా కూడా శ్రీ ఎన్. టి. రామారావు నియంతగా వ్యవహరించడం, కడాపటిపక్షం పార్టీ అభ్యర్థుల ఎంపికలో వ్యవహరిస్తున్న తీరుపట్ల ఆ పార్టీలోని వారే విసిగి పోతారని పోయారని. అభ్యర్థుల ఎంపికతాలికా శ్రీ ఎన్.టి.ఆర్ పరిశీలన పరిపరిన్నట్టు ఆ పార్టీనుండి పెద్దసంఖ్యలో విడిపోయే అవకాశాలు యిప్పుడు బాగా పెరిగాయని", ప్రజాస్వామ్య తెలుగుదేశం పార్టీ జిల్లా జాయింట్ కన్వీనరు శ్రీ మోపే పల్లి రామకృష్ణ అన్నారు.

శ్రీ నాదెండ్ల పార్టీ నుండి ఆ పక్షం తెలుగుదేశంలోకి వెళ్ళినవారు యిప్పుడు కొందరు ఎన్నికలపుడు పడుతున్నారని. అసలు నాదెండ్లకు పార్టీ టిక్కెట్లు ఇవ్వమని అర్థించడం జరుగుతోందని, నాదెండ్ల ప్ర. తె. దే. పార్టీ అభ్యర్థులు చురుకైన యువకులను ఎంపిక చేస్తున్నారని. ప్రతి నియోజకవర్గంనుండి 8 నుండి 22 దరఖాస్తులు తమ పార్టీకి చేరుతున్నాయి. దరఖాస్తుదారులలో తమ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో వివరితమైన రిపోర్టు ఎర్పడిందని, శ్రీ రామకృష్ణ చెప్పారు.

తెలుగుదేశం పార్టీలో దాదాపు అన్ని నియోజకవర్గాల్లో 3 లేక 4 గ్రూపులు అయ్యాయని. అభ్యర్థుల ఎంపికలో తరం ఆ పార్టీ తీవ్ర సంక్షోభంలో పడేస్థితి ఎర్పడుతుందని వీరు భయం చెందుతున్నారు (వి)

విశాఖపట్నంలోని డాబరిపేటలో జరిగిన అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులు అయిన వారికి ప్రముఖ సినీనటి శ్రీమతి జమున వస్త్రాలు వంటసామానులు బహూకరిస్తున్న చిత్రంలో వైస్ లేడీస్ క్లబ్ కార్యదర్శి శ్రీమతి గ్లెండా లోబ్రో కోశాధికారి శ్రీమతి టి. సరస్వతీదేవి కూడా వున్నారు

కలువపూలు

నవనవనీత పక్షపత్రిక

ఫిబ్రవరి 1-15 సంచిక

ముఖ చిత్రం : జయసుధ

శీర్షికలు, వ్యాసాలు :

★ వాళ్లుకూడా స్త్రీలే ★ ఇలిందల సరస్వతీ దేవితో

★ స్త్రీలూ యోగాసనాలు ★ అతపలు అస్తి హక్కు.

ఆమె కథ
సరికొత్త పాతకథ
మనుషులు
చంద్రోదయం
మరచిపోకు నేస్తం
విరిగిన అలలు
కరిగిన కళలు (నవల)

కథలు

సీరియల్సు

యింకా ... నేరేడుపండు, పారిజాతం, ఫిలింతారచాయ మీరూ మీబుద్ధీ, నేటి సాహిత్యంలో సెక్స్.

విడి ప్రతి 1.50 పైసలు

చందా రేట్లు

	పోస్టు ద్వారా	ఏజెంటు ద్వారా
3 మాసాలకు	రు. 9.90	రు. 9-00
6 మాసాలకు	రు 19-80	రు. 18 00
ఏడాదికి	రు. 39-60	రు. 36-00

కలువపూలు ఆంధ్ర పత్రిక ప్రచురణ